ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 30.03.2025 | సంపుటి : 11 సంచిక : 256 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv JANAMSAKSHI
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## ఆకుపచ్చని కోనలో నెత్తుటి వర్షం

**చత్తీస్‌గఢ్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్**

**16 మంది మావోయిస్టుల మృతి**

**మృతుల్లో 11 మంది మహిళలే..**

**ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు స్వాధీనం**



చర్ల(జనంసాక్షి) : దండకారణ్యంలో శనివారం ఉదయం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగా లకు, మావోయి స్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి.

మిగతా 2లో..



## వక్ఫ్‌బిల్లును మొదట వ్యతిరేకించింది నేనే

**నాటి నుంచి నేటి వరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్సే..**

- కొడంగల్ ప్రజలు నాకు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే శక్తినిచ్చారు
- కొందరికి వాళ్ల కుర్చీ పోయిందని దుఃఖంలో మాట్లాడుతున్నారు
- నేనేం చేస్తానో ఏం చేయనో మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదు
- కొడంగల్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కొడంగల్(జనంసాక్షి):వక్ఫ్ బిల్లు అంశాన్ని అక్బరుద్దీన్ కంటే మొదటగా లేవనెత్తింది తానేనని.. ఆనాటి నుంచి ఇప్పటివరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ "కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి 25 శాతం మంజూరుచేశాం. ఒక్క సంతకంతో కొడంగల్ కు అన్నీ వస్తాయి.. మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదు. చిట్టీ రాసిస్తే చాలు నేను కొడంగల్‌కు వచ్చి అన్నీ పూర్తి చేయిస్తా. కొడంగల్ ప్రజలు నాకు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే శక్తిని చ్చారు కొందరికి వాళ్ల కుర్చీ పోయిందని దుఃఖం ఉండొచ్చు.. వాళ్లను ప ట్టించుకోవద్దు. నేనేం చేస్తానో ఏం చేయనో మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియ దు.అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బాబాసాహెబ్

మిగతా 2లో..

## ట్రా'ఫికర్' నివారణకు లింకు రోడ్లు

- హైదరాబాద్‌లో ప్రజావసరాలకు అనుగుణంగా విరివిరిగా నిర్మాణాలు చేపట్టాలి
- విస్తరణకు అనువైన చోట భూసేకరణ చేపట్టాలి
- దీనికి అధిక వ్యయమైనా వెనుకాడవద్దు
- ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా ఏర్పాట్లు చేయాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

2లో

**ఉత్తమ నిర్ణయం..**

## 75 ఏళ్ల స్వతంత్ర్య భారతంలో తొలిసారి..



- పేదలకు నేటి నుంచి సన్నబియ్యం.. ఇది చారిత్రాత్మక నిర్ణయం
- దేశం మొత్తంమీద కేవలం తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్నబియ్యంతో ప్రభుత్వంపై అదనంగా రూ.2800 కోట్ల భారం
- నేడు ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట(జనంసాక్షి):సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్లరో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారం భం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటిం చారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండ లాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర

మిగతా 2లో..

### జీపీవోలుగా మాజీ వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు

జీవో విడుదల చేసిన ప్రభుత్వం

### హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

యూనివర్సిటీ భూముల అక్రమ వేలంను ఆపాలంటూ విద్యార్థి సంఘాల నిరసన

### మార్చి 31న సెలవైనప్పటికీ..

పనిచేయనున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు

పై వార్తల వివరాలు 2 లో

**భూకంప విలయానికి మయన్మార్, థాయ్‌లాండ్**



## విలవిల

**1600 దాటిన మృతుల సంఖ్య**

మరో 3400 మంది క్షతగాత్రులు .. శిథిలాల కింద ఇంకా వేల మంది

- మయన్మార్‌లో 5.1 తీవ్రతతో మళ్లీ భూకంపం
- థాయ్‌లో భారతీయులు సురక్షితం.. శిథిలాల నుంచి పలువురిని రక్షిస్తున్న సహాయక బృందాలు..
- మయన్మార్‌కు భారత్ ఆపన్న హస్తం.. సహాయక చర్యల కోసం 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది తరలింపు



బ్యాంకాక్(జనంసాక్షి):మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం కారణంగా మరణించిన వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 1644 మంది మృతి చెందినట్లు స్థానిక సైనిక ప్రభుత్వం ప్రకటించింది. మరో 3400 మంది గాయపడినట్లు తెలిపింది. భారీ సంఖ్యలో నివాస సముదాయాలు కూలిపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.భూకంపంతో కుదేలైన మయన్మార్‌కు సాయం చేసేందుకు భారత్ సహా అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అయితే, రోడ్లు, వంతెనలు దెబ్బతినడం సహాయక సిబ్బంది ఆయా

మిగతా 2లో..



## విద్యుత్ భద్రతను పెంచుకునేందుకు కట్టుబడి ఉన్నాం

**సరమైన ధరలో, స్వచ్ఛమైన విద్యుత్ కోసం హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం..**

- పర్యావరణ పరిరక్షణకు ఇది గొప్ప ముందడుగు: డిప్యూటీసీం భట్టి విక్రమార్క
- ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. ఇవాళ హిమాచల్ రాజధాని శిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చు కున్నారు. "థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి (జల విద్యుత్) వ్యయం తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా

మిగతా 2లో..



### పసిడి పైపైకి..

అమాంతం పెరిగిపోతున్న బంగారం ధరలు

### అక్రమ వలసదారులు 636 మంది

తిప్పి పంపినట్టు లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి కృతి వర్దన్ సింగ్

రైల్వే టికెట్ కౌంటర్‌లో కొన్నా..

### ఆన్‌లైన్‌లో రద్దు చేసుకోవచ్చు

లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి అశ్వినివైష్ణవ్



పై వార్తల వివరాలు 9లో



## విదేశీ విద్యార్థులపై ట్రంప్ మరో బాంబు

**దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ ఆరోపణలు**

**వందలమంది విద్యార్థుల వీసా రద్దు చేస్తూ మెయిల్స్..**

- స్వచ్ఛందంగా దేశాన్ని వీడాలని.. లేదంటే బలవంతంగా తరలిస్తామని హెచ్చరికలు జారీ..
- వీసా రద్దైన వారిలో పలువురు భారతీయులు!

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికాలో విదేశీ విద్యార్థులపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరో బాంబు వేసింది. వందల మంది విద్యార్థుల వీసాలను రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది.దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ రాత్రికి రాత్రే వీసా రద్దు మెయిల్స్ పంపినట్లు కథనాలు వెలువడుతున్నాయి. వీసాలు రద్దయిన విద్యార్థులు తక్షణమే దేశాన్ని వీడాలని లేదంటే బలవంతంగా తరలిస్తామని ఆ మెయిల్స్‌లో హెచ్చరించింది. వీసాలు రద్దైన వాళ్లలో కొందరు భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. యూనివర్సిటీలలో జరిగిన వివిధ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగ శాఖ మెయిల్స్ ద్వారా హెచ్చరికలు జారీ చేసింది. 'బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ వీసా' నుంచి



విదేశీ విద్యార్థులకు ఈమెయిల్స్ వెళ్తున్నాయి. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్ పంపింది. కేవలం ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన విద్యార్థులకు.. ఆఖరికి ఆ పోస్టులకు లైకులు కొట్టినవాళ్లకు కూడా ఈ హెచ్చరికలు పంపించింది."యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్, అమెరికా జాతీయచట్టంలోని సెక్షన్ 221

మిగతా 2లో..

### మోదీ ఓ గొప్ప ప్రధాని

చాలా తెలివైన వ్యక్తి.. నాకు మంచి స్నేహితుడు ప్రశంసలు కురింపించిన ట్రంప్

2లో

### కెనడా ప్రధాని కార్నీకి ట్రంప్ ఫోన్

2లో



ఆర్జీకర్ ఘటన..

## వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరగలేదు

**హైకోర్టుకు నివేదిక సమర్పించిన సీబీఐ**

కోల్‌కతా(జనంసాక్షి):పశ్చిమ బెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై విచారణ జరుపుతోన్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కోల్‌కతా హైకోర్టుకు శుక్రవారం తన నివేదికను సమర్పించింది. అందులో వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరగలేదని పేర్కొంది.సీబీఐ తరఫు న్యాయవాది రాజ్‌దీప్ మజుందార్ ఘటనా స్థలంలో సేకరించిన డీఎన్ఏ నమూనాలకు ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించినట్లు

మిగతా 2లో..

## శ్రవణ్‌కుమార్‌పై ప్రశ్నల వర్షం

**ట్యాపింగ్ కేసులో విచారించిన అధికారులు**



హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు శ్రవణ్‌రావు సిట్ విచారణకు హాజరయ్యారు. శనివారం తెల్లవారుజామున దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన..విచారణ కోసం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వచ్చారు. విచారణకు సహకరించాలని శ్రవణ్‌రావును సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించింది. ఆయన్ను అరెస్టు చేయొద్దని తెలిపింది. శ్రవణ్‌ను విచారిస్తే కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడిగా ఉండి.. అమెరికాలో

మిగతా 2లో..

## ప్రజాస్వామ్య ప్రక్రియపై కేంద్రం చిన్నచూపు



**ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలు**

న్యూఢిల్లీ(జనంసాక్షి):పార్లమెంటులోసరైన చర్చలు జరగకుండా భాజపా అడ్డుకుంటోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ వాద్రా విమర్శించారు.చర్చలను ఏలాగైనా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు. పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక.. ప్రజాస్వామ్య

మిగతా 2లో..

## ఆకుపచ్చని కోనలో
# నెత్తుటి వర్షం

ఈ ఘటనలో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచా రంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈక్రమంలో మావోయి స్టులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మందిని హతమార్చారు. ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. కెర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కాల్పులు చోటుచేసుకున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. గాయ పడిన సిబ్బంది డీఆర్‌జీ విభాగానికి చెందిన వారిగా పేర్కొన్నారు. మృతదేహాలను 10 కిలోమీటర్ల మేర భద్రత బలగాలు మోసుకొచ్చా యి. ఎదురు కాల్పులు ఘటనను బస్తర్ ఐజీ సుందర్ రాజ్‌పి ధృవీకరించారు.. సుకుమా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. మార్చి 31 ,20 26 నాటికి నక్సలిజం నిర్మూలిస్తామని ఆయన పునరధ్ఘటించారు. సంఘటన స్థలం నుంచి స్వాధీనం చేసుకున్న మావోయిస్టు మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు దంతేవాడ డిఐజి కమలోచన్ కశ్యప్ వెల్లడించారు.

భారీగా ఆయుధాలు స్వాధీనం

సంఘటనా స్థలం నుంచి 16 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ మీడియాకు తెలిపారు. పెద్ద సంఖ్యలో ఏకే-47 రైఫిల్స్‌తోపాటు, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), ఇన్సాస్, రాకెట్ లాంచర్, బరెల్ గ్రనేడ్ లాంచర్ (బీజీఎల్)లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.కాగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. వారు అమర్చిన ఐఈడీ పేలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందగా.. మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈమేరకు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు. అటవీ ప్రాంతంలోకి వెళ్లే మార్గంలో మావోయిస్టులు గతంలో ఐఈడీ అమర్చారు. అడవిలో పండ్లు ఏరుకునేందుకు తన పిల్లలతో కలిసి వెళ్లిన మహిళ తిరిగి ఇంటికి వస్తుండగా.. అనుకోకుండా దానిపై కాలు వేయడంతో ఒక్కసారిగా అది పేలిపోయింది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలు కాగా.. ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు ఆమెను దగ్గర్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## విదేశీ విద్యార్థులపై ట్రంప్ మరో బాంబు

(జీ) ప్రకారం.. మీ వీసా రద్దయింది. ఈ మేరకు స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్‌కు బాధ్యత వహించే అధికారులకు సమాచారం వెళ్లింది. మీ వీసా రద్దు అంశం గురించి సంబంధిత కళాశాల యాజమాన్యానికి వారు తెలియజేయవచ్చు" హె చ్చరిక సందేశాలు వచ్చినవారు.. తమ స్వదేశా లకు వెళ్లేందుకు సీబీపీ హోమ్ యాప్ ఉపయో గించుకోవచ్చని తెలిపింది. ఈ చర్యతో.. ఆన్‌లైన్ లో యాక్టివ్‌గా ఉండటం వల్ల కలిగే పరిణామా లు, భావ ప్రకటనా స్వేచ్ఛ పరిమితులపై ఆం దోళన రేకెత్తుతోంది.

## మోదీ ఓ గొప్ప ప్రధాని

న్యూయార్క్(జనంసాక్షి):భారత ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి అని, తనకు మంచి స్నేహితుడని పేర్కొన్నారు. శుక్రవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మోదీ ఇటీవలే అమెరికాలో పర్యటించారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి. మేమిద్దరం మంచి స్నేహితులం. మా మధ్య మంచి చర్చలు జరిగాయి. అవి ఇరుదేశాలకు ఉపయోగకరమైనవిగా భావిస్తున్నా. మీకు (భారత ప్రజలను ఉద్దేశిస్తూ..) గొప్ప ప్రధాని ఉన్నారు. ఆ దేశంతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. కానీ, ఆ దేశంతో నాకున్న ఏకైక సమస్య సుంకాలు ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు విధించే దేశాలలో ఇండియా ఒకటి. వారు బహుశా వాటిని గణనీయంగా తగ్గించబోతున్నారని నమ్ముతున్నా. అయితే ఏప్రిల్ 2న వారు మన దిగుమతులపై ఎంత సుంకాలు వసూలుచేస్తే .. నేను వారి నుంచి అంతే వసూలు చేస్తా'అని ట్రంప్ పేర్కొన్నారు.ఇటీవల మోదీ యూఎస్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. సుంకాలు, వలసలు, ఇరుదేశాల వ్యూహాత్మక అంశాలపై ప్రధానంగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు. ఈసందర్భంగా టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని మోదీతో స్వయంగా చెప్పినట్లు ట్రంప్ తెలిపారు. ఈసందర్భంగా ఇరు దేశాలకు ఉపయోగకరంగా ఉండేలా.. వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు భారత్-యూఎస్ ట్రేడ్ అండ్ టారిఫ్ చర్చల్లో భారత్ ధృఢవైఖరిని ప్రదర్శించింది. కొన్ని వస్తువులపై టారిఫ్ కోతలకు అంగీకరించినప్పటికీ.. దేశ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది. సుంకాలు తగ్గించినంత మాత్రాన అమెరికా ఒత్తిడికి లొంగిపోయినట్లు కాదని కేంద్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారి ఇటీవల మీడియాతో పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులైన వాల్‌నట్స్, యాపిల్, బాదం వంటి వాటిపై తగ్గింపునకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే, భారత్‌లో వ్యవసాయరంగ పరిస్థితులను దృష్టిలోఉంచుకొని గోధుమ, మొక్కజొన్న వంటివాటిపై రాయితీకి అవకాశం లేదన్నారు.

## కెనడా ప్రధాని కార్నీకి ట్రంప్ ఫోన్



న్యూయార్క్(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పొరుగుదేశం కెనడాతో సుంకాల పేరుతో కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఈక్రమంలోనే ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ట్రంప్‌లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. అమెరికా అధ్యక్షుడే ట్రూత్ సోషల్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు.'నేను కార్నీతో ఫోన్‌లో మాట్లాడాను. మా మధ్య మంచి సంభాషణ జరిగింది. చాలా విషయాలపై ఒక అంగీకారానికి వచ్చాం. కెనడా ఎన్నికలు ముగిసిన అనంతరం భేటీ అవుతాం. వాణిజ్యం, రాజకీయం వంటి పలు అంశాలపై చర్చిస్తాం. అది ఇరుదేశాలను గొప్పగా చేస్తోంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఫోన్ కాల్‌పై కెనడా ప్రధాన కార్యాలయం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఏప్రిల్ 28న ఆ దేశంలో ఎన్నికలు జరగనున్నాయి. ట్రంప్ ఇప్పటికే కెనడా దిగుమతులపై భారీగా టారిఫ్‌లు విధించగా.. ఇటీవల వాహన దిగుమతుల పైన కూడా 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. దీనిపై కార్నీ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ టారిఫ్ ప్రకటన అనంతరం కార్నీ ఎన్నికల ప్రచారాన్ని అర్థంతరంగా ముగించుకొని క్యాబినెట్ సభ్యులతో సమావేశమయ్యారు. అమెరికా తో వాణిజ్యయుద్ధంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. ఈసందర్భంగా అమెరికా సుంకాలు అన్యాయమైనవని, ఈ చర్యతో ఇరుదేశాల మధ్య ఇప్పటివరకు ఉన్న స్నేహబంధాన్ని ట్రంప్ శాశ్వతంగా మార్చేస్తున్నారని కార్నీ వ్యాఖ్యానించారు. ఆర్థికవ్యవస్థ బలోపేతం, భద్రత, సైనిక సహకారం విషయంలో అమెరికా-కెనడాల మధ్య ఉన్న పాతబంధం నేటితో ముగిసిపోయిందన్నారు. ఈ సుంకాలను ప్రతీకార వాణిజ్య చర్చలతోనే ఎదుర్కొంటామన్నారు.ఏప్రిల్ 2 నుంచి అమెరికాకు దిగుమతయ్యే వాహనాలపై 25 శాతం సుంకాలు అమల్లోకి వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయం కెనడా ఆటో పరిశ్రమకు పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు భావిస్తున్నారు. దాదాపు 5 లక్షల ఉద్యోగాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉందన్నారు.

# వక్ఫ్‌బిల్లును మొదట వ్యతిరేకించిన నేనే



అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడారు .మహాత్మా గాంధీని చంపినవారిని ప్రోత్సహించేలా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయి.అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించడం వల్లే దేశంలో సామాజిక పరివర్తన జరిగింది.ప్రజలు కనిపించని దేవుడిగా అంబేద్కర్ ను కొలుస్తున్నారు.ప్రతీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకుని ఆయనను ఆరాధిస్తున్నారు. అలాంటి మహనీయుడిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ప్రతీ చోట సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ స్ఫూర్తిని చాటుతున్నాం.ముఖ్యమంత్రిగా నాకు ఈ బలం ఈ శక్తి మీరిచ్చిందే..అసెంబ్లీకి వస్తే వినాల్సి వస్తుందని, వింటే పడాల్సి వస్తుందని కెసిఆర్ రావడంలేదు.వచ్చినవాళ్లకు ఓనమాలు కూడా రావు చెప్పినా నేర్చుకోరు సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు ఉండాల్సిన అధికారం కొడంగల్ కు పోయిందని వాళ్లకు దుఃఖం.అందుకే కొడంగల్ ను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు.రాష్ట్రమంతా తిరిగి రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా.కొడంగల్ ను కంచె వేసుకుని కాపాడుకునే బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటారు.పదేళ్లు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్ కే ఉంటుంది.పదేళ్లలో కొడంగల్ ను గొప్పగా అభివృద్ధి చేసుకుందాం .ఇక్కడ కొంత మందిని రెచ్చగొట్టి చిచ్చు పెట్టాలని భూసేకరణను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు .భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు అక్కడ ఏర్పాటు చేసే కంపెనీల్లో ఇంటికి రెండు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాది పరిశ్రమలు మన దగ్గర లేకపోవడం వల్లే మన ప్రాంత ప్రజలు వలసలు వెళుతున్నారు .ఇక్కడకు పరిశ్రమలు వస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.మీ కుటుంబంలో ఉద్యోగాలు ఇచ్చి మీ కళ్లల్లో ఆనందం చూడాలన్నదే నా తాపత్రయం.వచ్చే ఐదేళ్లలో మరో పదివేల కోట్లతో కొడంగల్ ను అద్దంలా తీర్చిదిద్దాలన్నది నా కోరిక.మీకంటే నాకు ఎవరూ ఎక్కువ కాదు నాయకుడిగా మీ ప్రేమ నాకు చాలు.డీజిల్ కు పైసలు వసూలు చేసినవాళ్లు ఇవాళ కొడంగల్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటే అందరం మునుగిపోతాం. కొడంగల్ భూముల విలువ ఎకరానికి కోటి పెరగాలంటే ఇక్కడ అభివృద్ధి జరగాలి.అభివృద్ధికి అడ్డుపడి ఆపాలని చూసే ఇంటి దొంగలను కొడంగల్ ప్రజలు వదలరు' అని అన్నారు.

## విద్యుత్ భద్రతను పెంచుకునేందుకు కట్టుబడి ఉన్నాం

పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ (జల విద్యుత్) ఉత్పత్తికి అనువుగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకా శం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుంది" అని భట్టి తెలిపారు.

## ఆర్జీకర్ ఘటన..

కోర్టుకి తెలిపారు. దాదాపు 14 మంది వైద్యులతో కూడిన మెడికల్ బోర్డు ఈ పరీక్ష ఫలితాలను పరిశీలించిందన్నారు. అనంతరం వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరగలేదని బోర్డు తేల్చిందని న్యాయస్థానానికి తెలిపారు. నేరస్థుడు సంజయ్‌రాయ్ ప్రమేయం మాత్రమే ఉందన్నారు. అయితే, ఈ కేసుకు సంబంధించి సాక్ష్యాలు నాశనం చేయడంతో పాటు పలువురి అధికారుల ప్రమేయం ఉందనే ఆరోపణలపై విచారణ జరుగుతోందన్నారు.మరోవైపు.. బాధిత కుటుంబానికి తొలుత సమాచారం ఇచ్చిన ఆస్పత్రి మహిళా అసిస్టెంట్‌ను సీబీఐ విచారించలేదని వైద్యురాలి కుటుంబం తరఫు న్యాయవాది సుదీప్త మైత్రా కోర్టుకు తెలియజేశారు. ఈ వాదనలు ఖండించిన సీబీఐ ఆమెను ఇప్పటికే విచారించినట్లు వెల్లడించారు. దర్యాప్తునకు ఇంత సమయం ఎందుకు పడుతోంది? అనే దానిపై కోర్టుకు నివేదికను సమర్పించాలని మైత్రా కోరారు. ఇక, ఈ కేసుకు సంబంధించి కోల్‌కతా పోలీసులు ప్రాథమికంగా రూపొందించిన కేసు డైరీతో పాటు ఇప్పటివరకు విచారించిన వ్యక్తుల జాబితాను సమర్పించాలని సీబీఐకి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణ ఏప్రిల్ 23 తేదీకి వాయిదా వేసింది.గతేడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసుకు సంబంధించి ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చింది. కోర్టు సంజయ్‌కు జీవిత ఖైదును విధిస్తూ తీర్పు వెలువరించింది.

## ప్రజాస్వామ్య ప్రక్రియపై కేంద్రం చిన్నచూపు

ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. "గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా. ఏవిధంగానైనా చర్చలను అడ్డుకుకోవడమే వారి విధానంగా కనిపిస్తోంది. ఏదైనా అంశంపై విపక్షాలు నిరసనలు చేయబోయే సమయంలో వారిని రెచ్చగొట్టడం, విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవడం కొనసాగుతోంది" అని ప్రియాంకా గాంధీ వాద్రా పేర్కొన్నారు. ఎంపీల సాక్షిగా.. పార్లమెంటు కార్యకలాపాలను ప్రజాస్వామ్య ప్రక్రియలో కొనసాగించకుండా కేంద్రం అడ్డుకోవడం విచారకరమన్నారు.

## ట్రా'ఫికర్' నివారణకు లింక్ రోడ్లు



**హైదరాబాద్(జనంసాక్షి):**
హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట భూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రవణ్‌కుమార్‌పై ప్రశ్నల వర్షం

తలదాచుకున్న మీడియా సంస్థ నిర్వాహకుడు అరువెల శ్రవణ్‌రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇటీవల నోటీసు జారీ చేసింది. ఈనెల 29న(శనివారం) తమ ఎదుట విచారణకు హాజరు కావాలని అందులో సూచించింది. నోటీస్ ప్రతిని ఈనెల 26నే హైదరాబాద్‌లోని ఆయన కుటుంబసభ్యులకు అందించింది. గతేడాది మార్చి 10న పంజాగుట్ట ఠాణాలో కేసు నమోదైన వెంటనే ఆయన తొలుత లండన్‌కు.. అక్కడి నుంచి అమెరికాకు వెళ్లిపోయారు. సిట్ విచారణకు రాకుండా అక్కడే ఉండిపోయారు. ఇటీవలే ఆయనపై రెడ్‌కార్నర్ నోటీస్ సైతం జారీ అయింది. తనకు ముందస్తు బెయిల్‌ను నిరాకరిస్తూ హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఇటీవలే సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. దానిపై ఈనెల 24న జరిగిన విచారణలో అరెస్ట్ చేయకుండా ఆయనకు మధ్యంతర ఉపశమనం లభించింది. పోలీసుల దర్యాప్తునకు సహకరించా లని షరతు విధించింది. అందుకు పిటిషనర్ న్యా యవాది అంగీకరిస్తూ.. అవసరమైతే ఆయన 48 గంటల్లోగా భారత్‌కు తిరిగి వస్తారని ధర్మాసనానికి హామీ ఇచ్చారు. ఈనేపథ్యంలోనే 72 గంటల గడువు విధిస్తూ శనివారం విచారణకు రావాలని సిట్ స్పష్టం చేసింది.

## జీపీవోలుగా మాజీ వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు

**జీవో విడుదల చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్(జనంసాక్షి):**గ్రామ పాలన అధికారులుగా మాజీ వీఆర్‌వోలు (విలేజ్ రెవెన్యూ అధికారి), వీఆర్‌ఏల నియామకంపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ మేరకు ఇందుకు సంబంధించి విధివిధానాలు, అర్హతలు ఖరారు చేస్తూ రెవెన్యూశాఖ జీవో ఇచ్చింది. డిగ్రీ అర్హత ఉన్నటువంటి మాజీ వీఆర్‌వోలు, వీఆర్‌ఏలకు జీపీవో(గ్రామపాలన అధికారులు)గా అవకాశం కల్పించనుంది. ఇంటర్‌తో పాటు 5 ఏళ్లు వీఆర్‌వో లేదా వీఆర్‌ఏగా అనుభవం ఉన్నవారు దీనికి అర్హులు. స్క్రీనింగ్ టెస్ట్? ద్వారా ఎంపిక జరుగుతుంది.

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

**యూనివర్సిటీ భూముల అక్రమ వేలంను ఆపాలంటూ విద్యార్థి సంఘాల నిరసన**

**హైదరాబాద్(జనంసాక్షి):** గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. యూనివర్సిటీ భూముల అక్రమ వేలంపాటను నిలిపివేయాలని విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. నిరసన తెలిపేందుకు ర్యాలీగా వచ్చిన విద్యార్థులను గచ్చిబౌలి పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. 'పోలీస్ గో బ్యాక్' అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థులకు పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. వారు వర్సిటీలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## మార్చి 31న సెలవైనప్పటికీ..

**పనిచేయనున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో మార్చి 31న సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25% రాయితీ ఇవ్వనుంది. పైగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది.కాగా, 30, 31 సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ కోసం 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 20,00,493 మందికి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ లేఖలు రాసింది.

# 75 ఏళ్ల స్వతంత్ర్య భారతంలో తొలిసారి..



ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## భూకంప విలయానికి మయన్మార్, థాయ్‌లాండ్
# విలవిల




ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బందికరంగా మారుతోంది. మరోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ శిథిలాల కింద మృతదేహాలు లభ్యమవుతూనే ఉన్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలిస్తున్నప్పటికీ సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించడం గమనార్హం. కాగా.. భూకంపం కారణంగా ఇప్పటికే అతాలకుతలమైన మయన్మార్‌లో మరోసారి ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 4.2 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ప్రకృతి విపత్తుతో కుదేలైన మయన్మార్, థాయ్‌లాండ్‌ను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొచ్చాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. అటు అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రిని పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో-గుటెరస్ వెల్లడించారు.మయన్మార్‌లో శుక్రవారం మధ్యాహ్నం నిమిషాల వ్యవధిలో రెండు భారీ భూకంపాలు సంభవించాయి. ఈ ప్రభావంతో పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లోనూ తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. వందల సంఖ్యలో భారీ భవనాలు పేకమేడల్లా నేలమట్టమయ్యాయి. ప్రార్థనాలయాలు, సాధువుల మఠాలు కుప్పకూలాయి. శిథిలాల కింద చిక్కుకుని అనేక మంది విలవిల్లాడుతున్నారు. రెండు దేశాల్లోనూ అక్కడి ప్రభుత్వాలు వివిధ ప్రాంతాల్లో అత్యయిక పరిస్థితిని ప్రకటించాయి. భారీ భూకంపాలతో మయన్మార్ థాయ్‌లాండ్‌లు వణిపోతున్నాయి. అక్కడి ప్రజల జీవనవిధానం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు మయన్మార్‌లో 1000 మందికి పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి విపత్తుతో అల్లాడిపోతున్న ఆ దేశానికి సాయం చేసేందుకు మరోసారి భారత్ ముందుకొచ్చింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడికి పంపనుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు. "మయన్మార్‌కు సాయం అందించేందుకు భారత్ సిద్ధమైంది. ఈవిషయంపై సమావేశమై చర్చించాం. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. మరికొన్ని గంటల్లో 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడికి బయలుదేరనున్నారు" అని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. కాగా.. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 4.2 తీవ్రతతో మయన్మార్‌లోని భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు.భూకంపం కారణంగా వెయ్యి మందికి పైగా చనిపోయారు. మరో 2 వేల మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. ఈక్రమంలోనే బాధిత దేశానికి భారత్ ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది.అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రి పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో-గుటెరస్ వెల్లడించారు. ఈనేపథ్యంలోనే మరోసారి మయన్మార్‌ను ఆదుకునేందుకు సిద్ధమైన భారత్.. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడి సహాయక చర్యల్లో భాగం చేయనుంది. మయన్మార్‌లోని పరిస్థితిపై స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా ఆందోళన వ్యక్తంచేశారు. మృతులకు సంతాపం తెలిపారు. "మయన్మార్ సీనియర్ జనరల్ మిన్ అంగ్ హ్లైంగ్‌తో ఈ విషయంపై మాట్లాడాను. అక్కడి పరిస్థితిని భారత్ ప్రభుత్వం తెలుసుకుంది. ఈ ఘటనపై విచారం వ్యక్తంచేస్తున్నాం. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. ఈ క్లిష్ట సమయంలో మయన్మార్‌కు భారత్ అండగా ఉంటుంది. మానవతా సాయం, సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని తరలించాం. బాధిత దేశానికి మేము అండగా ఉంటాం" అని హామీ ఇచ్చారు.

# రెట్టింపు వేగంతో సహాయక చర్యలు





- ప్రమాద ప్రదేశం నుండి లోకో ఇంజన్ ను వెలికి తీసిన సహాయక బృందాలు
- ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి అభినందన
- ఎస్ఎల్‌బిసి, టన్నెల్ లోపల సహాయక చర్యలు ముమ్మరం : ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 29 (జనంసాక్షి):** ఎస్ఎల్‌బీసీలో రెట్టింపు వేగంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్-ఎల్‌బిసి టన్నెల్ లోపల సహాయక చర్యల లో పాల్గొంటున్న సహాయక బృందాల ఆర్మీ అధికారులు, వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జిఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, ర్యా ట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, అన్వి రోబోటిక్స్ ప్రతినిధులు విజయ్, అక్షయ్, జేపీ కంపెనీ ప్రతినిధులు, లతో ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సహాయక చర్యలలో భాగంగా ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, సహాయక బృందాలు రెట్టింపు వేగంతో సహాయక చర్యలు చేపట్టడంపై, ప్రమాద ప్రదేశం నుండి లోకో ఇంజన్‌ని వెలికితీయడంపై సహాయక బృందాలను ప్రత్యేక అధికారి అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో సహాయక చర్యలను కొనసాగించాలని సూచించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలలో సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిరంతరం శ్రమిస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నారని, సొరంగంలో ప్రమాదం జరిగిన ప్రదేశంలో మట్టి కింద కూరుకుపోయి వున్న లోకో ట్రైన్ క్యాబిన్లను, లోకో ఇంజన్ ను వెలికి తీసి, టన్నెల్ బయటకు తీసుకువచ్చినట్లు, లోకో ట్రైన్ ఉన్నటువంటి ప్రదేశంలో మట్టిని తొలగించే పని పూర్తి చేసి, ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు, లోపలి ప్రదేశాలలో క్షుణ్ణంగా, పరిశీలిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నారని వివరించారు. ఈ సహాయక చర్యల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 12 సహాయక బృందాలు సమన్వయంతో, పూర్తిస్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాల కు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానంతో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు, వారికి అవసరమైన వసతులను సమకూరేల చర్యలు చేపట్టినట్లు ఎస్-ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి వివరించారు. ప్రతి రోజూ నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, మట్టి తవ్వకాలు, స్టీలు ను తొలగించే ప్రక్రియ సమాంతరంగా జరుగుతున్నట్లు, 4 ఎస్కేవేటర్లు,2 బాబ్ క్యాట్లు నిరంతరాయంగా మట్టిని తొలగిస్తూ , కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. మట్టీ తవ్వకాలకనుగుణంగా కన్వేయర్ బెల్ట్‌ను, వెంటిలేషన్ పునరుద్ధరణ పనులనూ చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి తెలియజేశారు.

# ఒక్కరోజులో 3.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా

- సింగరేణి చరిత్రలో శుక్రవారం ఆల్ టైం రికార్డ్
- ఉద్యోగులకు అభినందనలు తెలిపిన సీఎండీ ఎన్.బలరామ్

(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి)



సింగరేణి చరిత్రలో శుక్రవారం బొగ్గు రవాణాలో ఆల్ టైం రికార్డు నమోదయింది. మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేశారు. దీనిలో రైల్వే రేకుల ద్వారా గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయటం కూడా మరో ఆల్ టైం రికార్డే !! ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి శనివారం ఉదయం డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించి తన అభినందనలు తెలియజేశారు. అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందనీ, ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని తద్వారా విద్యుత్ డిమాండ్ కు తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు గట్టి పునాది వేయాలని సూచించారు. దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుగా మన రాష్ట్రంతోపాటు మనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా సరిపడా బొగ్గును సరఫరా చేయగలిగామన్నారు. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 7.24 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్ కేంద్రాలకు సమృద్ధిగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. శుక్రవారం అత్యధికంగా బొగ్గు రవాణా జరగడంలో సంస్థ డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, అన్ని గనులు, సి.హెచ్.పి.ల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమష్టిగా కృషి చేసి మంచి ఫలితాలు సాధించారని ఆయన అభినందించారు. కొత్తగూడెం నుంచి ఎక్కువ పరిమాణంలో బొగ్గు సరఫరా చేయడం పై ఆ ఏరియా ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు పర్యావరణ అనుమతులు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్తగూడెం వెంకటేశ్ ఖని( వీకే) ఓపెన్ కాస్ట్ కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు. వీకే ఓపెన్ కాస్ట్ ను అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్ కాస్టు (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం) ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# చత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లా గోందోడ్ ఎన్‌కౌంటర్ బూటకం

**హైదరాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** చత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లా గోందోడ్ ఎన్‌కౌంటర్ బూటకమని తెలంగాణ పౌరహక్కుల సంఘం ఖండించింది. సీనియర్ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు సంయుక్తంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యభారతంలో ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగిస్తున్న ప్రభుత్వ హత్యాకాండ సుక్మా జిల్లా గోందోడు ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ హత్యాకాండలో 20 మంది హత్యగావించబడి ఈ 14 నెలల కగార్ హత్యాకాండలో 470 మంది మరణించారని, 1 జనవరి 2024 - 6 నెలల మంగ్లీసోడితో ప్రారంభమైన హత్యాకాండ 60 పైబడిన వాళ్ళను కదలలేని వాళ్లను, చంకలకింద క్రరెటుంటే గాని నడవలేనివాళ్ళను, నిరాయుధంగా పట్టుకొని చిత్రహింసలు పెడుతూ కొనసాగిస్తున్న హత్యాకాండకు శనివారం మరో 20 మంది హత్యలు తోడయ్యాయని తెలిపారు. శనివారం ఉదయం నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్ ఉదయం 10 మంది అని మధ్యాహ్నానికి 20 మందిగా ఎన్ కౌంటర్ హత్యలను ప్రభుత్వం ప్రకటించిందని, ప్రభుత్వాలు ప్రజాస్వామ్యమని చెబుతూనే ప్రజాస్వామ్యంలో బలమైన నాలుగు వ్యవస్థల నిర్ణయం చెబుతూనే పాలన చేస్తున్నామని ప్రకటిస్తున్నాయని, కానీ మనందరికి తెలుసు ఆ ప్రజాస్వామ్యానికి బలమైన ఆ నాలుగు పునాది రాళ్ళు కూడా కూలిపోయి కేవలం నియంతృత్వంతో పాలన సాగుతూ ప్రజలను హత్య చేస్తూ ప్రజాస్వామ్యంగా బుకాయిస్తున్న ప్రభుత్వాల దమననీతిని ప్రజాస్వామిక వాదులందరూ ప్రశ్నించాలని కోరారు. అక్కడ స్థానికంగా ఉన్న మిలిట్రీ క్యాంపుల్లో బందీలు కాబడి యూనివారమ్స్ తొడిగించి ఎన్ కౌంటర్ పేరుతో హత్య చేస్తున్నారని, అందుకు బలమైన సాక్ష్యమే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, ఏ ఒక్క హక్కుల సంఘాన్ని కూడా హత్యాకాండల పై నిజనిర్ధారణకు అవకాశం ఇవ్వడం లేదని, ఇలా మూలవాసులైన ఆదివాసులను ఎన్‌కౌంటర్ పేరుతో హత్యగావిస్తూ పోతే మౌనంగా ఉండడం ప్రజాస్వామిక వాదులుగా మనందరిది నేరమవుతుందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కగార్ ఎన్ కౌంటర్ హత్యాకాండను ఆపివేయాలని 7 లక్షల పారామిలిట్రీ బలగాలను వెనక్కి పంపించాలని జరిగిన అన్ని ఎన్ కౌంటర్ హత్యాకాండలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చే న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# నేడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు
- భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు



**ఖమ్మం (జనంసాక్షి) :** ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు. అమరావతి-భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని, హైదరాబాద్ - ఇల్లెందు - భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం- ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు. సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, పాల్గొన్నారు.

# రంజాన్ ప్రార్తనలకు ఏర్పాట్లు

- పాతబస్తీలో భారీ బందోబస్తు



**హైదరాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** రంజాన్ పండుగ సందర్భంగా నగరంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈనెల 31న ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లింలు తరలిరానున్న మీరాలం ఈద్గా, మక్కామసీదు, పాతబస్తీలోని చౌక్ మసీదు, వజీర్‌అలీ మసీదు, హఫీజ్‌డంకా మసీదు, అఫ్జల్‌గంజ్ జామా మసీదు, సిద్దిఅంబర్ బజార్ మసీదులతోపాటు మాసాబ్‌ట్యాంక్‌లోని హాకీ స్టేడియం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెవెన్ టూంబ్స్, లంగర్‌హౌజ్, సికింద్రాబాద్, మాదన్నపేట్, కొత్తపేట్, కులీకుతుబ్‌షా స్టేడియం, ఎన్టీఆర్ స్టేడియంలతో పాటు వివిధ ఈద్గాలు, మైదానాల్లో ప్రత్యేక నమాజ్‌లు సాగుతాయి. రంజాన్ పండుగ భారత్‌లో సోమవారం జరుగనుందని సమాచారం. తెలంగాణలో కూడా అదేరోజు జరపాలని మతపెద్దలు నిర్ణయించారు. పండగ నిర్ధారణకు హేతువైన నెలవంక దర్శనంతో ఈదుల్ ఫితర్‌కు సిద్ధం అవుతారు. ఈ క్రమంలో సోమవారం రోజున పండుగను జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. స్లిం ఉలేమాలు, ముఫ్తీలతో కూడిన రుహితే హిలాల్ కమిటీ నిర్ణయం మేరకు దీనిని జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల నుంచి చంద్రవంకకు సంబంధించి సమాచారం సేకరించారు. సూర్యుడు అస్తమించిన తరువాత రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, పొరుగు రాష్ట్రాలకు చెందిన పలు ప్రాంతాల నుంచి ముస్లింలు ఫోన్లు చేసి చంద్రవంక దర్శనం గురించి తెలుసుకుంటారు. ఈ విషయాన్ని ధ్రువీకరించుకున్న తరువాత కమిటీ పండగ ఏరోజు జరుగుతుందని ప్రకటిస్తారు. సౌదీఅరేబియా, దుబాయ్ తదితర గల్ఫ్‌దేశాల్లో కూడా ఇదే పద్ధతిన పండుగను జరుపుకునే అవకాశాలు ఉన్నాయి.

# కోరెంగా గోవిందరావు మృతికి మావోయిస్టు పార్టీ సంతాపం



**హైదరాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** ఆదివాసి కొమరంభీం వారసుడు, ఆదివాసి గోండు బిడ్డ కామ్రేడ్ కోరేంగా గోవిందరావుకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు మావోయిస్టు పార్టీ తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. కోరేంగా గోవిందరావు మార్చి 22న కొమురం జిల్లా- ఆసిఫాబాద్ జిల్లాలోని కేరమేరి మండలం చల్ బరిడి గ్రామంలో తుదిశ్వాస విడిచాడని తెలిపారు. కోరేంగా గోవిందరావు జోడేఘాట్-బాబేఝరి ప్రాంతంలో 75 సం.రాల క్రితం పుట్టిపెరిగారని తెలిపారు. కోమురంభీం పోరాట పటిమను, వారసత్వాన్ని కొనసాగించాడు. కేరమేరి-ఆసిఫాబాద్ ప్రాంతంలో గోవిందరావు చిరపరిచితుడని, ఇంద్రవెల్లి పోరాటం నుండి తుదిశ్వాస విడిచే వరకు నీరు, భూమి, అడవి స్వయం పరిపాలనకై ఆదివాసి హక్కుల కోసం ఆదివాసి గొంతుకగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో నిరంతరం పోరాడాడని, 1/70, పెసా, 1996 అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 చట్టాలను పకడ్బందిగా అమలు చేయాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమించారని, అమరుడు సిడాం శంభుతో కలిసి తుడుందెబ్బను స్థాపించి-చివరి వరకు తుడుందెబ్బ పోరాట వారసత్వాన్ని కొనసాగించాడని పేర్కొన్నారు. 1980 నుండి మంగి ప్రాంతంలో మావోయిస్టు దళం కొనసాగిందని, అమరులు కామ్రేడ్ జగదీష్, కామ్రేడ్ రమేషన్న, కామ్రేడ్ శేషన్న తోటి చాలా సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నాడని, పీడిత ప్రజలను-మావోయిస్టు పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్నాడని, మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయని పోలీసులు గ్రామం మీద, కుటుంబం మీద అనేక సార్లు దాడులను చేసారని, అరెస్టు చేసి కేరమేరి పోలీసు స్టేషన్ కు తీసుకపోయి అక్రమ కేసులు బనాయించారని తెలిపారు.అయినా ఏ రోజూ భయపడలేదని, 1980 నుండి 2025 వరకు ప్రజల పక్షం వహించారని, కొమురంభీం పోరాట వారసత్వాన్ని కొనసాగించాడని, కష్ట కాలంలో పార్టీని కాపాడుకున్నాడని తెలిపారు. కోరేంగా గోవిందరావు కుటుంబ సభ్యులు అందరిని కూడా ప్రజాసంఘాలలో పని చేసే విధంగా ప్రోత్సహించాడని, తన సొంత కొడుకు కోరేంగా పరబతిరావు పార్టీ తోటి సంబంధాలు ఉన్నాయని కెరమెరిలో పోలీసులు ఆక్సిడెంట్ చేసి చంపివేసారు. అయినప్పటికీ ఆదివాసి ప్రజల హక్కుల కొరకు నిరంతరం కృషి చేశాడని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం మావోయిస్టుల తోటి 2004లో చర్చలు కొనసాగించిందని, ఆ కాలంలో మావోయిస్టు పార్టీ ఆసిఫాబాద్ మండలం మొవాడలో 45 అడుగుల జిల్లా అమరవీరుల స్థూపం నిర్మించి ఆవిష్కరించిందని, ఆ స్థూప నిర్మాణ పని కొరకు ఏర్పాటు చేసిన కమిటీలో ఉండి క్రియాశీలంగా పనిచేశాడని, స్థూపం ఆవిష్కరణ సభకు వేలాది మంది ప్రజలను తరలించడంలో కృషి సల్పాడని తెలిపారు. కోరేంగా గోవిందరావు అమరుడు కొమురంభీం వారసత్వాన్ని కొనసాగిస్తూ-1980 నుండి 2025 వరకు జల్-జంగల్- జమీన్ కొరకు, ఆదివాసి హక్కుల కొరకు ఉద్యమించాడని, కోరేంగా గోవిందరావు కుటుంబానికి విప్లవ జోహార్లు తెలుపుతున్నామని, తన ఆశయాలను ముందుకు తీసుకపోవాలని కోరారు.

## హాఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా

- బెట్టింగ్ నిర్వహిస్తున్న దంపతుల అరెస్ట్

**హైదరాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని హాఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ ఎస్ఓటి పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాడిశెట్టి అజయ్, అతని భార్య సంధ్య కలిసి మూడు క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ద్వారా భారీ స్థాయిలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు వీరి అకౌంట్లను పరిశీలించగా, ఏకంగా 40 లక్షల రూపాయల విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. పోలీసులు బెట్టింగ్ ముఠాను పట్టు-కునే క్రమంలో నిందితుల నుంచి రూ. 55,000 నగదు, బ్యాంక్ ఖాతాల్లో రూ.22 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.. మొత్తం 7 అకౌంట్లను గుర్తించారు. అజయ్ గతంలోనే నాలుగు సార్లు క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో పట్టు-బడ్డాడు. అయినప్పటికీ, మరోసారి బెట్టింగ్ నిర్వహిస్తూ పోలీసులకు దొరికిపోయాడు. పోలీసులు ఈ బెట్టింగ్ ముఠాతో సంబంధమున్న ముగ్గురు ఫంటర్లను అదుపులోకి తీసుకుని, వారిని మియాపూర్ పోలీసులకు అప్పగించారు.

# పాతబస్తీలో రంజాన్ సందడి

- జోరుగా షాపింగ్ చేసిన ప్రజలు
- రాత్రిపూట వెలుగులో షాపింగ్ మజా



**హైదరాబాద్, మార్చి 29 (జనంసాక్షి)** :ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినం సందర్భంగా హైదరాబాద్ మార్కెట్లు కళకళలాడాయి. గత వారం పదిరోజులుగా హైదరాబాద్ మార్కెట్లు రాత్రిళ్లు కళకళలాడాయి. వెలుగులు విరజిమ్ము కాంతుల్లో పండగ సందడి నెలకొంది. ఇలా కొనుగోళ్లతో హైదరాబాద్ మార్కెట్లు కళకలలాడాయి. అర్ధరాత్రి వరకూ దీపాల వెలుగులో పాతబస్తీ పులకించింది. పండుగ షాపింగ్ చేసుకోవడానికి ముస్లింలు ప్రాధాన్యం ఇస్తారు. అర్ధరాత్రి దాటాక నగరంలో మార్కెట్లు జనంరద్దీతో కిటకిటలాడాయి. పండుగకు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండడంతో చార్మినార్ పరిసరాలలో బట్టలు, చెప్పులు ఇతర వస్తువులు చౌకగా లభిస్తుండడంతో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో పాతబస్తీలోని మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కిటకిట లాడాయి. రంజాన్ కొనుగోళ్లు చివరి దశకు చేరుకోవడంతో క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. వ్యాపారులు కొనుగోలు దారులను ఆకర్శించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. రంజాన్ పండుగ సందడితో ముస్లిం సోదరుల కొనుగోళ్ళతో చార్మినార్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. పాతబస్తీలోని ప్రతి బస్తీ, ప్రతి వాడలో ఇదే పరిస్థితి. అఫ్జల్‌గంజ్ నుంచి బార్కస్ వరకు ప్రధాన రహదారులలో ఉండే దుకాణాలే కాకుండా గల్లీల్లో ఉండే చిన్నచిన్న దుకాణాలు కూడా రద్దీగానే మారుతున్నాయి. రాత్రి 10 గంటల నుంచి ఇంకా ఎక్కువగా కొనుగోళ్ళు పెరుగుతుండడం, తెల్లవారు జామున 4గంటల సమయంలో కూడా దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉండడం విశేషం. సహజంగా పాతబస్తీలో ప్రజల అలవాట్లు, సంస్కృతి విభిన్నంగా ఉంటుంది. పెళ్ళిళ్లు, శుభకార్యాలు, షాపింగ్‌లు ఏవైనాసరే ఇక్కడ రాత్రిపూటే మొదలవుతాయి. ఇది తరతరాలుగా వస్తున్న పాతబస్తీ సంస్కృతి. పురుషులు పగటిపూట ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకొని సాయంత్రం ఇంటికి చేరుకుంటాయి. మహిళలు పగలు ఇంటి పనులు చూసుకొని సాయంత్రం ఇఫ్తార్ ముగించుకుని తీరిగ్గా షాపింగ్‌కు బయలుదేరి తెల్లవారుజాము వరకు తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకుంటారు. రాత్రిపూట షాపింగ్ మధురానుభూతులను మిగులుస్తుందని చెబుతారు. పండుగకు ధరించే వస్త్రాలతోపాటు, పాదరక్షలు, అత్తర్లు, పండుగ రోజు తయారు చేసే సేమియా, డ్రైఫ్రూట్స్, పండుగ పూట ఇంటికి వచ్చే అతిథుల మనసును గెల్చుకునేందుకు అందమైన గృహాలంకరణ వస్తువుల కొనుగోళ్ళు జోరుగా సాగుతున్నాయి. పాతబస్తీనుంచే కాకుండా నగరం నలుమూలల నుంచి కొనుగోలుదారులు తరలివస్తుండడంతో చార్మినార్ పరిసర ప్రాంతాలన్నీ ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసిపోతున్నాయి. మధ్యాహ్నం 11 గంటల నుంచి తెల్లవారుజాము వరకు దుకాణాలన్నీ తెరిచే వుంటున్నాయి. మామూలు రోజుల్లో ఇతర వ్యాపారాలు చేసుకునేవారు కూడా రంజాన్ మాసంలో రోడ్డు పక్కన రెండు టేబుళ్ళు వేసుకొని ఏదో ఒక వస్తువును అమ్ముతున్నారు.

# తుర్కియాలో గందరగోళం



## ఎర్డోగాన్ నియంతృత్వ పాలన

రెచెప్ తయ్యిప్ ఎర్డోగాన్ గత రెండు దశాబ్దాలుగా తుర్కియాలో అధికారాన్ని పటిష్టంగా దక్కించుకున్న నాయకుడు. 2003 నుండి ప్రధాని, 2014 నుండి అధ్యక్షుడిగా కొనసాగుతూ, ఒకప్పుడు ప్రజాస్వామ్య ఆశాజ్యోతి లాగా కనిపించిన తుర్కియాను క్రమంగా నియంతృత్వ పాలన వైపు నడిపించాడు. ఆయన పాలనలో ప్రజాస్వామ్య సంస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రజాస్వామ్య వ్యతిరేక స్వరాలను అణిచివేసే ధోరణి పెరిగింది, ఆర్థిక విధానాలు అపసవ్యంగా మారాయి. అంతర్జాతీయంగా కూడ ఆయన వైఖరి ప్రక్కదారి పట్టినట్లు స్పష్టమవుతోంది.

**ప్రజాస్వామ్య క్షీణత:**

ఎర్డోగాన్ నాయకత్వం ప్రారంభంలో దేశంలో సంస్కరణలు, ఆర్థికాభివృద్ధి ఊపందుకున్నాయి. 2002లో ఆయన నాయకత్వంలోని జస్టిస్ అండ్ డెవలప్‌మెంట్ పార్టీ (ఏకేపీ) విజయం సాధించడంతో, సైనిక పాలనకు బదులుగా ప్రజాస్వామ్యానికి స్థిరమైన పునాది ఏర్పడినట్లు అనిపించింది. ప్రాథమికంగా ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తూ, యూరోపియన్ యూనియన్‌లో చేరడానికి చర్యలు తీసుకున్నా, ఆ ప్రజాస్వామ్య రూపం కొద్దీ కాలంలోనే నియంతృత్వ పోకడలతో నిలిచింది.

2013లో గెజీ పార్క్ ఆందోళనలు అతనిలోని అసహన స్వభావాన్ని బయటపెట్టాయి. శాంతియుత నిరసనలను ఆయన పోలీస్ బలగాల ద్వారా నిర్దాక్షిణ్యంగా అణిచివేశారు. ఆ తర్వాత 2016 కూప్ ప్రయత్నం అతనికి మరింత అధికారం కేంద్రీకరించుకునే అవకాశాన్ని ఇచ్చింది. ఈ కుట్రకు సంబంధించి హిజ్మత్ ఉద్యమ స్థాపకుడు ఫేతుల్లా గులెన్‌పై ఆరోపణలు మోపుతూ, 90,000 మందికి పైగా ప్రజలను అరెస్టు చేయించారు. పత్రికా విలేఖరులు, శాస్త్రవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులను నిర్బంధించి, అధికారాన్ని తన చేతుల్లోనే కేంద్రీకరించుకున్నారు.

అయితే, ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్న సంకేతాలు ఇప్పటికే స్పష్టమవుతున్నాయి. ఇస్తాంబుల్ మేయర్ ఎక్రెమ్ ఇమామోగ్లును అక్రమంగా అరెస్ట్ చేయడం, 2025లో దేశవ్యాప్తంగా భారీ నిరసనలకు దారి తీశాయి. ఇవి తుర్కియాలో నియంతృత్వ పాలన పట్ల వ్యతిరేకత పెరుగుతున్న సంకేతాలు.

**పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు**

పత్రికా స్వేచ్ఛను అణిచివేయడంలో ఎర్డోగాన్ పాలన అగ్ర స్థానంలో ఉంది. ప్రపంచంలోనే విలేఖరులను అత్యధికం గా జైలుకు పంపిన దేశాల్లో తుర్కియా ఒకటి. 2014 నుండి 2019 మధ్యకాలంలో 1,28,000 మందిపై "అధ్యక్షుడిని అవమానించిన" కేసులు నమోదు అయ్యాయి. సోషల్ మీడియాలో అభిప్రాయ స్వేచ్ఛను నిరోధిస్తూ, ప్రభుత్వ వ్యతిరేక వ్యాఖ్యలను నిరోధించడానికి నిత్యం ఇంటర్నెట్ అడ్డంకులను అమలు చేస్తున్నారు. 2021లో మహిళల హక్కుల కోసం కృషిచేసే ఇస్తాంబుల్ ఒప్పందం నుంచి తుర్కియా వైదొలగడం, మహిళా హక్కులకు పెద్ద దెబ్బనే అనే చెప్పాలి. దీనిని ఎర్డోగాన్ "కుటుంబ విలువలను కాపాడడానికి" తీసుకున్న చర్యగా పేర్కొన్నారు. అంతేగాక, ఎల్ జీబీటీక్యూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకుంటూ, తన ప్రత్యర్థులను "స్వలింగ సంపర్కులు" అంటూ అవహేళన చేయడం మైనారిటీలను మరింత అణిచివేసే విధంగా మారింది.

**ఆర్థిక పరిపాలన వైఫల్యం**

తుర్కియా ఆర్థిక వ్యవస్థ 2000 దశకంలో బలంగా ఎదిగినా, గత పదేళ్లలో భారీ పతనం ఎదురైంది. ఎర్డోగాన్ తక్కువ వడ్డీ రేట్లను అనుసరించాలని పట్టుబట్టడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని మరింత ఉధృతం చేసింది. 2021లో ద్రవ్యోల్బణం 20 శాతానికి చేరుకోగా, ఆ తర్వాత స్థితి మరింత దిగజారింది. 2023 భూకంపానికి జరిగిన ప్రభుత్వ ప్రతిస్పందన కూడా విఫలమైంది. 50,000 మందికి పైగా మరణించినా, నిర్మాణ నిబంధనల ఉల్లంఘనకు బాధ్యులైన కేపీ అనుకూల కంపెనీలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

విదేశాంగ విధానంలో అపాయకర ధోరణి:

తుర్కియాలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడ ఎర్డోగాన్ వైఖరి తీవ్ర అనిశ్చితిని సృష్టిస్తోంది. సిరియాలో 2018 'ఆపరేషన్ ఆలివ్ బ్రాంచ్' మరియు 2019లో కుర్దిష్ బలగాలపై దాడుల వల్ల పెద్ద ఎత్తున ప్రజల నిర్వాసిత స్థితి నెలకొంది. ఆయా దాడులకు సంబంధించి జాతి నిర్మూలన ఆరోపణలు వస్తున్నా, ఎర్డోగాన్ వాటిని తిరస్కరించాడు. అదే సమయంలో, నాగోర్నో-కరాబఖ్ యుద్ధంలో అజర్‌బైజాన్‌కు మద్దతుగా నిలిచాడు. తూర్పు మెడిటరేనియన్ ప్రాంతంలో గ్రీస్, కిప్రస్ వంటి దేశాలతో వివాదాలను మరింత ముదిరేలా చేశాడు.



ఇక పశ్చిమ దేశాలను విమర్శిస్తూ, రష్యా లాంటి దేశాలతో ఆయన సంబంధాలను బలోపేతం చేయడం ద్వంద్వ విధానంగా కనిపిస్తోంది. ముస్లింల హక్కుల పరిరక్షకుడిగా ఎర్డోగాన్ ను భావించినప్పటికీ, అప్రజాస్వామిక నాయకులతో (రష్యాతో) అతని అనుబంధం వివాదాస్పదంగా మారింది.

**ఎర్డోగాన్ భవిష్యత్తు**

ఎర్డోగాన్ ఇప్పటికీ తన సంప్రదాయ అనుకూల వర్గాల్లో బలమైన మద్దతును కలిగి ఉన్నాడు. అయితే, ఇటీవల 2024 లో ఇస్తాంబుల్ మేయర్ ఎన్నికల్లో ఏకేపీ ఓటమి చెందడం ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను సూచిస్తోంది. ముఖ్యంగా యువత అతని పాలనపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. తుర్కియా ఇప్పుడు కీలక మలుపులో ఉంది. ప్రజాస్వామ్యాన్ని మరింత దెబ్బతీసే దారిలో ఎర్డోగాన్ వెళతాడా, లేక ప్రజాస్వామ్య పునరుద్ధరణకు మార్గం సిద్ధం చేస్తాడా అనే ప్రశ్న ఎదురుగా ఉంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తే, ప్రజాస్వామ్యం పునరుద్ధరించడానికి ఆయన ఆసక్తి చూపే అవకాశం తక్కువే. కానీ, ఈ నియంతృత్వ ధోరణులకు వ్యతిరేకంగా ప్రజలు ఎంత బలంగా నిలబడతారో అన్నదే తుర్కియాలో ప్రజాస్వామ్యం భవిష్యత్తును నిర్ణయించనుంది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
9849328496.



## ఉగాది

మురిసే కాముడి సెగలు
కురిసే వర్షుడి ధారలు
మా(మూ)సే హోలీల వర్ణాలు

ఎగిసే భానుడి భగలు
విరిసే పచ్చని ధగలు
మె(ము)రిసే మామిడి పర్ణాలు

రైతన్నల ఆశలు - నూతన విత్తనాలు
పేదన్నల ఆశలు - వేతన బత్తాలు
ఆరు ఋతువులకు ఆరు రుచులు
పన్నెండు మాసాలకు పన్నెండు రకాలు
కొత్త పంచాంగాల లెక్కలు
పాత హంగుల లె(రె)క్కలు
ముహూర్తాల సమయాలు
మూడు ముళ్ల సన్నాహాలు
ముచ్చటైన సమూహాలు
మురిపించే సమ్మోహాలు

సకల కష్టసుఖాల సమాహారమే
ఉదయించే ఉగాది
సంబర సంవత్సరాది
మానవుని పునాది

**కోటం త్రిశూల్**
8523005678



## ఉగాది ఉషస్సులు

విశ్వావసు ఉషస్సులు
తరువులు వడలు విప్పుకుని శిశిరం
చిగురించింది..
నవవసంతమై పరవశించి, అలలగీతం
సరాగాలై ఆలపిస్తుంది..
విశ్వావసు ఉషస్సుకు స్వాగతం.
ఆదియుగాది-షడ్రుచుల ఉగాది..
ప్రకృతి సిరులతో పొంగిపొర్లి పరిమళించే
పున్నమిలా,
ఋతురాగాల సంగమం
విశ్వావసు నామ సంవత్సరం.
ఆమని పిలుపులు..
స్వాగతించే మామిడి తోరణాలు,
వేపపూత లోగిళ్ళూ..
షడ్రుచుల్ని పంచే మమతల కోవేలలు,
నెమళ్ల నాట్యాలు.. పల్లెపడుచుల అందాలు,
మన తెలుగు లోగిల్లో వికసిల్లాల్సిన
సంబరాలు
ఓ విశ్వావసు నామసంవత్సరమా..
కరిగిపోయిన కాలం ఎంచక ఎక్కిరిస్తుంది
చిగురించనీ జీవితం ఎదురీదుతుంది
యద నిండా గాయాలవీణే..
కాలం ఆధునికత వైపు కాక,తిరోగమణ
శిథిలాల వైపు పయనిస్తుంది..
పకృతి ప్రకోపానికి ప్రకంపనలు..ప్రళయాలే
శాసనాలు చేసే నేతలే నీతి తప్పి,
విలువలకు సిలువలు వేస్తుంటే.
దేశసంపదను మెక్కుతున్న అభినవ తోడేళ్లు..
చెమట చుక్కల సౌందర్యాన్ని కొల్లగొట్టే
కుబేరులు..
ముళ్ళబాట కాదు సుమా దొంగలకు
పూలబాట
ఓ విశ్వాస నామ సంవత్సరమా.
మట్టిని నమ్మిన ఎట్టి బతుకులు,
బుక్కెడుబువ్వ కోసం ఎన్ని వెతలో
అందని ద్రాక్షలా,
చదువులు,కొలువులు..
సిరిలున్న భువిలో అప్పుల కుప్పలు.
కడకు మిగిల్చిన కన్నీళ్ళే..
ప్రజల చేతికి చిప్పలే..
ఓ విశ్వావసు నామ సంవత్సరమా
చెదిరిపోయిన కాలం
కొత్త ఉషస్సుల్నీ ప్రసరించలే.
విరబూయాల్సిన బంగారు తెలంగాణ
మాగాణం పరిఢవిల్లలే..
ఎండిన కొమ్మలు..వాడిన
మొగ్గలు,చిగురించింది బతుకులు
అంతా ఎండమావిళ్ళే.
నిప్పులవానాలా ఉప్పెనవుతావో,
మేఘమై గాండ్రిస్తావో మెరుస్తావో వర్షమై
వర్షిస్తావో మానవీయపరిమళమై
మురిపిస్తావో
ఉగాది పండుగ
శుభాకాంక్షలతో



**డి.కృష్ణయ్య (హిమబిందు),**
వీపనగండ్ల

# సాహస స్ఫూర్తి - పరిశోధన దీప్తి

అంతరిక్ష పరిశోధన అనేది సాహసోపేతభరితమైనది. ఏ సూక్ష్మమైన తేడా సంభవించినా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కడు విషమ పరిస్థితులను అధిగమించాల్సి వస్తుంది. భారత మూలాలున్న రెండో అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతరిక్ష రంగంలో వైజ్ఞానిక అద్భుతాలు సృష్టించడాన్ని యావత్ ప్రపంచం సగర్విస్తూనే ఉంది. తాను మహిళను అనే భావనని వదిలేసి ఏమాత్రం అధైర్యపడకుండా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ఆమె అంతరిక్ష రంగంలో ఆరితేరి భావి అంతరిక్ష పరిశోధకులకు సాహస స్ఫూర్తిదాయకంగా నిలిచారు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. 2024 జూన్ 5 నాడు కేవలం ఎనిమిది రోజుల పరిశోధనల కోసం అంతరిక్షంలోకి వెళ్లిన సునీతా విలియమ్స్ స్వల్ప సాంకేతిక కారణాల వల్ల ఏకంగా 286 రోజులు ఆమె సహచర వ్యోమగాములతో అంతరిక్షంలో ఉండిపోయి అనేక సవాళ్లను అధిగమించి ఈ నెల 18 నాడు సురక్షితంగా భూమికి చేరుకోవడం అంతరిక్ష రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది.

మూడు సార్లు అంతరిక్షంలోకి ప్రయాణించి అరుదైన రికార్డ్ సృష్టించిన భారత మూలాలున్న రెండో అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ అమెరికాలోని ఓహియోలో 1965 సెప్టెంబర్ 19 నాడు దీపక్ పాండ్యా, బోనీ పాండ్యా దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుండి ఆమె మెండైన ధైర్య సాహసాలు కలిగి ఉన్నారు. సునీతా విలియమ్స్ 1983 లో మేరీల్యాండ్ లోని అమెరికా నావల్ అకాడమీలో ప్రవేశించి 1987 లో భౌతికశాస్త్రంలో పట్టా పొందారు. 1989 లో నేవల్ ఏవియేటర్గా యుద్ధ విమానాలు నడపడంలో ఆమె శిక్షణని పొందారు. సునీతా విలియమ్స్ 1995 లో మెల్బోర్న్‌లోని ఫ్లోరిడా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజనీరింగ్ మేనేజ్మెంట్లో ఎంఎస్ పూర్తి చేసి 1998 లో జాన్సన్ స్పేస్ సెంటర్లో వ్యోమగామి శిక్షణలో చేరారు. ఆమె 2007 లో ఐఎస్ఎస్లో ట్రెడ్మిల్పై మారథన్ రన్ చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మారథన్ రన్ చేసిన తొలి వ్యక్తిగానూ సునీతా విలియమ్స్ రికార్డు సృష్టించారు. ఆమె 2012జూలై15న అంతరిక్ష నౌకలో ప్రయాణించారు.

సునీతా విలియమ్స్ మూడోసారి తన అంతరిక్ష యాత్రలో భూమి చుట్టూ 4 వేల 576 సార్లు తిరిగారు. మిషన్ సమయంలో విలియమ్స్ 121,347,491 మైళ్లు ప్రయాణించారు. ఆమె 286 రోజులు అంతరిక్షంలో గడిపి భూమి చుట్టూ 4,576 కక్ష్యలను పూర్తి చేశారు. అంటే అంతరిక్షంలో 19 కోట్ల 52 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేశారు. మిషన్ అంతటా క్రూ-9 శాస్త్రీయ పరిశోధన, నిర్వహణ కార్యకలాపాలు, సాంకేతిక ప్రదర్శనలకు దోహదపడింది. సునీతా విలియమ్స్ కక్ష్యలో ఉన్న ప్రయోగశాలలో 150 కంటే ఎక్కువ ప్రత్యేకమైన శాస్త్రీయ ప్రయోగాలు మరియు సాంకేతిక ప్రదర్శనల మధ్య 900 గంటలకు పైగా పరిశోధనను పూర్తి చేశారు.

అంతరిక్షంలో గరిష్ట సమయం గడిపిన మహిళగా సునీతా విలియమ్స్ సరికొత్త చరిత్రను సృష్టించారు. అత్యధిక సమయం స్పేస్ వాక్ చేసిన మహిళా వ్యోమగామి గాను ఆమె ఘనత వహించారు. ఆమె తన కెరీర్లో అంతరిక్షంలో 62 గంటల 9 నిమిషాల అంతరిక్ష నడకల ద్వారా రికార్డు సృష్టించారు. ఎక్కువ సేపు స్పేస్ వాక్ చేసిన వారిలో సునీతా విలియమ్స్ ప్రముఖంగా ఉన్నారు. అంతరిక్ష రంగంలో విశిష్ట పరిశోధనలు నిర్వహిస్తున్న సునీత విలియమ్స్ని అనేక జాతీయ మరియు అంతర్జాతీయ పురస్కారాలు వరించాయి. ఏది ఏమైననూ సునీతా విలియమ్స్ అంతరిక్ష పరిశోధనలు భావి అంతరిక్ష పరిశోధకులకు దీప్తిగా వెలుగొందుతాయి అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

**జె.జె.సి.పి. బాబూరావు, రీసెర్చ్ స్కాలర్**
సెల్: 94933 19690

# ప్రజల పాత్రికేయులకు రక్షణ లేదా!

ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న పాత్రికేయులకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడింది. గత పది సంవత్సరాలుగా దేశంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ కని విని ఎరగని విధంగా ఉంది. ప్రజల డబ్బుల పరిరక్షణ చేయాల్సిన బ్యాంకుల్లో ప్రజల సొమ్ము దోపిడీ జరుగుతా ఉంటే వారి డబ్బు దోచుకుంటా ఉంటే అందుకు సంబంధించిన వార్తలు రాసినందుకు జర్నలిస్టులను అరెస్టు చేసే పరిస్థితి ఏర్పడింది. జర్నలిస్టును జైల్లో పెట్టేస్తున్నారు.

**బ్యాంక్ ఫ్రాడ్ రాసినందుకు అరెస్టు, జైలు.**

అస్సాం రాష్ట్రంలోని గౌహతి కోపరేటివ్ బ్యాంకులో జరిగిన అవినీతిపై వార్త రాసినందుకు దిల్వార్ హుస్సేన్ ముజుందార్ అనే జర్నలిస్టును అరెస్టు చేసి జైల్లో పెట్టారు. 24 గంటల్లో కోర్టు బెయిల్ ఇచ్చింది. అయితే వెంటనే బ్యాంకులో దొంగతనం చేశాడని, మరో కేసు పెట్టి జైలుకు పంపారు. నిజానికి అసలు ముఖ్యమంత్రి హేమంత బిస్వ శర్మ ఈ బ్యాంకుకు సంబంధించి పెట్టుబడులు ఉన్నాయని తెలిసింది. ఇంతే కాదు, గతంలోనూ రాష్ట్రంలోని ప్రభుత్వ భూములకు సంబంధించి హేమంత్ బిశ్వ శర్మ భార్య తదితరుల ఆక్రమణ ,అవినీతి పై కూడా ముజుందార్ పలు స్టోరీలను కవర్ చేయడం జరిగింది. అప్పటినుంచి అతని మీద కోపం ఉంది. ఇదే నెల 25న బ్యాంకు ముందు ఖాతాదారులు ఆందోళన చేస్తున్నారు.

**దేశమంతా ఆందోళనలు.**

ఆ సందర్భంలో అరెస్టు చేశారు. ప్రస్తుతం దేశమంతా ముజుందార్ అరెస్టుకు వ్యతిరేకంగా జర్నలిస్ట్ సంఘాలు పెద్ద ఎత్తున బేశరతుగా విడుదల చేయండి అంటూ ఆందోళనలు చేపట్టారు. ఢిల్లీలో కూడా ఆందోళన కొనసాగుతున్న పరిస్థితి ఉంది. కి చెందిన ఒకరిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని కేసు పెట్టారు.

**ఇంటర్వ్యూలు ఎందుకు ఇస్తారు.**

అసలు ముందు జర్నలిస్టు కాదని బిజెపి నాయకులు పేర్కొంటున్నారు. ఒకవైపు ఆయనకు ఆయన ఆన్లైన్ యూట్యూబర్లకు ఇంటర్వ్యూలు ఇస్తారు. మరోవైపు వారి ముఖ్యమంత్రి ఆయన జర్నలిస్టు కాదు అంటాడు. ఆయన స్టోరీలను చూసి భయపడతాడు ఎందుకు. దాదాపు రెండు లక్షల 50 వేల సబ్స్క్రైబర్స్ ఉన్న యూట్యూబ్ ముజుందార్ బ్యాంకులో ప్రజల సొమ్ము ఉంటుంది. ఆ ప్రజల సొమ్ము పరిరక్షణ కోసం వార్తలు రాసే పాత్రికేయులను లేదా యూట్యూబర్ల ను కాపాడుకోకుంటే ఎట్లా మరి ఎవరి కోసం వారు పని చేయాలి. ప్రభుత్వాలు వాటి అధినేతలు, రాజకీయ నాయకులు చట్ట దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా




వ్యవహరిస్తున్నారు.

**ఫ్రీడం ఆఫ్ స్పీచ్ ఏది?**

ఫ్రీడం ఆఫ్ స్పీచ్ ను హరిస్తున్నారు.కమెడియన్‌ల పొలిటికల్ సెటైర్లను భరించలేక పోతున్నారు. విమర్శలు భరించే శక్తి వారికి లేకుండా పోతుంది తప్పులు తప్పు అంటే నేరమైపోతున్నది. చత్తీస్గడ్ లో రోడ్డు పనుల్లో అవినీతిని ప్రశ్నించినందుకు, జర్నలిస్ట్ ను కొట్టి చంపేస్తారు. మరోచోట కాల్ చేస్తారు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా వచ్చిన గ్రో ఖ్ విమర్శలను చెప్పే నిజాలను భరించలేకపోతున్నారు.

**ఎవరు జర్నలిస్టులు**

ఒక వైపు యూట్యూబర్లను పార్లమెంట్ ఎన్నికలకు ముందు పిలిచి గౌరవిస్తారు. ప్రధానమంత్రి కూడా వారికి ఇంటర్వ్యూ ఇస్తారు. మరొకరు యూట్యూబర్‌లు అసలు విలేకరులు కాదు, జర్నలిస్టులు కాదు, అని పేర్కొంటారు. ఈ ద్వంద విధానం ఏమిటి. ఎందుకు ఐడి కార్డు ఉన్నోడే జర్నలిస్టా?లేక ప్రభుత్వం ఇచ్చే కార్డు ఉన్న వారే జర్నలిస్టులా అటువంటి అప్పుడు ఎంతో మంది రాజకీయ నాయకులు తమ సొంత యూట్యూబ్లను పెట్టుకొని నడుపుతున్నారు. దీనికి సమాధానం ఏం చెప్తారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీలకు యూట్యూబ్లు ఉన్నాయి. ప్రధానమంత్రికి కూడా ఉంది. రాహుల్ గాంధీకి ఉంది.వీటి సంగతేమిటి? ఏది ఏమైనా ప్రజల కోసం పనిచేస్తున్న యూట్యూబర్లను, జర్నలిస్టులను ప్రజలు కాపాడుకోవాలి. జర్నలిస్టు పరిరక్షణ ఉద్యమంలో ప్రజలు పాల్గొని మద్దతు ఇవ్వాలి.



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# జలధార లేనిదే జీవ కోటి లేదు



సకల జీవరాసుల మనుగడకు నీరు కావాలి. సర్వ ప్రాణులు నీటిపైనే ఆధారపడి రోజు కార్యకలాపాలలో నీరు ముఖ్యమైనది. ఐక్యరాజ్యసమితి ప్రపంచ నీటి దినోత్సవం ప్రతి ఏటా మార్చి 22 న ఘనంగా జరుపుతారు. ఈ కార్యక్రమ ఉద్దేశం మంచినీటి ప్రాముఖ్యతను తెలుపుతుంది. మంచి నీటి వనరులను ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియజేయడానికి ఈ రోజును ఉపయోగిస్తారు. 1992 బ్రెజిల్ లోని రియో డి జనీరోలో పర్యావరణం, అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన సమావేశం ఎజెండా 21లో ఈ దినోత్సవాన్ని ప్రతిపాదించారు. 1993లో మొదటి సారిగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ నీటి దినోత్సవం యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ " షెడ్యూల్ 21 లో మొదటిసారిగా దీనిని అధికారికంగా ప్రతిపాదన చేయడం జరిగింది. పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రతలకు సంబంధించిన అంశాలపై దృష్టి సాధించింది. ఇది సస్టైనబుల్ డెవలప్మె ంట్‌లోని ఆరవ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుంది. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రపంచ నీటి అభివృద్ధి నివేదిక విడుదల చేస్తుంది. యుఎన్ - వాటర్ ప్రపంచ జల దినోత్సవానికి కన్వీనరు. ప్రతి సంవత్సరం యొక్క థీమ్ ని దీనిపై ఆసక్తి ఉన్న ఐరాస సంస్థలతో సంప్రదిస్తుంది. ఈ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేసి జరుపుకుంటారు. సామాజిక ఆర్థికాభివృద్ధి ఎక్కువగా నీటిపైనే ఆధారపడి ఉంటుంది. త్రాగునీరు మానవ ఆరోగ్యానికి, ప్రజా శ్రేయస్సుకు ముఖ్యమైనది. పోషకాహారం, గాలి, మానవ జాతికి ప్రాథమిక జీవనోపాధికి కీలకమైనది పోషకాహారం, గాలి, నీరు తప్పనిసరి ఇవి లేకుండా మనిషి జీవించడం అసాధ్యం. మంచినీటి విషయానికి వస్తే భూమిపై మొత్తం నీటిలో మంచి నీరు కేవలం 2.5% మాత్రమే అందులో ఉపరితలంపై ద్రవ రూపంలో 0.3% మాత్రమే లభిస్తుంది. భూమిపై 1.386 బిలియన్ క్యూబిక్ కిలోమీటర్ల నీరు ఉంది. అందులో 2.5% మాత్రమే మంచి నీరు, 97.5% ఉప్పు నీరు ఉంది. 30% నీరు భూగర్భ జలాల్లో ఉంటుంది. 0.3% సరస్సులు, నదులు, చిత్తడి నేలల ఉపరితల నీటిలో లభిస్తుంది. వైశాల్యంలో కొంత భాగం మాత్రమే మానవాళికి ఉపయోగపడే నీరు ఉంది. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని జల శక్తి మంత్రిత్వ శాఖ 2019 లో జల శక్తి అభియాన్ ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో నీటి సంరక్షించి ప్రజల భాగస్వామ్యం చేయాలనేది దీని ముఖ్య ఉద్దేశం. దీనిని 2019 జూలై 1 నుంచి 2019 సెప్టెంబరు 30 వరకు, 2019 అక్టోబరు 1 నుంచి 2019 నవంబరు 30 వరకు రెండు దశల్లో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. నీటి సంరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, నిర్మాణాల నిర్మాణం, నిర్వహణ, వివిధ రూపాలలో జలవనరుల చెరువుల పునరుద్ధరణ, బోరుబావుల పునర్వినియోగం, రీచార్జి, వాటర్ షెడ్ అభివృద్ధి, ముమ్మర అడవుల పెంపకంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. భారతదేశంలో నీటి సంరక్షణ పద్ధతులను అవలంబించకపోతే రాబోయే కొన్నేళ్లలో బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ సహా మరో 20 నగరాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతాయని నీతి ఆయోగ్ నివేదిక తెలిపింది. ఈ విపత్కర పరిస్థితిని నివారించడానికి ఏకైక పరిష్కారం నీటి సంరక్షణ ఉన్న అన్ని పద్ధతులను ఉపయోగించుకుని గృహముల నుంచి అడవుల వరకు మానవులు నీటి సంరక్షణ చేయడానికి ప్రతి ఒక్కరు వ్యక్తిగత స్థాయిలో కృషి చేసి నీటి సంక్షోభాన్ని అదుపు చేయడమే సరైన మార్గంగా భావించాలి. నీటిని పొదుపుగా వాడినప్పుడే భవిష్యత్తు తరాలకు అందించగలము. నేడు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీరు అందడం లేదు రానున్న కాలంలో నీటి కొరత ఏర్పాడే అవకాశం ఉంది. కావున భూగర్భ జలాలు పెరుగుదలకై ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం ద్వారా కొంత వరకు నీటిని సంరక్షించును. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలి అదే విధంగా పట్టణ పరిసరాలు, గ్రామీణ ప్రాంతాలలో ఆనకట్టలు, చెరువు, కుంటలు పుడికతీత పనులు చేయాలి అప్పుడే నీటి సమస్యలను నివారించగలము. అడవులను పెంచడము వల్ల వాతావరణ సమతుల్యత ఏర్పడి సరైన కాలంలో సంపృష్టిగా వర్షాలు పడే అవకాశం ఉంటుంది దీంతో భూగర్భ జలాలు పెరుగుతాయి. పెరుగుతున్న ప్రపంచీకరణతో పాటు పట్టణ ప్రాంతాలలో జనాభా కూడా పెరుగుతుంది, నీటీ సమస్య కూడా ఎక్కువగానే ఉంటుంది కావునా నీటి పొదుపును చేయాల్సి భాధ్యత అందరిపైన ఉంటుంది. భవిష్యత్తులో ఘనీభవించిన నీటి వనరులను రక్షించడం కోసం ప్రపంచ నీటి దినోత్సవం 2025 యొక్క థీమ్ 'గ్లేసియర్ ప్రిజర్వేషన్'. హిమానీనదాలు జీవితానికి కీలకం - తాగునీరు, వ్యవసాయం, పరిశ్రమలు, స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి మరియు ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలకు వాటి కరిగే నీరు అవసరం. దేశంలో ఎక్కువగా నీరు నదుల నుండి వ్యవసాయానికి, త్రాగు నీరు అందుతుంది. రోజు రోజుకు నదులు కూడా కలుషితం అవుతున్నాయి. జలపాతాల నుండి వచ్చే నీరు స్వచ్ఛమైనది జలపాతం అనంతరం ప్రవహించే నీటిని కూడా కలుషితం చేస్తున్నారు. వీటన్నిటిని సంరక్షించ వలసిన భాధ్యత మన అందరి పైనే ఉంది కావునా సాధ్యమైనంత వరకు ఫ్యాక్టరీల నుండి వచ్చే వ్యర్థములను నదులలో కలువ కూడా నియంత్రిస్తూ సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించాలి. నదుల ప్రక్షాళణ, సుందరీకరణను చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మనం వాడిన వ్యర్థాలను నదులలో కలుస్తున్నాయి నదులలో ప్లాస్టిక్ కవర్లు బాటిల్స్ కుప్పలు కుప్పలుగా వస్తున్నాయి, వీటిని నియంత్రించాలని కేంద్ర ప్రభుత్వం సూచించిన పూర్తి స్థాయిలో అదుపు పోతున్నాము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరము ప్రజలకు ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను వాడకూడదని ప్రచారం చేస్తూ పరిశుభ్రమైన సాగు, తాగు అందించే ప్రయత్నం చేయాలి. నదుల అనుసంధానం ద్వారా నీటిని వృథా కాకుండా చూడవచ్చు కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే వేదికపైకి వచ్చి అమలు దిశగా అడుగులు వేయాలి. దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నాయి శుభ పరిణామం. నదుల నుంచి వచ్చే నీటి వాటాల విషయంలో రాష్ట్రాల మధ్య తగాదాలు తలెత్తుతున్నాయి దీంట్లో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలి. భూభాగంలో మంచి నీరు పరిమితంగా ఉందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు పోవాలని ప్రజానీకానికి తెలియజేస్తున్నాము.

**మిద్దె సురేష్**
కవి, వ్యాసకర్త, 9701209355
(ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా)

## సమాజాన్ని చైతన్యపరచడంలో రచయితలది కీలకపాత్ర

- మాజీ సంగీత నాటక అకాడమీ చైర్మన్ శివకుమార్



**జడ్చర్ల, మార్చి 29 (జనం సాక్షి) :** సమాజాన్ని చైతన్య పరచడంలో రచయితలు, కవులు, కళాకారులు కీలక పాత్ర పోషిస్తారని మాజీ సంగీత నాటక అకాడమీ చైర్మన్ బాద్మి శివకుమార్ అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని జడ్చర్ల ప్రేమ్ రంగా గార్డెన్ లో జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జాతీయవాద కవిత్వం రావాలని, సమాజ హితాన్ని ఆకాంక్షించే సాహిత్యం సమాజానికి అవసరమన్నారు. సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ సాహిత్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని సజీవంగా ఉంచేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు తమ కవితలను వినిపించారు. ఈ సందర్భంగాకవులకు ఉగాది పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో కవులు యాదగిరి జానకి, రాములు గౌడ్, కళాకారులు నరేష్, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షురాలు పద్మలీల, ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, మహేశ్వర్, బుచ్చిలింగం, సాకేత్ ప్రవీణ్, వెంకట రమణాచార్యులు, దత్తు కుమార్, రాఘవేంద్ర చారి అయ్యన్న రామ్మోహన్, భాస్కర్, కృష్ణమోహన్, శ్రీను, అనంత రాములు, నర్సింహులు, రాధాకృష్ణ, కాల్వ రామ్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## విజయ డైరీ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉంచాలి

- సంగారెడ్డిలో విజయ డైరీ ప్రారంభం
- కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 29 (జనం సాక్షి) :** విజయ డైరీ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పేర్కొన్నారు. శనివారం తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ వారి విజయ డైరీని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ గోపల్ సింగ్ తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. మహిళా శక్తి ఆధ్వర్యంలో విజయ డైరీ బైపాస్ రోడ్ లో గల జిల్లా మహిళా సమైఖ్య భవన సముదాయం లో విజయ డైరీ పార్లర్ ను విజయ డైరీ పార్లర్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయ డైరీ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా పట్టణంలోని అన్ని ప్రధాన కూడలిలో విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. విజయ ఉత్పత్తులు నాణ్యమైనవి అని ప్రజలు అందరు విజయ పాలు, పాల పదర్థాలను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలల్లో విజయ పార్లర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తద్వారా యువతకు ఉపాధి కల్పించే ఏర్పా ట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రదేశాలలో విజయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచే క్రమంలో హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాలకు వాహనాలు ఏర్పాటు చేసి విజయ పాలు మరియు పాల ఉత్పత్తులు సరఫరా చేస్తామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయవచ్చునని తెలిపారు. దీని ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విజయ పాలు లభ్యం అవుతున్నాయని, ప్రజలందరు విజయ తెలంగాణ ఉత్పత్తులనే వాడాలని కోరారు. జిల్లాలో విజయ పాల విక్రయాలు పెంచుకొనుటకు మరిన్ని విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేస్తామని, విజయ ఉత్పత్తులు అందరికి అందుబాటులో ఉంచుటకు చేర్యాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, జనరల్ మేనేజర్ మధుసూధన్ రావ్, విజయ డైరీ ఉద్యోగులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలి

- డిఎస్పీ లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మార్చి 29 (జనం సాక్షి) :** సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. విశ్వ వసునామ సంవత్సరం ఉగాది అమావాస్యను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని 9 వ వార్డు కర్రెమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహ కులు తీర్థ ప్రసాద వితరణ అందజేశారు. యువకులు పెద్ద ఎత్తున చేరుకొని అమ్మ వారికి పుష్పాభిషేకం, పంచా మృత అభిషేకం, కుంకుమా ర్చన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేప ట్టారు. అనంతరం ఆలయ నిర్వాహకులు డిఎస్పిని శాలువాతో ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో వార్డు యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



**వనపర్తి, మార్చి 29 (జనంసాక్షి) :** క్రీడల్లో విజయం కోసం పోటీపడడం తప్పనిసరని, అయినా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉద్బోధించారు. ప్రీమియర్ లీగ్ ను ఉగాది, రంజాన్ సందర్భంగా శనివారం పెద్ద మందడి మండలం, పామిరెడ్డిపల్లి గ్రామము ఎస్లో పీపీఎల్ 7 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్రీడల వల్ల స్నేహభావం,ఐక్యత పెరుగుతాయని అన్నారు. టోర్నమెంట్ కు మొదటి బహుమతి రూ.20,000లను సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ద్వితీయ బహుమతి రూ.10,000, తృతీయ బహుమతి రూ.5,000లను ఎమ్ .మన్నెపు రెడ్డి వితరణగా అందజేశారు. మాజీ మంత్రి వెంట పామిరెడ్డిపల్లి గ్రామానికి, చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ మన్నెపురెడ్డి,బీ. రవిచందర్ రావు ,సందడి గోవర్ధన్ రెడ్డి , లక్ష్మణ్ గౌడ్ ,బీ. నాగేందర్ రావు, మాజీ ఎంపీటీసీ వడ్డే వెంకటయ్య, కావలి వెంకటరాములు, మరియు గ్రామ పార్టీ కార్యకర్తలు , యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హయాంలోనే గ్రామాల అభివృద్ధి



**పెద్దేముల్, మార్చి 29 (జనం సాక్షి) :** తాండూర్ శాసనసభ్యులు భుయ్యాని మనోహర్ రెడ్డి హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని గోపాల్ పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు శనివారం గోపాల్ పూర్ గ్రామంలో 15 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తాండూర్ శాసన సభ్యులు బుయాని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలిపారు. శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే గోపాల్ పూర్ గ్రామం తో పాటు పెద్దేముల్ మండలానికి అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నారాని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వాని,ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెద్దేముల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని మహేష్ కుమార్. గ్రామ కమిటీ అధ్యక్షుడు బట్టల జైపాల్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మాదారం బాల్ రెడ్డి. రమేష్. బాల్ రాజ్ గౌడ్. బోయిని శివకుమార్. గోపాల్ రెడ్డి. మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి. బోయిని జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

- చేవెళ్ల ఏసిపి కిషన్



**చేవెళ్ల, మార్చి 29 (జనంసాక్షి) :** క్రీడలతో మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి, స్నేహసంబంధాలు మెరుగుపడుతాయని చేవెళ్ల ఏసిపి కిషన్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని దామరిగిద్దలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను శనివారం సీఐ భూపాల్ శ్రీధర్తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదపడుతాయన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చన్నారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. క్రీడాకారులతో పాటు గ్రామాల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయన్నారు. గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ సర్పంచులు మలిపెద్ది వెంకటేశంగుప్తా, రెడ్డిశెట్టి మధుసూధన్ గుప్తా, దావల్గారి గోపాల్ రెడ్డి, యండి జహంగీర్, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, యువనాయకులు డా.మల్దారి వైభవ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై అవగాహన అవసరం

- పౌర హక్కులకు ఎటువంటి భంగం కలిగించవద్దు
- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ



**చేవెళ్ల, మార్చి 29 (జనంసాక్షి) :** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. ప్రతి నెల గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎమ్మార్వో క్రిష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు పౌర హక్కుల గురించి అవగాహన కల్పించడం ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రోత్సహించడం, సమాజంలో వివక్షత అసమానతలను తొలగించడానికి కృషి, ప్రతి ఒక్కరు సమాజంలో సమానంగా ఉండడానికి వివక్షత లేకుండా జీవించడానికి హక్కుల దోహద పడతాయన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్ట పరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. ఒకరు ఇంకొరిపై వివక్ష చూపితే చట్టరీత్య నేరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ, గుండాల గ్రామ అధ్యక్షుడు కొండపురం మల్లేష్ మాదిగ, కందవాడ గ్రామ అధ్యక్షుడు గిరిగళ్ళ మహేందర్ మాదిగ పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆఫీసర్లకు ఉద్వాసన సరైన నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** రిటైర్డ్ ఆఫీసర్లకు ఉద్వాసన పలికిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర మైనారిటీల గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు యండి రీయాజ్ అలీ స్వాగతించారు. రాష్ట్ర స్థాయి కార్యాలయాలలోని అన్ని ప్రభుత్వ సంస్థలతో సహా సెక్రటేరియట్, హెూదాలో రిటైర్డ్ ఆఫీసర్లు/సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ రద్దు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ప్రభుత్వ శాఖలోని జిల్లా కార్యాలయాలలో వివిధ పదవులలో కన్సల్టెంట్/ అవుట్సోర్సింగ్గా పనిచేసిన రిటైర్డ్ ఆఫీసర్లందరినీ రద్దు చేయాలని టిఎమ్జిఓల రాష్ట్ర అధ్యక్షుడు యం డీ.రీయాజ్ అలీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆఫీసు యొక్క సున్నితమైన పనితీరు కోసం సాధారణ పోస్ట్తో ఎసెన్షియల్ ఫిల్ ఉంటే మాత్రం మినహాయింపు ఇవ్వాలని కోరారు.

## సీవీఆర్ కళాశాలలో కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణా తరగతులు



**ఇబ్రహీంపట్నం, మార్చి 29 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 8 మరియు 9వ తరగతి విద్యార్థులకు సివిఆర్ కళాశాలలో కంప్యూటర్ ప్రాథమిక అంశాలపై ఏర్పాటుచేసిన ఐదు రోజుల కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం శనివారంతో పూర్తయింది. ఐదు శనివారాలలో ఏర్పాటుచేసిన ఇట్టి శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం సివిఆర్ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా సివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చాలా ఉత్సాహంగా, విజయవంతంగా కంప్యూటర్ కు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానం నేర్చుకున్నందుకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సివిఆర్ కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధమైన సామాజిక స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఇలాంటి కార్యక్రమాలలో తమ పాఠశాలకు ప్రథమ ప్రాధాన్యాన్ని ఇవ్వవలసిందిగా కళాశాల యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి చేరువయ్యే అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివారెడ్డి, కంప్యూటర్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ వాణి వత్సల, అసోసియేట్ ప్రొఫెసర్ సాగర్, ఇతర ప్రొఫెసర్లు మరియు పాఠశాల ఉపాధ్యాయులు అరుణశ్రీ, వెంకటయ్య పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**మల్కాజిగిరి, మార్చి 29 (జనంసాక్షి) :** నేరెడ్మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ సాయి కృష్ణ ఎన్ క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి నీ కలిసి స్థానిక సమస్యలపై వినతపత్రం అందజేశారు. సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, కాలనీలో చాలా సంవత్సరాలుగా, డ్రైనేజ్ వ్యవస్థలుపూర్తిగా దెబ్బతిన్నాయని, సరైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ,వీలయినంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసి స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిహెచ్ఎంసి డిప్యూటీ ఇంజనీర్ మహేష్ కుమార్కు ఫోన్ చేసి వెంటనే కాలనీలను సందర్శించి అవసరమైన పనుల కొరకు ప్రతిపాదనలు పంపించాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మధు సూదన్ రెడ్డి,కాలనీ అధ్యక్షుడు మురళి, విజయ్ ప్రకాష్,అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్డు రవాణా అథారిటీ మెదక్ జిల్లా సభ్యులుగా మల్లారెడ్డి



**టేక్మాల్, మార్చి 29 (జనం సాక్షి) :** టేక్మాల్ మండల పరిధిలోని కోరంపల్లి గ్రామానికి చెందిన సందూరి మల్లారెడ్డి రాష్ట్ర రోడ్డు రవాణా అథారిటీ మెదక్ జిల్లా సభ్యులుగా నియమితులయ్యారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియామక పత్రాన్ని అందజేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర రోడ్డు రవాణా అథారిటీ మెదక్ జిల్లా సభ్యులుగా నియమించినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ,రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, నాయకులు సుబేదార్ మానికిషన్, జోగిపేటమార్కెట్ కమిటీ సభ్యులు ఎల్లంపల్లి సత్యనారాయణ, సుధాకర్,విష్ణువర్ధన్ రెడ్డి, ఎల్లంపల్లి రాజు గౌడ్, ఆకులపల్లి పాపయ్య, చంద్రమోహన్ రెడ్డి, భక్తుల కిషోర్, మజార్, అంజయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో విద్యార్థిని ప్రతిభ

- జనరల్ నాలెడ్జ్ రైటింగ్ విభాగంలో రెండవ స్థానం
- అభినందించిన ఉపాధ్యాయులు




**కంగ్టి, మార్చి 29 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామానికి చెందిన విద్యార్థిని వాసవి జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకుంది. పిట్లం బ్లూ బెల్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. ఒడిశా భువనేశ్వర్లో జరిగిన జూనియర్ రెడ్ క్రాస్ (జేఆర్సి) పోటీల్లో జనరల్ నాలెడ్జ్ రైటింగ్ విభాగంలో జాతీయ స్థాయిలో రెండవ స్థానం సాధించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి కుటుంబం సభ్యులు ఉపాధ్యాయులు అభినందించారు. కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఈ విజయంలో కీలక పాత్ర పోషించినట్లు విద్యార్థిని వాసవి తెలిపారు. వాసవి భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయిలో రాణించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, మార్చి 29 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికీ దక్కదని, అలాంటి అవకాశాన్ని పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా రెవెన్యూ విభాగంలో ప్రస్తుతం ఐ సెక్షన్ సూపరిండెంట్గా విధులు నిర్వహిస్తున్న నాయబ్ తహసిల్దార్ బక్షి శ్రీకాంత రావు ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులకి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సహా శ్రీకాంతరావు కుటుంబ సభ్యులు,సన్నిహితులు, సహోద్యోగులు హాజరయ్యారు. ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీకాంత్ రావుని కలెక్టర్, అదనపు కలెక్టర్ల తోపాటు, సన్నిహితులు, సహోద్యోగులు శాలువాలతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, ఆ అవకాశం దక్కిన వారు దాన్ని సద్వినియోగం చేసుకొని సేవ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీకాంత రావు తన




ఉద్యోగాన్ని క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించారన్నారు. శ్రీకాంత రావు నుండి వచ్చే ఫైల్ ఏదైనా తెలుగు భాషలో చాలా స్పష్టంగా ఉంటుందని, చాలా మంచి నైపుణ్యత, అనుభవం కలిగిన ఉద్యోగి అని కొనియాడారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇవ్వడానికి వచ్చే బాధితులతోనూ ఆయన ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. పెండింగ్ ఫిర్యాదుల స్టేటస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉంటారని చెప్పారు. ఇప్పుడు ఆయన ఉద్యోగ విరమణ పొందుతున్నారని చెప్పడం బాధగానే ఉందని అన్నారు. శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ తర్వాత తన తదుపరి జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ శ్రీకాంత రావు చాలా మృదుస్వభావి అని, పనిని ఎంతో పద్ధతిగా చేస్తారని చెప్పారు. ఆయనకు అన్ని విషయాలపైన అవగాహన ఉందని అన్నారు. ప్రజావాణి అర్జీలను పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య మాట్లాడుతూ శ్రీకాంత రావు సమయపాలన కలిగిన వ్యక్తి అని, ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. వీరితోపాటు కార్యక్రమానికి విచ్చేసిన వారంతా శ్రీకాంత్ రావు విధుల్లో భాగంగా చేసిన ప్రజాసేవ గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రావు సన్నిహితులు, పాత్రికేయులు, సహోద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాలు-2025లో పాల్గొన్న ఉప్పల




**మెదక్, మార్చి 29 (జనంసాక్షి) :** రవీంద్ర భారతిలో శ్రీ సాయి అలేఖ్య సంస్థ వ్యవస్థాపకులు ఉపద్రష్ట అరుణ అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పురస్కారాలు ఉగాది బాల మరియు గురు వందన పురస్కారాలు కార్యక్రమంలో పాల్గొని పురస్కార గ్రహీతలను సత్కరించిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని విద్యార్థుల్లో వున్న ప్రతిభను గుర్తించి వారికి పురస్కారాలు అందజేయడం సంతోషకరం అని ఆయన అన్నారు. అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ ఉగాది అందరి జీవితాల్లో సంతోషం నింపాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు, నృత్య కళాకారులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు గురుకులంలో విద్యార్థిని నిఖిల్ మృతి

- ప్రిన్సిపాల్పై చర్యలు తీసుకోవాలంటున్న కుటుంబసభ్యులు



**సిర్గాపూర్, మార్చి 29 (జనం సాక్షి) :** సిర్గాపూర్ మండలం నల్లవాగు గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శంకరంపేట్(ఆ) మండలం చిలపల్లి గ్రామానికి చెందిన దార నిఖిల్ మృతి చెందారు. మృతికి ప్రిన్సిపాల్ కారణం అంటూ ఆధారం చేపట్టారు. విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల సిబ్బంది, ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు దార సుధాకర్ (వికలాంగులు) బంధువులు పాఠశాల బయట ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని, విద్యార్థికి గత కొద్ది రోజులుగా జ్వరం వస్తున్నా పాఠశాల సిబ్బంది, ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థి మృతి చెందినట్లు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తల్లిదండ్రులు తీసుకెళ్లారు. మాజీ ఎమ్మెల్యే విద్యార్థి మృతి చెందిన సంఘటన విషయమై చీఫ్ సూపరింటెండెంట్ తో ఫోన్లో మాట్లాడి మృతికి కారణమైన ప్రిన్సిపాల్, సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ విద్యార్థి కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం, రూ. 10 లక్షలు ఆర్థిక సాయం ఇప్పించి వారిని ఆదుకోవాలని కోరారు. విద్యార్థిని అంత్యక్రియలకు ప్రభుత్వం నుండి రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు సీఐ శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మార్వో ఉమాశంకర్,ఎస్సైలు వెంకట్ రెడ్డి, సాయిలు,మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్,రామ్ సింగ్,మాజీ సర్పంచ్లు గోపాల్ రెడ్డి, రవీందర్ నాయక్, విజయ్, సల్మాన్,ఎంబీఆర్ యువసేన తాలూకా అధ్యక్షులు కిరణ్ రావు పాటిల్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రమేష్, యువత అధ్యక్షులు నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ



**వనపర్తి బ్యూరో, మార్చి 29 (జనంసాక్షి) :** ఎచ్ఏఎమ్ పథకం ద్వారా అత్యవసర నిర్వహణ నిధులు రూ.11.44 కోట్ల ను వనపర్తి నియోజకవర్గ గ్రామీణ రహదారుల నిర్మాణం కోసం, ప్రభుత్వం మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ సభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా ,రోడ్లు భవనాల శాఖ మంత్రి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రోడ్ల అత్యవసర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఎచ్ ఏ ఎమ్ పథకం నుంచి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా రూ. 11.44 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఖిల్లా ఘణపురం నుంచి మహ్మద్దాస్సేన్ పల్లి గ్రామానికి రహదారి నిర్వహణ నిమిత్తం రూ 1కోటి, పెద్దమందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారి నుంచి వయా గట్లఖానాపురం సోలీపురం వరకు రూ. 2.51 కోట్లు,గోపాల్పేట మండలం పి డబ్ల్యు డి రోడ్డు నుంచి,జడ్పి రోడ్డు వరకు వయా పొలికెపహాడ్ రూ.1.51 కోట్లు,చిట్యాల గ్రామం నుంచి చిట్యాల తండా వరకు 92 లక్షలు, రేవల్లి మండలం నాగపూర్ లూప్ రోడ్ నుంచి నాగపూర్ వరకు రూ 1.50 కోట్లు,ఖిల్లా గణపురం ఎక్స్ రోడ్డు నుంచి వయా సోలీపూర్,ఉప్పరపల్లి, సురాయపల్లి, జగ్గయ్యపల్లి, సుంకరయ్య పల్లి, కందూరు వరకు రూ 1.50 కోట్లు,ఖిల్లా ఘనపురం మండలం సూరాయపల్లి బ్రాంచ్ రోడ్ నుంచి సూరాయపల్లి గ్రామం వరకు రూ. 80 లక్షలు, వనపర్తి నుంచి పెబ్బేరు రోడ్డుకు రూ. 70 లక్షలు,వనపర్తి నుంచి వయా చిట్యాల బుద్ధారం రోడ్డు వరకు రూ. 30 లక్షలు,గోపాల్పేట నాగర్కర్నూల్ వయా పోలికేపహాడ్ రోడ్డుకు రూ. 70 లక్షలు, మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి వెంటనే పనులు ప్రారంభమవుతాయని,ఆయా గ్రామాల మధ్యన ఈ రహదారుల మరమత్తుతో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని వివరించారు.

## గంగారం ఆరోగ్య ఉపకేంద్రంను జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు పరిశీలన

- నాణ్యమైన వైద్య సేవలు అందించుటకు ప్రత్యేక కృషి
- జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె రవికుమార్ నాయక్..



**బిజినేపల్లి, మార్చి 29 (జనం సాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్య ద్వారా అందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ ఆరోగ్య సేవలు నాణ్యంగా ఉంటూ ప్రజలకు మెరుగ్గా అందించాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే రవికుమార్ నాయక్ అన్నారు. బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న గంగారం ఆరోగ్య ఉపకేంద్రంలో శనివారం నాడు జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపుకు ప్రత్యేకంగా వర్చువల్ పరిశీలన జాతీయ అధికారులు నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం ఢిల్లీ అధికారులు డాక్టర్ సంజయ్ మిశ్రా,డాక్టర్ సుందరం అంతర్జాలాం ద్వారా ప్రత్యేకంగా వర్చువల్ పద్ధతిలో పరిశీలించారు. ఆస్పత్రిలో అందిస్తున్న సేవలు,సిబ్బంది పనితీరు,రోగులకు అందిస్తున్న ఆరోగ్య సేవలు వివరాలు, రోగులకు కల్పిస్తున్న వసతులు, చికిత్సలు,రోగులు పొందుతున్న వైద్య సహాయం,ఆస్పత్రిలో నిర్వహిస్తున్న నివేదికలు తయారు చేస్తున్న పద్ధతి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వర్చువల్ విధానంలో ప్రత్యేకంగా వివరించారు. జిల్లాలో పూర్తిగా వెనుకబడ్డ గ్రామీణ మరియు గిరిజన ప్రాంతంగా గుర్తింపు పొందిన గంగారంలో అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న మరియు మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ బి.తేజస్విని ఇతర ఆరోగ్య సిబ్బంది ప్రత్యేకంగా పరిచయం విధానంలో పాల్గొని వారికి అడిగిన నివేదికలు అందించారు. నాణ్యత ప్రమాణాల పరిశీలన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్వాలిటీ అషూరెన్స్ మేనేజర్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ జాతీయ అధికారులతో సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న, డాక్టర్ తేజస్విని డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్,డాక్టర్ సంతోష్ కుమార్,పర్యవేక్షకులు బాలమని ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి, నగేష్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు బోజ్జమ్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి, జ్యోతి, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలకు అన్ని సదుపాయాలు కల్పించాలి



- కంది సెంట్రల్ జైలును జిల్లా జడ్జీ తనిఖీ
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 29 (జనం సాక్షి) :** సెంట్రల్ జైలు లో ఖైదీలకు అన్ని వసతులు కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలు ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆధ్వర్యంలో సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది. తనిఖీలో జిల్లా జడ్జీ జి.భవాని చంద్ర ముఖ్య అతిథి గా పాల్గొని సెంట్రల్ జైలు లో ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, బాత్రూంలు, జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కు తెలిపారు. ఖైదీలతో సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. ఈ సందర్భంగా ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్, జైలు సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ శ్రీవిశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు



**నాగర్కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 29 (జనంసాక్షి) :** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... ఆదివారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగను ప్రజలు ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉగాది పండగతోనే అన్ని పండగలు ప్రారంభమవుతాయని కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. తెలుగు ప్రజలకు ఉగాది పండగా ఎంతో ప్రాముఖ్యమని ఈ పండగ అంటేనే షడ్రుచుల సమ్మేళనమని... తీపి, చేదు, వగరు, పులుపు కలిపిన సమ్మేళనమే ఉగాది పచ్చడి అని దీనిలో మన జీవిత భావాలను తేలిపే అనేక అంశాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. తెలుగు ప్రజలకు కొత్త పండగ ప్రారంభం ఉగాది నుంచే ఉంటుందని... ఇదే క్రమంలో షడ్రుచుల సమ్మేళనం అంటే తీపి, చేదు, పులుపు, లాగా జీవితం ఉంటుందని వీటన్నింటినీ బాధ్యతతో తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ , ఆకాంక్షించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరికీ శుభం, మంచి జరిగి,ప్రతి ఒక్కరు భోగభాగ్యాలతో ఆనందంగా, సంతోషంగా ఉండాలని నూతన సంవత్సరం అందరికీ శుభవార్తలు, విజయాలను తీసుకురావాలని కోరుతూ...ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా అందరికీ శుభం జరగాలని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఉగాదిని ఉత్సాహంగా జరుపుకోవాలి

- ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 29 (జనం సాక్షి) :** ఉగాది పండుగను జిల్లా ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ విష్వవసు నామా సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లా డుతూ నారాయణపేట జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విశ్వా వాసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. తీపి, చేదు, కష్ట, సుఖాలు తెలిసిం దే జీవితం అని, ఆ జీవితంలో ఆనందోత్సాహాలు పూయిం చెందుకు ఉగాది వచ్చింద న్నారు. కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో సంతోషం గా ఉగాది పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలతో సిరిసంపదలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎస్పీ కోరారు. ప్రజలంతా సంతోషంగా తమ పండుగల ను జరుపుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు
- ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు చర్యలు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 29 (జనం సాక్షి) :** ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, పాల్గొని జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరును సమీక్షించారు. సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన, దళిత వర్గాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కేసుల పరిశీలన, కులవృత్తుల అభివృద్ధి, ఆర్థిక సహాయ పథకాల పురోగతి, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన , దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు . సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు. స్టైఫండ్, ఉపకార వేతనాల పంపిణీ, అమలులో సాంకేతిక సమస్యలు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన భూముల రక్షణ అక్రమ ఆక్రమణలను అరికట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యతపై సమీక్ష, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల ఆరోగ్య సంరక్షణ, తనికీలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు. బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, విచారణలో పారదర్శకతతో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరెడ్డి , జిల్లా సాంఘికసంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , ఆర్డీఓలు ,డీస్పీలు , జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులంతా

## జవాబుదారితనంతో పనిచేయాలి

**మంథని, (జనంసాక్షి) :**

చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. కమాన్ పూర్, రామగిరి మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం, మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డిఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని,

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**
**ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థల ఎంపిక**
**ఉగాది నుండి రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా**
**అభివృద్ధి, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కుమార్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, కమాన్ పూర్ తాసిల్దార్ వాసంతి, ఆయా మండలాల తాసిల్దారులు, పంచాయతీరాజ్ ఎస్ ఈ చక్రవర్తి, పెద్దపల్లి ఈఈ గిరీష్ బాబు, మంథని డిఈ నవీన్ కుమార్, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసి కాంట్రాక్టు కార్మికులపై ఉక్కుపాదం

**పెద్దపల్లి (జనంసాక్షి) :**

జిల్లా రామగుండం ఎన్టిపిసి పవర్ ప్లాంట్ దేశంలోనే అత్యంత ప్రధాన స్థానం సంపాదించుకొని ఉన్నది. ఈ ప్లాంట్ కు అన్ని రకాల వనరులు అందుబాటులో ఉండడం వలన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్పత్తిలో అగ్రగ్రామిగా నిలిచినది. ఈ ప్లాంట్ లో పనిచేసే కాంట్రాక్టుకార్మికులు రెండు తెలుగు రాష్ట్రాల వాళ్లే కాకుండా ఇతర రాష్ట్రాలకు సంబంధించిన కార్మికులు ఇక్కడ అధిక సంఖ్యలో ఉన్నారు. గతంలో ఈ ప్లాంట్లో పనిచేసిన కాంట్రాక్టు కార్మికుల యొక్క సమస్యల పైన మేనేజ్మెంట్ సానుకూలంగా స్పందించి అగ్రిమెంటును అమలు చేసే విధానంలో ముందు వరుసలో ఉండి కాంట్రాక్టుకార్మికులకు నష్టం లేకుండా ఉన్నత అధికారులు కూడా చొరవ చూపే వాళ్ళు, దాదాపు 2015 నుంచి -2025 వరకు ఈ మధ్యకాలంలో కార్మికుల యొక్క అగ్రిమెంట్ విషయంలో మేనేజ్మెంట్ మొండి చేయి చూపుతూ సకాలంలో సమస్యలు పరిష్కరించకుండా కాంట్రాక్టుకార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ అధిక పని భారం పెంచుతూ కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూనే ఉన్నది. దీనికి తోడుగా గత పది సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన సవరణ చేయకుండా కాంట్రాక్టు కార్మికుల పైన ఉక్కు పాదం మోపుతున్నారు. దినికి తోడుగా మేనేజ్మెంట్ అలాగే కాంట్రాక్టర్లు ఒకే దఫాగా కార్మికుల పైన అనేక కొత్త రకమైనటువంటి చట్టాలను సృష్టిస్తూ కార్మికులను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కార్మిక పక్షాన పోరాడవలసిన కార్మిక సంఘాలు మేనేజ్మెంట్కు కాంట్రాక్టర్లకు అనుకూలంగా మారుతూ వాళ్ళ అవసరాల నిమిత్తము కార్మికులను అడ్డుపెట్టుకొని కార్మికుల హక్కులను కాలరాస్తున్నరు తప్ప ఇక్కడ కార్మికులకు న్యాయం జరగడం లేదు కార్మిక సంఘాలు ఒక లైసెన్సు రిజిస్ట్రేషన్ ను అడ్డుపెట్టుకొని వాళ్ల అవసరాల కోసం కార్మికులనువాడుకు ంటున్నారు తప్ప పూర్తి స్థాయిలో కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయడం లేదు. అందుకు ఉదాహరణ గతంలో సీనియర్ కార్మికులు, కార్మిక సంఘాలు అందరూ కలిసి ఎన్టిపిసి యజమాన్యంతో కార్మికుల కుటుంబాలకు సరైన న్యాయం జరగటం లేదు అని భవిష్యత్తును ఆలోచన పెట్టుకుని కార్మికుడు ఉద్యోగం నుండి దిగిపోయిన కానీ లేదా యాక్సిడెంట్ లో చనిపోయిన కార్మికుడు గానీ వాళ్ల కుటుంబాలకు అండగా నిలువాలని ఆలోచనతో డెత్ రిలీఫ్ ఫండ్ అని ఒక యూనిట్ను నెలకొల్పి అందులో కార్మికులందరినీ భాగస్వాములుగా చేసి దాదాపు 2500 మంది కార్మికులు సభ్యులుగా ఉండే విధంగా ప్రతి నెల ఒక్కొక్క కార్మికుడు వంద రూపాయలు చెల్లించే విధంగా కార్మికులందరిలో చైతన్యం తీసుకువచ్చి దాదాపు పది సంవత్సరాల వరకు ఈ యొక్క డెత్ పండును డెవలప్మెంట్ చేసుకుంటూ అందరూ కార్మికులు సంఘాలు ముందుకు నడిచినారు. కొందరి కార్మికులు, కార్మిక సంఘాల్లో వచ్చిన దుర్మార్గపు ఆలోచన వలన వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం కార్మికులలో గందరగోళం సృష్టించడం జరిగినది ఎంతోమంది కార్మికులకు చనిపోయిన కుటుంబాలకు, ఉద్యోగం నుండి పదవి విరమణ పొందిన కార్మికుల సోదరులకు ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయల చొప్పున చెల్లించినటువంటి ఒక చరిత్ర ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికులకే దక్కుతున్నది కొన్ని సంఘాల్లో వచ్చిన దుర్బుద్ధితో దాదాపు మూడు సంవత్సరాల క్రితం ఒక సంఘం ప్రధాన పాత్ర పోషిస్తూడెత్ పండు కార్మికులు కట్టకుండా అడ్డుకోవడం జరిగినది ఇదిఆగిపోయినప్పుడు డెత్ పండు ఇన్చార్జి గా ఉన్న వ్యక్తుల వద్ద దాదాపు ఎన్టిపిసీ కార్మికులకు సంబంధించిన 35 లక్షల రూపాయలు ఉన్నట్టు వాళ్లు ఎన్నో సందర్భంలో గేటు మీటింగ్లో చెప్పడం జరిగినది ఇప్పుడు అదే వ్యక్తులు 15 లక్షల రూపాయలే ఉన్నాయి అవి బ్యాంకులో ఉన్నట్టు చెప్పుకోవడం జరుగుతున్నది . ఎన్నో ఇబ్బందులకు గురి అవుతూ ఎన్నో బాధలను అనుభవిస్తున్న కార్మికులకు ఆ పదిహేను లక్షల రూపాయలు అయినా బ్యాంకు నుండి తీసుకువచ్చి ఒక్కొక్క చనిపోయిన కార్మికునికి వాళ్ల కుటుంబాలకు అందజేయవ లసిందిగా కార్మికులందరూ ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన దాన్ని పెడచెవిన పెట్టుకుని దానికి సంబంధించిన నలుగురు వ్యక్తులు దాటవేసే ధోరణితో కార్మికులను అయోమ యస్థితిలకు నెట్టివేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు ఎన్ని రోజులకైనా అందుకు సంబంధించిన ఆ నలుగురు వ్యక్తులు కార్మికులకు రావలసిన డబ్బులు మీరు వడ్డీతో యుక్తంగా చెల్లించవలసిన పరిస్థితులు ఏర్పడుతాయని కార్మికులు తెలియ చేస్తున్నారు. ఈ విధముగా కార్మికుల్లో ఉన్న ఐక్యతను దెబ్బతీయడానికే ప్రధానంగా కొన్ని సంఘాల్లో ఉన్న నాయకులు ప్రధాన పాత్ర పోషించి ఇప్పుడు ఏమి తెలియని విధముగా నాటకాలు ఆడుతున్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ నిరుద్యోగ కుంభకోణం మాదిరిగానే ఎన్టిపిసి లో కూడా ఒక్కొక్క కార్మికుని వద్ద నుండి మూడున్నర లక్షల నుండి 5 లక్షల వరకు డబ్బులు తీసుకుని ఉద్యోగాలు పెట్టించిన దాంట్లో ఈ ఎన్టిపిసి ప్రాంతంలో పనిచేస్తున్న అన్ని సంఘాలు ప్రధాన భూమిక పోషించినారు. కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయడం వల్ల వచ్చే లాభాలు నష్టాలను బేరం చేసుకుని ఒక కార్మికును పెట్టడం వల్ల దాదాపు మూడున్నర నుంచి ఐదు లక్షల రూపాయలు వస్తున్నాయి అన్న దురుద్దేశంతో కార్మికుల హక్కులను పక్కనపెట్టి వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం సంఘాన్ని అడ్డం పెట్టుకొని ఇటు మేనేజ్మెంట్ దగ్గర అటు కాంట్రాక్టు దగ్గర రాజకీయ నాయకుల దగ్గర పదరాన్ని పాటుపడుతున్నారు. ఈ ప్రాంత ట్రేడ్ యూనియన్ నాయకులు రోజురోజుకు కార్మికుల మధ్య పట్టు కోల్పోతున్న ఈ సంఘాలు అడపాదడపా కొన్ని గేట్ మీటింగ్లు పెట్టి ఊదరగొట్టే ఉపన్యాసాలతో కార్మికులను ఆకర్షించుకునే ప్రయత్నాలు ఎన్ని చేసినా అవి విఫలమవుతున్నాయి ఈ మధ్యకాలంలో ఎన్టిపిసి లోనే కాంట్రాక్టు కార్మికుల వయోపరిమితి 60 సంవత్సరాలకు తొలగించుటనే ప్రచారము ఎక్కువగా కొనసాగుతున్నది కార్మికుల యొక్క మనోభావాలను అర్థం చేసుకొని మేనేజ్మెంట్తో మాట్లాడి 60 సంవత్సరాల అన్నది తొలగించి 65 సంవత్సరాల వరకు ప్రతి కార్మికుడు పనిలో కొనసాగించే విధంగా మేనేజ్మెంట్ తో చర్చలు జరుపుతున్న ఒక సంఘాన్ని తప్పు పట్టుకుంటూ ఆధిపత్య పోరులో జేఏసీ పేరుతో ఎన్నో కుట్రలు కుతంత్రాలతో కార్మికుల విచ్ఛిన్నానికి కుట్రపూరితమైన ఆలోచనలతో కార్మికుల మధ్యకు వచ్చి మీటింగ్ పెడుతున్నారు. కానీ వాళ్లకు తెలియదు కార్మికులు వాళ్ళ మాటలను ఎవరు నమ్మడం లేదు ఇప్పటికైనా ఎన్టిపిసి ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికులకు నాయకత్వం వహిస్తున్న సంఘాలు కార్మికుల ఆలోచన విధానానికి తోడు గా పనులు చేయకపోతే చివరికి మీరు ఆఫీసులకే పరిమితమయ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయి మేనేజ్మెంట్ కూడా ఎన్నో రోజుల నుంచి పెండింగ్ లో ఉన్నటువంటి ఒక సమస్యలు పరిష్కరించకుండ నానవేసే ధోరణి తో ముందుకు సాగడము భవిష్యత్తులో ఎదురుదెబ్బలో తినవలసిన పరిస్థితులు ఎదురవుతాయి ఇప్పటికైనా మేనేజ్మెంట్ పునర్ ఆలోచించి కార్మిక సంఘాలను పిలిపి చేసి 60 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వరకు చేసుకొనే విధంగా మిగతా సమస్యలు పరిష్కరించిన తో భవిష్యత్తులో ఎన్టిపిసికి ఎలాంటి కష్టాలు వచ్చినా కార్మికుల ందరూ ముందుండి పరిష్కరించుకోవడానికి సిద్ధమవుతారు లేని పక్షాన మేనేజ్మెంట్ ఒంటరి పోరాటం చేయవలసిన పరిస్థితులు ఏర్పడక తప్పదని కార్మికులు తెలియజేస్తున్నారు



**అగ్రిమెంట్ విషయంలో మేనేజ్మెంట్ వైఖరిపై కార్మికుల ఆగ్రహం**
**పోరాటాలకు సిద్ధం అవుతున్న కార్మికులు**

# హామీలను అమలు చేయకుంటే ప్రజా ఉద్యమం తప్పదు

## సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రెస్‌మీట్

**హైదరాబాద్ (జనంసాక్షి)**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజా ఉద్యమం తప్పదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆరు గ్యారంటీల అమలుపై స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతితో కలిసి జాన్‌వెస్లీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కేటాయింపులపై సమగ్ర చర్చ జరగకుండానే సమావేశాలు ముగిశాయన్నారు. ఆరు గ్యారంటీలను ఎలా అమలు చేస్తారో, నిధులను ఎలా కేటాయిస్తారో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించలేదని వివరించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలను కుదించారనీ, జీరో అవర్‌లోనూ ప్రజా సమస్యలు ఎక్కువగా ప్రస్తావనకు రాలేదన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామంటూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినా, బడ్జెట్‌లో 7.57 శాతం నిధులను మాత్రమే విద్యకు కేటాయించిందని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వ చర్యలున్నాయని చెప్పారు. విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలకు వెళ్లేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నదని అన్నారు. తక్కువ బడ్జెట్ కేటాయించి సరైన మౌలిక వసతులను కల్పించకుంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరబోరనీ, తద్వారా అవి మూతపడే పరిస్థితికి దారితీస్తుందని వివరించారు. మహిళలకు రూ.2,500 ఎప్పుడిస్తారు? మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అవి ఎప్పుడిస్తారు, ఎలా ఇస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్నారనీ, దాని అమలు గురించి ప్రస్తావన లేదని చెప్పారు. దళితులు, గిరిజనులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయిస్తామంటూ కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించారని అన్నారు. కానీ బడ్జెట్‌లో రూ.11,400 కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. ఉద్యోగాల కల్పన గురించి ప్రకటించలేదన్నారు. నిరుద్యోగ భృతి గురించి అసెంబ్లీలో చర్చ జరగలేదని చెప్పారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలు 30 లక్షల మంది ఉన్నారని వివరించారు. కానీ 4.50 లక్షల మంది ఇండ్లు నిర్మిస్తామంటూ ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని అన్నారు. గతేడాది కూడా ఇదే విషయాన్ని చెప్పిందనీ, కానీ అమలుకు నోచుకోలేదని చెప్పారు. ప్రజా సమస్యలను, వారికి ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. ఇదే వైఖరి కొనసాగితే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, ఆరు గ్యారంటీల కోసం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సీట్ల నిష్పత్తి ప్రకారం పునర్విభజన జరగాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయడాన్ని ఆహ్వానిస్తున్నామని జాన్‌వెస్లీ చెప్పారు. దాని అమలు కోసం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని సూచించారు.

ఏప్రిల్ 11న పూలే, 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మనువాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందిస్తామని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ గడువు ఈనెల 31తో ముగియనుందనీ, గడువును మరో రెండు నెలలపాటు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.




# బస్సు ఢీకొని మహిళ మృతి

**పరకాల, మార్చి 29 (జనం సాక్షి):**



బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన పరకాల నియోజకవర్గం దామెర మండలం లో చోటు చేసుకున్నది. శుక్రవారం సాయంత్రం రేగొండ మండలం కనిపర్తి గ్రామానికి చెందిన జయలక్ష్మి 55. దామెర మండలంలోని పసరుగొండ గ్రామానికి బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో పసరుగొండ క్రాస్ వద్ద బస్సు కోసం వేచి ఉండగా హనుమకొండ నుండి పరకాల వైపు వెళ్తున్న టి ఎస్ ఆర్ టి సి బస్ డ్రైవర్ ముక్కెర కుమారస్వామి నిర్లక్ష్యంతో అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో మహిళా కాలు విరిగి గాయాలు కావడంతో అక్కడి ప్రయాణికులు 108 కి కాల్ చేసి ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మరణించగా మృతురాలు కుమారుడు నేరెళ్ల శంకర్ ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :**



రాష్ట్ర ప్రజానీకం, ఉమ్మడి వరంగల్ వాసులకు తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని సురేఖ పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థం గా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు.

# వ్యవసాయంలో

## ఆటోమేషన్ కనెక్టెడ్ సొల్యూషన్స్

**ఖైరతాబాద్, మార్చి 29 (జనం సాక్షి)**

భారతదేశంలో ఎలక్ట్రికల్, ఆటోమేషన్ పరిశ్రమలో అగ్రగామి సంస్థ అయిన లారిట్జ్ నడ్సెన్ ఎలక్ట్రికల్ అండ్ ఆటోమేషన్(గతంలో ఎల్అండ్‌టీ స్విచ్‌గేర్) వ్యవసాయంలో ఆటోమేషన్‌ను ప్రోత్సహించేందు కు కనెక్టెడ్ సొల్యూషన్స్‌ను ఆవిష్కరించిందని ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లా డుతూ వ్యవసాయంలో తోడ్పాటు అందించేందు కు ఈ అధునాతన సొల్యూషన్స్‌ను ఆవిష్కరించా మన్నారు.. రైతులు వనరులను సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు, ఉత్పాదకతను, దిగుబడు లను పెంచుకునేందుకు ఈ వినూత్న ఉత్పత్తులు, సొల్యూషన్స్ తోడ్పడతాయన్నారు. వ్యవసాయ ఉత్పాదకతను 20 శాతం పెంచే, నీటి వినియోగా న్ని 30శాతం తగ్గించే ఐవోటీ ఆధారిత ప్రోడక్ట్‌ల పోర్ట్‌ఫోలియో ప్రదర్శన అన్నారు. వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా 25వేల పైగా రైతులకు స్మార్ట్, సమర్థవంతమైన సొల్యూ షన్స్‌ను అందించే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇది వ్యవసాయాన్ని రిమోట్‌గా పర్యవేక్షించేందుకు, నిర్వహించుకునేందుకు అధునాతన స్మార్ట్‌కామ్ ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం ఆవిష్కరణ అన్నా రు. ప్రతి చుక్కకు మరింత పంట నినాదం, ఇతరత్రా పర్యావరణహిత ఆవిష్కరణలపై దృష్టి పెడు తూ సుస్థిర సాగు విధానాలకు తోడ్పాటు అంది స్తుందన్నారు. ఈ ఆటోమేటెడ్ వ్యవస్థ యుజర్లకు అనుకూలమైన డ్యాష్‌బోర్డులు లేదా మొబైల్ యా ప్‌ల ద్వారా వారు తమ పంటభూములను రిమోట్ గా పర్యవేక్షించుకునేందుకు, నిరాటంకమైన సాగు కు ఇది ఉపయోగ పడుతుందన్నారు. అలాగే, నీరు వ్యర్థం కావడాన్ని తగ్గించి, దిగుబడులను పెంచేం దుకు ఈ టెక్నాలజీ సహాయకరంగా ఉంటుందన్నా రు. భారత్‌లో వ్యవసాయ రంగ భవిష్యత్తుకు తో డ్పాటు అందించేందుకు లారిట్జ్ నడ్సెన్ కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ భారతదేశానికి టెక్నాలజీ ప్రయోజనాలను అందుబాటులోకి తేవడం ద్వారా 'వికసిత భారత్' లక్ష్య సాకారానికి అనుగుణంగా రైతులకు మెరుగైన భవిష్యత్తును అందించడంలో తోడ్పడవచ్చన్నారు. సాధారణంగా సాగు టైమింగ్ విషయంలో రైతులు సవాళ్లు ఎదుర్కొంటూ ఉంటా రు. మా ఆటోమేషన్ సొల్యూషన్స్ ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించగలవని వరన్నారు.

# బిసి అభ్యర్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ ఉచిత శిక్షణ

**రఘునాథపాలెం (జనంసాక్షి)**

హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ద్వారా బిసి అభ్యర్థులకు బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లో ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తరువాత ప్రైవేటు బ్యాంకుల్లో ప్లేస్మెంట్ కల్పించడం జరుగుతుందని, డిగ్రీ పూర్తి చేసి 26 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు వున్న బిసి అభ్యర్థులు ఏప్రిల్ 8లోగా ఆన్ లైన్ లో www.tgbc-studycircle.cgg.gov.inనందు తమ దరఖాస్తును సమర్పించాలని, పై శిక్షణ కార్యక్రమానికి బీసీ అభ్యర్థులకు ఏప్రిల్ 12న ఆన్ లైన్ ట్రైనింగ్ టెస్ట్ ను ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తారని, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా (30) మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారని, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతంలో 2 లక్షలు లోపు ఉండాలని, మరిన్ని వివరాలకు 040-29303130 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డా.బంగారి రజనీ ప్రియదర్శినికి అత్యుత్తమ వైద్య సేవా పురస్కారం




**కరీంనగర్ బ్యూరో, మార్చి 29(జనంసాక్షి) :**

ఇన్ఫర్టిలిటీ వైద్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను రాధే గ్రూప్ వారి డాక్టర్స్ ఎక్సెలెన్స్ అవార్డ్ 2025 ను హైదరాబాద్ గచ్చిబౌలి లోనీ టి హబ్ లో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ... ఈ అవార్డు రావడం చాల సంతోషంగా ఉందని, నేడు సమాజంలో పిల్లలు పుట్టకపోవడం అనేది అతి ముఖ్యమైన సమస్యగా మారిందని, ప్రతి సంవత్సరం పది మంది దంపతులకు రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా ఉచిత ఇన్ఫెర్టిలిటీ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఇలాంటి అవార్డ్స్ అందుకోవడం ద్వారా తన బాధ్యత ఇంకా పెరిగిందని రాబోయే రోజుల్లో తెలంగాణా వైద్య సమాజానికి ఉపయోగపడే విధంగా చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. ఈ అవార్డు సాధించిన సందర్భ ంగా ఐ ఎం ఎ కరీంనగర్ శాఖ అధ్యక్షుడు డా. ఎనమల్ల నరేష్ కుమార్, కార్యదర్శి నవీన్ కుమార్, కోశాధికారి విజయ్ కుమార్, తెలంగాణా మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.రాజ్ కుమార్, రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రో.డా బంగారి స్వామి శుభాకాంక్షలు తెలిపారు.



# అమలుగాని హామీలతో కాంగ్రెస్ కాలం వెల్లదీత

- పీఎం నరేంద్ర మోడీతో మాట్లాడి సమస్యల అమలుకు కృషి
- ఎన్సీపీ జాతీయ యువజన అధ్యక్షులు ధీరజ్ శర్మ
- మూడు వేల మందితో భారీ సమావేశం ఏర్పాటు చేసిన మద్దిశెట్టి
- రాష్ట్రంలో పేదలకు ఇల్లు వచ్చేంతవరకు పోరాటం చేస్తా..
- బిజెపి బిజెఎంసి రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు



**చంద్రుగొండ, మార్చి 29 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కాలం వెల్లదీస్తుందని ఎన్సిపి జాతీయ యువజన అధ్యక్షులు ధీరజ్ శర్మ విమర్శించారు. శనివారం చంద్రుగొండ మండలం దామరచర్ల ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బిజెపి బిజెఎంసి రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఏర్పాటు చేసిన భారీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా ఇల్లులేని పేదలకు గృహ నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో పీఎం నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. మహారాష్ట్రలో అమలు మహిళలకు ఆసరాగా రూ 2100 లు అందిస్తున్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నారా అని మహిళలను ప్రశ్నించారు. ప్రజలు హామీల అమలకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని మౌలిక సదుపాయాలు అందటం లేదని విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ పొత్తుతో రాష్ట్రంలో ఎన్సీపీ పార్టీ పోటీ చేస్తుందని దీనికి యువకులు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఎన్సీపీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ మద్దిశెట్టి సామేలును ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తున్నట్లుగా తెలిపిన వెంటనే తాను రాష్ట్ర ప్రజలకు ఇల్లు, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి తమ ద్వారా నిధులు మంజూరైన అప్పుడే పదవులను స్వీకరిస్తానని వేలాదిమంది హాజరైన సమావేశంలో నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ రాష్ట్ర ఇంచార్జ్ పీకే నరేష్ కుమార్ ,సునీల్ జాదవ్, వివిధ మండలాల నాయకులు ఐలయ్య, సీతాకుమారి, రాందాస్, కుంజా నాగేంద్రబాబు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25 నాటికి పనులను పూర్తిచేయాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ బ్యూరో, మార్చి 29 (జనం సాక్షి) :** ఏప్రిల్ 25 నాటికి నల్గొండ సమీపంలోని శేషమ్మ గూడెం వద్ద చేపట్టిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్డు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్,నల్గొండ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ జె.శ్రీనివాస్,ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును తనిఖీ చేశారు.2014 లో 38 కోట్ల రూపాయలతో ఈ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మంజూరు అయిందని, ఇప్పటివరకు పనులు పూర్తి కాకపోవడం బాధాకరమని అన్నారు.నల్గొండ పట్టణంలో దాదాపు 80 శాతం ఇండ్లు ఎస్టిపి కనెక్షన్లు కలిగి ఉన్నాయని,ముఖ్యంగా వెంకటేశ్వర కాలనీ,రాఘవేంద్ర కాలనీ లాంటి అన్ని కాలనీలకు ఎస్టీపి కనెక్షన్ ఉందని, తక్కిన ఇండ్లకు కూడా ఎస్టీపీ కనెక్షన్లు ఇస్తామని,అందువలన రానున్న 25,30 రోజుల్లో ఎస్ టి పి నిర్మాణం పూర్తిచేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్,పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పూర్తి చేయడంతో పాటు,చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేయాలని,మొక్కలు నాటించాలని, టైల్స్,పెయింటింగ్ వంటి వాటన్నింటినీ ఏర్పాటు చేయాలని చెప్పారు. పట్టణంలో ఫ్లైఓవర్లకు పెయింటింగ్ వేయించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.అనంతరం మంత్రి ఛాయా సోమేశ్వర దేవాలయం వెనక వైపు ఉన్న డై సింగ్ కుంట రోడ్డును, అక్కడ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.మహాశివరాత్రి సందర్భంగా పచ్చల సోమేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే వాహనాల పార్కింగ్ అభివృద్ధి కై స్థలాన్ని పరిశీలించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్డిఓ అశోక్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,మున్సిపల్ అధికారులు,తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# ఊర చెరువు అభివృద్ధిని పట్టించుకోండి

- లేదంటే రూ. 30 లక్షల రోటరీ నిధులు వెనుకకు వెళ్ళిపోతాయి!!
- ఎమ్మెల్యే పాయం కు రోటరీ నాయకులు బూసిరెడ్డి బహిరంగ లేఖ..



**బూర్గంపహాడ్, మార్చి 29 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం ఊర చెరువు అభివృద్ధిని పట్టించుకోండి..! లేదంటే 30 లక్షల రూపాయల రోటరీ నిధులు వెనకకు వెళ్ళిపోతాయని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు తెలంగాణ రాష్ట్ర, గుంటూరు ప్రకాశం జిల్లాల రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి బహిరంగ లేఖ వ్రాశారు. ఒక స్థానికునిగా రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్గా సేవలందించిన నేను, నా స్వగ్రామమైన నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఊర చెరువు అభివృద్ధి కోసం రూ. 30 లక్షల బడ్జెట్ కేటాయించి ఉన్నానని బూసిరెడ్డి శంకర్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. సుమారు సంవత్సరంన్నర పైగా జిల్లా కలెక్టర్‌కీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి కార్యాలయానికి ఊర చెరువు అభివృద్ధి కై తగు అనుమతులు కోసం లేఖ సమర్పించి ఉన్నానని, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాల మేరకు, రెండు నెలల క్రితం ప్రస్తుత జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని కలిసి పరిస్థితి వివరించడం జరిగింది. వారు వెంటనే స్పందించి, సంబంధిత ఇరిగేషన్ అధికారులకు రెవెన్యూ అధికారులకు సమాచారం పంపించి సత్వరం రోటరీ వారికి కావలసిన అనుమతులను ఇవ్వాల్సిందిగా ఆదేశించడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు.

# గడప క్రిష్ణమూర్తిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, మార్చి 29 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గడప క్రిష్ణ మూర్తి వాళ్ళ అక్కయ్య గడప రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా గడప కృష్ణమూర్తిని శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. ఇందులో భాగంగా రాజేశ్వరి చిత్రపటం వద్ద మంత్రి శ్రీధర్ బాబు పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ తదితరులు ఉన్నారు.

# రాజాపూర్ ప్రజలకి నేనున్నా అంటూ భరోసా ఇచ్చిన మంత్రి దుద్దిళ్ళ



**మంథని, మార్చి 29 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ ప్రజలు ఓసిపి-2 ఉపరితల గని వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేరుగా తమ గ్రామానికి రావడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ నిర్వహించే బ్లాస్టింగ్ల వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను, పడుతున్న కష్టాలను గ్రామ ప్రజలు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు దృష్టికి తీసుకువెళ్లారు. తాము ఎన్ని సార్లు తమ ఇబ్బందులను సింగరేణి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా వారు పట్టించుకోవడం లేదని మంత్రి శ్రీధర్ బాబు కు తెలియజేశారు. ఇది విన్న వెంటనే మంత్రి శ్రీధర్ బాబు నేరుగా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి ఫోన్ ద్వారా రాజాపూర్ ప్రజల సమస్యలకీ మార్గం చూపాలని రాజాపూర్ రైతులను నేరుగా కలవాలని ఆదేశించారు. అలాగే రాజాపూర్ రైతులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామానికి సంబందించిన రిపోర్టు ను తనకి అందజేయాలన్నారు. రాజాపూర్ ప్రజలకి అండగా నేనున్నాను అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పడంతో గ్రామ ప్రజలు తమ హర్షధ్వానాలతో తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. తమ ఇబ్బందులను, ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కు రాజాపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు



**నల్గొండ బ్యూరో, మార్చి 29 (జనం సాక్షి) :** తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసునామ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.మామిడి తోరణాలు, పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.రేషన్ కార్డున్న ప్రతీ తెలంగాణ బిడ్డకు సన్న బియ్యం అందించే సంక్షేమ కార్యక్రమం, ఉగాది పండగ సందర్భంగా నేడు సూర్యాపేటలో ప్రారంభించుకోబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఆరు గ్యారెంటీలు,రైతు రుణమాఫీ అమలు చేస్తూ,పరిశ్రమల స్థాపన,ఉద్యోగ నియామకాలు,చక్కటి రహదారుల నిర్మాణంతో ప్రగతి దిశగా పరుగులుపెడుతున్న తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి బాట పట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరుకున్నారు. జీవితం..తీపి,కారం, ఉప్పు,పులుపు,వగరు, చేదు వంటి షడ్రుచుల సమ్మేళనమని సందేశాన్నిచ్చే ఉగాది పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- ఎమ్మెల్యేకు వినతి చేసిన యువ నాయకులు ప్రదీప్ రెడ్డి



**తలకొండపల్లి, మార్చి 29 (జనంసాక్షి) :** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ని కోరారు.శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ని హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలు వివరించారు.గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పనులకు ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని, అదేవిధంగా చౌదర్ పల్లి నుండి గట్టు ఇప్పలపల్లి వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి తొందరలోనే గ్రామాన్ని సందర్శించి కావలసిన నిధులను కేటాయిస్తానని తెలిపినట్లు ప్రదీప్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఏ.అజీజ్,తడిసిన శ్రీరామ్ రెడ్డి, జలగం శ్రీశైలం,జాజాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యస్థాపనే ప్రభుత్వ లక్ష్యం



**తుంగతుర్తి, మార్చి 29 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలోనే చారిత్రకంగా నిలిచిపోతుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగాది పండుగ రోజున నిర్వహించే తలపెట్టిన సన్న బియ్యం పంపిణీ పేద ప్రజల పాలిట వరంగా మారనున్నదని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల ఆ దొడ్డిబియాన్ని ఎవరు తినకపోవడంతో అక్రమాలకు తెరలేపడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ తినే విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు దుర్మార్గపు ప్రభుత్వం రాజ్య మేలిందన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం నిర్మించే దిశగా పనిచేస్తుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే ఒక మైలురాయి లాంటిదని వ్యాఖ్యానించారు. ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలిపారు.మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారని, 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి మందుల సామేల్ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ఎన్నడు లేని విధంగా అనేక నిధులు తీసుకువచ్చి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం తో పాటు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన ఘనత ఎమ్మెల్యే ది అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను,మండల సీనియర్ నాయకులు కలకొట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మిరియాల నాగయ్య,మంగళపల్లి నాగరాజు, బొడ్డు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జయంతికి ఏర్పాట్లు చేయండి

- విగ్రహం వద్ద చెత్త చెదారం తొలగించి.. పారిశుద్ధ్య పనులు చేపట్టాలి
- మున్సిపల్ కమీషనర్‌కు కురువ సంఘం వినతి



**తాండూరు, మార్చి 29 (జనంసాక్షి) :** తెలంగాణ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని తాండూరు కురువ సంఘం నాయకులు కోరారు. శనివారం తాండూరు మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డిని కురువ సంఘం ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ఏప్రిల్ 3న దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని తాండూరు పట్టణం యశోధ నగర్ లో ఉన్న పార్కులో విగ్రహం వద్ద ఏర్పాట్లు చేయాలని కోరారు. విగ్రహం వద్ద చెత్త చెదారం తొలగించి.. పారిశుద్ధ్య పనులు చేయించాలని కోరారు. ఇందుకు కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు సంఘం నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగారం జగదీష్, ఉపాధ్యక్షులు పూజారి పాండు. పట్టణ అధ్యక్షులు మరాఠి నర్సింలు, పెద్దేముల్ అధ్యక్షులు గోపాలకృష్ణ, సాయిపూర్ కురువ మల్లేశం, దస్తగిరి కురువ నర్సింలు, కురువ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీ పోరాటంతోనే వరద బాధితుల ఇంటి పన్నులు రద్దు




**ఖమ్మం, మార్చి 29 (జనం సాక్షి) :** ఖమ్మం కార్పొరేషన్ ఖమ్మం మున్నేరుకు వరదలు వచ్చిన కారణంగా రామన్నపేట నుంచి అగ్రహారం వరకు చాలా ప్రాంతాలు నీటి ముంపునకు గురి అయ్యాయని, ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించామని , బాధిత కుటుంబాలకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇప్పివ్వాలని ధర్నా నిర్వహించడం ఫలితంగా కొంతవరకు నష్టపరిహారం ఇప్పించగలిగామని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు. ఇప్పుడు సిపిఎం పార్టీ ఆందోళన పోరు పోరాటం ఫలితంగా నష్టానికి గురైన వారికి ఇంటి పన్ను రద్దు చేశారని , ఈలోపు ఒకవేళ ఎవరినైనా టాక్స్ కట్టి ఉంటే మరల తిరిగి ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు అని తెలిపారు. కట్టకుంటే తీసుకోమని మున్సిపల్ అధికారులు తెలియజేశారని తెలియజేశారు. ఇలా సానుకూలంగా స్పందించినందుకు మున్సిపల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేశారు సిపిఎం పార్టీ పోరాటం ఫలితంగానే ప్రజలకు లాభం జరిగిందని తెలిపారు అంతేకాకుండా సిపిఎం పార్టీ వరదలు వచ్చిన సందర్భంలో ప్రజలను ఆదుకోవడం కోలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడంలో మంత్రులను కలిసి సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి అనేక సమస్యలు పరిష్కరించిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బర్, నవీన్ రెడ్డి, భుక్యా శ్రీనివాసురావు, వజేనేపల్లి శ్రీనువాసురావు, నర్రా రమేష్, బేగం, ఇమామ్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలను దూరం పెట్టాలి

- ఎస్ఐపి విష్ణుమూర్తి



**కనగల్లు, మార్చి 29 (జనం సాక్షి) :** యువత చెడు వ్యసనాలను దూరం పెట్టి ఉద్యోగ,ఉపాధి, మార్గాల వైపు దృష్టి పెట్టాలని కనగల్ ఎస్సై పి విష్ణుమూర్తి సూచించారు. మిషన్ పరివర్తన లో భాగంగా పొనుగోడు గ్రామంలో ప్రజలతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై విష్ణుమూర్తి మాట్లాడుతూ గ్రామంలో విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, లాగానే గ్రామస్థాయి పోలీస్ అధికారి కూడా ఉంటాడని గ్రామంలో గొడవలు సృష్టించిన, పరిచిత వ్యక్తులు సంచరించిన వెంటనే వీపిఓ కుసమాచారం అందజేయాలని తెలిపారు. వాహనదారులు తమ పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఎలిమెంట్, డ్రైవింగ్ లైసెన్సులు, తమ వాహనాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వాహనాలపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వేసవి సమయం దుష్ట పాఠశాలలకు సెలవులు వస్తున్నందున తమ పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని, సరదాల కోసం బావులు, చెరువులు, కాల్వల్లోకి ఈతలకు వెళ్లకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. కన్నతల్లిదండ్రులను కాదని యుక్త వయసులో ప్రేమ వివాహాలు చేసుకొని బంధువులను, తల్లిదండ్రులను శోకసముద్ర నీకి గురిచేసి,ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్న కొద్ది నెలలకే వారి కుటుంబ సంసారంలో గొడవలు సృష్టించుకుని వారి జీవితాలను అర్ధాంతరంగా ఆగం చేసుకోదని ఎస్సై వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు శివయ్య, మాజీ ఎంపీటీసీ పరసనబోయిన రాజీవ్, వి పి ఓ మోహన్, గ్రామ పెద్దలు బండమీ ది పిచ్చయ్య, సోము రాములు, కట్టా స్వామి, రఘుపతి, శ్రవణ్, సురేష్, సంజీవ, విజయ్ కుమార్, కుమార్, శంకర్, లింగయ్య, యువకులు, మహిళలు పాల్గొన్నారు.




# నష్టాలతో వీడ్కోలు

- 2024-25లో పెరిగిన ఇన్వెస్టర్ల సంపద
- ఆటుపోట్ల మధ్య మార్కెట్లు 5%అప్
- 3,764 పాయింట్లు బలపడిన సెన్సెక్స్
- సెప్టెంబర్‌లో 85,978 వద్ద కొత్త రికార్డ్

**ముంబై:** దలాల్ స్ట్రీట్ ఇన్వెస్టర్ల సంపద మార్చి 28తో ముగిసిన తాజా ఆర్థిక సంవత్సరం(2024-25)లో రూ.25.9 లక్షల కోట్లమేర ఎగసింది.దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ రూ. 4,12,87,647 కోట్ల(4.82 ట్రిలియన్ డాలర్లు)కు చేరింది. సెన్సెక్స్ సెప్టెంబర్ చివర్లో సరికొత్త రికార్డు 85,978 పాయింట్లకు చేరినప్పటికీ తదుపరి అక్టోబర్ నుంచీ డీలా పడింది. చివరికి 77,415 వద్ద ముగిసింది. ఈ బాటలో ఎన్ఎస్ఈ ప్రధాన ఇండెక్స్ నిఫ్టీ సైతం తాజా ఆర్థిక సంవత్సరంలో నికరంగా 1,192 పాయింట్లు(5.3 శాతం) జమ చేసుకుంది. 23,519 వద్ద నిలిచింది. అయితే సెప్టెంబర్‌లో 26,277 పాయింట్ల వద్ద ఆల్ టైమ్ గరిష్టాన్ని తాకిన తదుపరి దిద్దుబాటుకు లోనైన సంగతి తెలిసిందే. గతేడాది(2023-24)లో భారీ ర్యాలీ చేసిన దేశీ స్టాక్ మార్కెట్లు 2024-25లో పలు కారణాలతో ఆటుపోట్లను చవిచూశాయి. ఒక్క అక్టోబ ర్‌లోనే సెన్సెక్స్ 4,911 పాయింట్లు(5.8 శాతం) పతనమైంది.



ప్రధానంగా అంతర్జాతీయ అనిశ్చితులు, యూఎస్ కొత్త ప్రెసిడెంట్ ట్రంప్ విధానాలపై ఆందోళనలు మార్కెట్లలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల(ఎఫ్‌పీఐలు) అమ్మకాలకు దారి తీశాయి. నిర్మాణాత్మక బుల్ ట్రెండ్ నేపథ్యంలో లాభాల స్వీకరణ సైతం ఇందుకు కారణమైనట్లు విశ్లేషకులు పేర్కొన్నారు.మరోవైపు దేశీ కార్పొరేట్ ఫలితాలు నిరాశపరచడం, భవిష్యత్ అంచనాలు తగ్గడం వంటి అంశాలు వీటికి జత కలిసినట్లు వివరించారు. అయితే దేశీయంగా పలువురు కొత్త రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతూ వచ్చినట్లు నిపుణులు తెలియజేశారు. దీంతో మ్యూచువల్ ఫండ్స్‌కు సైతం భారీగా పెట్టుబడులు సమకూరినట్లు ప్రస్తావించారు. దీంతో ఐపీవో మార్కెట్లు కళకళలాడటంతోపాటు.. సెకండరీ మార్కెట్లు భారీ పతనాల నుంచి రికవరీ అయినట్లు వెల్లడించారు.ఆర్థిక సంవత్సరం 2024-25కు దలాల్ స్ట్రీట్ నష్టాలతో వీడ్కోలు పలికింది. ట్రంప్ సుంకాల మోతతో ఈక్విటీ మార్కెట్లు డీలాపడ్డాయి. ఐటీ, ఆటో షేర్ల పతనంతో శుక్రవారం సెన్సెక్స్ 191 పాయింట్లు నష్టపోయి 77,415 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 73 పాయింట్లు క్షీణించి 23,519 వద్ద నిలిచింది. ఉదయమే బలహీనంగా మొదలైన సూచీలు రోజంతా తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. బ్యాంకులు, ఆయిల్‌అండ్‌గ్యాస్ మినహా అన్ని రంగాల షేర్లలో విక్రయాలు వెల్లువెత్తాయి.ఒక దశలో సెన్సెక్స్ 421 పాయింట్లు క్షీణించి 77,186 వద్ద, నిఫ్టీ 142 పాయింట్లు పతనమై 23,450 వద్ద కనిష్టాన్ని తాకాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ సూచీ 0.68%, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.35% పెరిగాయి. రంగాల వారీగా ఐటీ ఇండెక్స్ 2%, రియల్టీ 1.50%, యుటిలిటీ, ఆటో సూచీలు 1 శాతం నష్టపోయాయి. మార్కెట్లో మరిన్ని విశేషాలు.. బీఎస్ఈ షేరు 16% పెరగ్గా, ఎంఅండ్ఎం 3 3%, మారుతీ సుజుకీ, అశోక్‌లేలాండ్ 2% నష్టపోయాయి. హ్యుందాయ్ మోటార్స్‌కు కీలక సూచీల్లో చోటు లభించింది.

## మేము కొంటాం.. అదానీతో పోటీకి వేదాంతా సై!

**న్యూఢిల్లీ:** మౌలిక రంగ సంస్థ జేపీ అసోసియేట్స్(జేఏఎల్)పై తాజాగా డైవర్సిఫైడ్ గ్రూప్ వేదాంతా దృష్టి పెట్టింది. దివాలా పరిష్కార ప్రక్రియలో భాగంగా జేపీ గ్రూప్ సంస్థ జేఏఎల్‌ను కొనుగోలు చేయాలని చూస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.2024 జూన్ 3న జాతీయ కంపెనీ చట్ట ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ) అలహాబాద్ బెంచ్ ఆదేశాల ప్రకారం జేఏఎల్ దివాలా చట్ట పరిధిలోకి చేరింది. దీంతో దివాలా పరిష్కార చర్యలకు తెరలేచింది.ఈ నేపథ్యంలో వేదాంతా గ్రూప్ ఆసక్తి వ్యక్తీకరణ(ఈవోఐ) బిడ్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అదానీ గ్రూప్ సైతం ఈవోఐ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. కాగా.. బిజినెస్‌లను విడదీయకుండా ఏకమొత్తంగా కంపెనీ(జేఏఎల్)పై దివాలా పరిష్కార ప్రక్రియను చేపట్టేందుకు ఎన్‌సీఎల్‌టీ ఈ నెల మొదట్లో ఆదేశించింది.2025 ఫిబ్రవరి 20కల్లా జేఏఎల్ చెల్లించవలసిన రుణాల విలువ రూ. 55,493 కోట్లను దాటింది. చెల్లించవలసిన రుణాలను జాతీయ ఆస్తుల పునర్‌నిర్మాణ కంపెనీ(ఎన్ఏఆర్‌సీఎల్)కు రుణదాతల కన్సార్షియం బదిలీ చేసినట్లు ఇటీవల జేఏఎల్ వెల్లడించింది.

## ఏగిరే విలాసభవనం

### ముఖేశ్ అంబానీ రూ.1000 కోట్ల ప్రైవేట్ జెట్ విశేషాలు

భారతదేశంలోనే అత్యంత ధనవంతుడైన 'ముఖేష్ అంబానీ' ఫ్యామిలీ విలాసవంతమైన జీవితం గడుపుతారని అందరికీ తెలుసు. వీరు విలాసవంతమైన నివాసంలో ఉంటూ..ఖరీదైన కార్లను ఉపయోగిస్తుంటారు. ఇవి కాకుండా ఈయన వెయ్యి కోట్ల రూపాయల ఓ ప్రైవేట్ జెట్ కొనుగోలు చేశారు. ముకేశ్ అంబానీ కొనుగోలు చేసిన ప్రైవేట్ జెట్ బోయింగ్ 737 మ్యాక్స్ 9. దీని విలువ రూ.1000 కోట్లు ఉంటుందని సమాచారం. ఇప్పటి వరకు ఇంత ఖరీదైన విమానం భారతదేశంలోని ఏ వ్యాపారవేత్త దగ్గరా లేదు. దీంతో అత్యంత ఖరీదైన విమానం కలిగిన వ్యాపారవేత్తగా అంబానీ సరికొత్త రికార్డ్ క్రియేట్ చేశారు.బోయింగ్ 737 మ్యాక్స్ 9 ప్రైవేట్ జెట్‌ను.. వాషింగ్టన్‌లోని రెంటన్‌లోని బోయింగ్ ఉత్పత్తి కేంద్రంలో తయారు చేసి ఇండియాకు డెలివరీ చేశారు. బోయింగ్ చుట్టూ ఉన్న వివాదాల కారణంగా డెలివరీ కాస్త ఆలస్యం అయింది. మొత్తానికి అంబానీ భారతదేశపు మొట్టమొదటి బోయింగ్ 737 9 యజమానిగా నిలిచారు. బోయింగ్ 737 మ్యాక్స్ 9 ప్రైవేట్ జెట్‌ను ముకేశ్ అంబానీ ప్రత్యేకంగా తయారు చేసుకున్నారు.






## రెస్టారెంట్ సర్వీసుల్లో జీఎస్‌టీ 18%

### స్పష్టత నిచ్చిన సీబీఐసీ

**న్యూఢిల్లీ:** రెస్టారెంట్ల సర్వీసులపై విధించే జీఎస్‌టీపై కేంద్రీయ పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) స్పష్టతనిచ్చింది. రోజుకు రూ.7,500 పైగా గది అద్దెను వసూలు చేసే హోటళ్లలో, రెస్టారెంటు సర్వీసులపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో (ఐటీసీ) 18 శాతం జీఎస్‌టీ వర్తిస్తుందని తెలిపింది. అంతకన్నా తక్కువ అద్దె ఉండే హోటళ్లలో ఐటీసీ లేకుండా 5 శాతం జీఎస్‌టీ యథాతథంగా కొనసాగుతుందని వివరించింది. దీనికి క్రితం ఆర్థిక సంవత్సరం వసూలు చేసిన అద్దె ప్రాతిపదికగా ఉంటుంది.

## పసిడి పైపైకి..

### అమాంతం పెరిగిపోతున్న బంగారం ధరలు

ఉగాదికి ముందే బంగారం ధరలు తారాస్థాయికి చేరుతున్నాయి. వరుసగా నాలుగో రోజు గోల్డ్ రేటు ఎగిసిపడింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా పసిడి ధరలలో మార్పులు జరిగాయి.ఈ కథనంలో ఏ ప్రాంతంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయనే వివరాలను తెలుసుకుందాంహైదరాబాద్, విజయవాడలలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 83,600 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,200 వద్ద నిలిచాయి. నిన్న రూ. 1050 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 1140 (24 క్యారెట్స్ 10గ్రా) పెరిగిన గోల్డ్ రేటు.. ఈ రోజు వరుసగా రూ. 200, రూ. 220 పెరిగింది. ఇదే ధరలు గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో కూడా కొనసాగుతాయి.చెన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ. 200, రూ. 220 పెరిగింది. దీంతో ఇక్కడ 10గ్రా 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 83,600 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 91,200 వద్ద



ఉంది.దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు రూ. 83,750 (10గ్రా 22 క్యారెట్స్), రూ. 91,350 (10గ్రా 24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే.. ఈ రోజు ధరలు వరుసగా రూ. 200, రూ. 220 ఎక్కువ. అంతే కాకుండా.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. ఢిల్లీలో గోల్డ్ రేటు కొంత ఎక్కువగానే ఉంది.బంగారం ధరలు పెరిగినప్పటికీ.. వెండి ధరలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. ఈ రోజు (మార్చి 29) కేజీ సిల్వర్ రేటు రూ. 1,13,000 చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం కేజీ వెండి రేటు రూ. 1,04,000 వద్దనే ఉంది. పైన పేర్కొన్న బంగారం ధరలు సూచనపూర్వకమైనవి మాత్రమే.




## రియల్టీ లావాదేవీల్లో సీబీఆర్ఈ టాప్

న్యూఢిల్లీ: గతేడాది అత్యధిక స్థాయిలో కమర్షియల్ రియల్ ఎస్టేట్ లావాదేవీల నిర్వహణతో సీబీఆర్ఈ అగ్రస్థానంలో నిలిచింది. ఎంఎస్‌సీఐ రియల్ అసెట్స్ ప్రకారం 2024లో 63.4 శాతం మార్కెట్ వాటా దక్కించుకుంది.కీలకమైన పారిశ్రామిక (68.7 శాతం), రిటైల్ (64.1 శాతం) తదితర విభాగాల్లోనూ అగ్రగామిగా నిల్చింది.పెట్టుబడులకు సంబంధించి ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్ టాప్ హబ్‌లుగా (చెరి 23 శాతం) నిలవగా, బెంగళూరు (18 శాతం), చెన్నై (10 శాతం), హైదరాబాద్ (8 శాతం) తర్వాత స్థానాల్లో ఉన్నాయి. మార్కెట్ ఫండమెంటల్స్ పటిష్టంగా ఉండటంతో గ్లోబల్ ఇన్వెస్టర్లు గతంలో ఎన్నడూ లేని విధంగా భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలో ఇన్వెస్ట్ చేస్తున్నట్లు సీబీఆర్ఈ ఇండియా ఎండీ (క్యాపిటల్ మార్కెట్స్, ల్యాండ్) గౌరవ్ కుమార్ తెలిపారు.మరోవైపు అంతర్జాతీయంగాను కమర్షియల్ రియల్ ఎస్టేట్ పెట్టుబడులు విక్రయాల్లో 22 శాతం మార్కెట్ వాటాతో సీబీఆర్ఈ నంబర్ 1 ర్యాంకులో కొనుసాగుతోంది. ఆదాయాన్ని అందించే ప్రాపర్టీలను కొనుగోలు, చేసి విక్రయించే ప్రక్రియను రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ సేల్స్‌గా వ్యవహరిస్తారు.ఆఫీస్ బిల్డింగ్‌లు, రిటైల్ స్పేస్‌లు, హోటళ్లు, స్థలం లాంటి రియల్ ఎస్టేట్ అసెట్లు అద్దె రూపంలో ఆదాయాన్ని అందిస్తాయి. అలాగే వాటి విలువ కూడా పెరుగుతుంది. సీబీఆర్ఈ లాంటి సంస్థలు ఈ మార్కెట్లో ఇన్వెస్టర్లకు సలహాలివ్వడం, లావాదేవీలను నిర్వహించడం, కొనుగోలుదారులు-విక్రేతలను అనుసంధానించడం ద్వారా పెట్టుబడులు, విక్రయాల్లాంటి విషయాల్లో తోడ్పాటు అందిస్తాయి.

# ఎటు చూసినా విషాదమే!

**ఎక్కడ చూసినా హాహాకారాలే..**
**ఆస్పత్రుల్లో రోగుల పరిస్థితి వర్ణనాతీతం**

**జనంసాక్షి:**సరిగ్గా ప్రకృతి విపత్తుల నడుమే అనుకోని విత్కర పరిస్థితులు వస్తుంటాయి. ఓ పక్కా భూప్రకంపనాలతో వణికిపోతున్న తరుణంలో.. ఓ నిండు చూలాలు నొప్పు లు పడుతుంటే..దేవుడా..! ఏంటిదీ అనిపిస్తుంది. అక్క డ ప్రాణం పోసే వైద్యులు తమ ప్రాణాలు రక్షిం చుకోలేని స్థితిలో ఉండగా..మరోవైపు పేషెంట్ ప్రసవ వేదనతో అల్లాడుతుంటే..ఏం చేయాలో తోచని స్థితి అది. మనిషి మరచిపోతున్న మానవత్వపు విలువను గుర్తుచేసేందుకు దేవుడి పెట్టిన విపత్కర పరీక్ష ఏమో అనిపిస్తుంటుంది. అయితే ఇక్కడ మానవత్వమే గెలిచింది.థాయ్‌లాండ్, మయన్మార్‌లని భూకంపాలు అతలాకు తులం చేసిన సంగతి తెలిసిం దే. ఈ పెను విపత్తులో ఇప్ప టిదాకి వెయ్యిమందికి పైగా మృతి చెందారు. అయితే దారుణ భూవిలయంల నడుమ జరిగిన ఓ అనుహ్య ఘటన వెలుగులోకి వచ్చింది. సరిగ్గా థాయ్‌లాండ్‌లో భూకంపం సంభవిస్తున్న తరుణంలో.. బ్యాంకాక్‌లోని ఓ ఆస్పత్రిని ఖాళీ చేస్తుం డగా ఈ ఘటన చోటుచేసు కుంది. ఆ విపత్కర సమయంలో పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళను



కూడా స్ట్రెచర్‌పై బయటకు తీసుకొచ్చారు. అక్కడ సమీపంలోని పార్క్‌లోనే ఆస్పత్రి సిబ్బంది చుట్టుముట్టి మరీ డెలివరీ చేశారు. ఓ పక్క భూవిలయం మరోవైపు శిశు జననం చోటు చేసుకున్న అరుదైన ఘటన ఇది. అందుకు సంబంధించిన వీడి యోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. భూకంపం సమయంలో ఓ శిశువు ఊపిరిపోసుకుం దంటూ ఓ వీడియోని షేర్ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. భూప్రకం పన నేపథ్యంలో మయ కింగ్ చులాలాంగ్‌కార్న్ మెమో రియల్ హాస్పిటల్ రోగులను చర్‌లు, వీల్‌చైర్‌లతో దగ్గరలోని పార్కుకి తరలించారు. ఆ సమయంలోనే ప్రసవ నొప్పులతో బాధపడుతున్న మహిళను స్ట్రెచర్‌పై బయటకు తీసుకొచ్చి పార్క్‌లోనే డెలివరీ చేశారు.ఆ పార్కులోనే మిగతా రోగులకు కూడా చికిత్స అందిస్తు న్నారు వైద్యులు. కాగా, మయన్మార్‌లో 7.7 తీవ్రతతో భూకంపం సంభవించడంతో భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. ఈ ఘటనలో సుమారు 694 మంది మరణించగా, వెయ్యిమందికి పైగా తీవ్రంగా గాయప డ్డారు. ఏదీఏమైనా ఇలాంటి ఘటనలు చూస్తుం టే.. విపత్తుల సమయంలోనే మనలోని మంచి మనిషి బయటకు వస్తాడేమో అంతా ఒక్కటే అనే భావనతో మెలుగుతాం కాబోలు.




## నేపాల్ మాజీ రాజు జ్ఞానేంద్ర షా అరెస్టుకు రంగం సిద్ధం?

### చెలరేగిన హింస.. ఇద్దరు మృతి



**ఖాట్మండు:** నేపాల్‌లో తిరిగి రాచరికాన్ని ప్రవేశపెట్టాలనే డిమాండ్ అంతకంతకూ ఉధృతమవుతోంది. ఈ నేపథ్యంలో ఆందోళనలు చోటుచేసు కుంటున్నాయి. దీంతో హింస చెలరేగి, ఇద్దరు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు.దేశంలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, పరిస్థితిని చక్కదిద్దేందుకు హోం మంత్రిత్వ శాఖ భద్రతా అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ హింసాయుత ఘటనలకు మాజీ రాజు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ, ఆయనను అరెస్టు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని తెలుస్తోంది.ఇటీవల ఖాట్మండులోని పలు ప్రాంతాలలో రాచరిక మద్దతుదారులు, భద్రతా దళాల మధ్య హింసాత్మక ఘర్షణలు జరిగాయి. నిరసనకారులు బారికేడ్లను బద్దలు కొట్టడానికి ప్రయత్నించారు. దీనికి ప్రతిస్పందనగా భద్రతా దళాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. ఇంతలో ఆందోళనకారులు ఒక వాణిజ్య సముదాయం, ప్రముఖ రాజకీయ పార్టీ ప్రధాన కార్యాలయం, ఒక మీడియా హౌస్ భవనానికి నిప్పు పెట్టారు. ఈ ఘటనల్లో 12 మందికి పైగా పోలీసులు గాయపడ్డారు.ఈ హింసాయుత ఘటనలను నివారించేందుకు నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఖాట్మండులో జరుగుతున్న హింసకు మాజీ రాజు జ్ఞానేంద్ర షాను బాధ్యునిగా చేసి, ఆయనను అరెస్టు చేయాలనే ప్రభుత్వం పరిశీలిస్తోందని సమాచారం. జ్ఞానేంద్ర షా అరెస్టుకు సంబంధించి భద్రతా అధిపతుల అభిప్రాయాన్ని సేకరించడానికి, తదనంతర పరిణామాలను అంచనా వేయడానికి చర్చలు జరుగుతున్నాయని క్యాబినెట్ మంత్రి ఒకరు మీడియాకు తెలిపారు. ఖాట్మండులో చోటుచేసుకుంటున్న హింసాయుత ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు.

చెలరేగిన హింస.. ఇద్దరు మృతి

రాజధాని ఖాట్మండులోని కొన్ని ప్రాంతాల్లో రాచరిక అనుకూల నిరసనకారులు రాళ్లు రువ్వారు. అలాగే దుకాణాలను దోచుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పార్లమెంట్ భవనం వైపు రాళ్లు రువ్వుతున్న వారిని నియంత్రించేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో జరిగిన ఘర్షణల్లో 112 మంది గాయపడ్డారు. ఒక టెలివిజన్ కెమెరామెన్‌తోపాటు ఒక నిరసనకారుడు మృతిచెందాడని అధికారులు తెలిపారు. పరిస్థితిని అదుపులోనికి తెచ్చేందుకు సైన్యాన్ని మోహరిస్తున్నారు. 2008లో రాచరికాన్ని రద్దు చేసి నేపాల్‌లో లౌకిక, సమాఖ్య, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాన్ని స్థాపించారు. అయితే రాచరికం పునరుద్ధరణ డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం రాజకీయ అవినీతి, ఆర్థిక అస్థిరత, తరచూ ప్రభుత్వాలు మారడంపై ప్రజలలో ఆగ్రహం పెల్లుబుకుతోంది.



## అక్రమ వలసదారులు 636 మంది..

### తిప్పి పంపినట్టు లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి మంత్రి కృతి వర్ధన్ సింగ్

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 636 మంది భారతీయులను అమెరికా వెనక్కి పంపించింది. వీరిలో 341 మంది చార్టెర్డ్ విమానాల్లో, 55 మంది పనామా నుంచి వాణిజ్య విమానాల్లో, మిగతా 240 మంది వేర్వేరు వాణిజ్య విమానాల్లో చేరుకున్నారని లోక్‌సభలో విదేశాంగ శాఖసహాయ మంత్రి కృతి వర్ధన్ సింగ్ ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.అమెరికాలో ఉంటున్న 18 వేల మంది భారతీయ అక్రమ వలసదారులను వాపసు తీసుకునేందుకు కేంద్రం అంగీకరించిందంటూ వచ్చిన వార్తలపై టీఎంసీ ఎంపీ యూసుఫ్ పఠాన్ ప్రశ్నిం చగా.. విదేశాల్లో ఉండే అక్రమ వలసదారులను వెనక్కి తీసుకెళ్లాల్సిన బాధ్యత సంబంధిత దేశాలదేనని మంత్రి చెప్పారు. భారత్ ఒక్కటే కాదు..అంతర్జాతీయ సంబంధాల్లో అందరూ అంగీకరించిన సూత్రమని చెప్పారు.తమ నిర్బంధంలో ఉన్న మరో 295 మంది వ్యక్తుల సమాచారాన్ని యూఎస్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభా గం మన అధికారులకు అందజేసిందని మంత్రి చెప్పారు. వీరు మన జాతీయులేనా అనే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు.

## 'ప్రయాగ్‌రాజ్'కు పోటీగా నాసిక్ కుంభమేళా

**నాసిక్:** ఇటీవలే యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో అత్యంత వైభవంగా మహాకుంభమేళా జరిగింది. ఇప్పుడు దీనికి పోటీనిచ్చే రీతిలో మహారాష్ట్రలోని నాసిక్‌లో కుంభమేళా జరగనుంది.దీనికి త్రయంబకేశ్వర్-నాసిక్ సింహస్థ కుంభమేళాగా నామకరణం చేయనున్నారని తెలుస్తోంది.ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నాసిక్‌లో పర్యటించిన తరువాత 2027లో నాసిక్‌లో జరగబోయే కుంభమేళాకు సన్నాహాలు ఊపందుకున్నాయి. అయితే ఈ మేళాకు తగిన పేరు పెట్టే విషయంలో భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా త్రయంబకేశ్వర్ అఖాడాల ప్రతినిధులు ఈ ఉత్సవానికి త్రయంబకేశ్వర్-నాసిక్ సింహస్థ కుంభమేళా అనే పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల నాసిక్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో అధికారులతో జరిగిన సమావేశంలో నాసిక్ అఖాడాల నేతలు ఈ కుంభమేళా పేరును నాసిక్ కుంభమేళాగానే కొనసాగించాలని కోరారు.నాసిక్ అఖాడాల సాధువులు సింహస్థ కుంభమేళా అథారిటీలో తమను భాగస్వా ములను చేయాలని, కుంభమేళా నిర్వహణకు 500 ఎకరాలకు పైగా భూమిని శాశ్వతంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. నాసిక్ జిల్లా మేజిస్ట్రేట్ జలజ్ శర్మ మాట్లాడుతూ నాసిక్ కుంభమేళా పేరుకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. రికార్డులను తనిఖీ తర్వాత ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. నాసిక్‌లో 2027 జూలై 14 -సెప్టెంబర్ 25 మధ్య గోదావరి నది ఒడ్డున జరగనుం ది. ఇది 12 సంవత్సరాల తర్వాత జరుగుతోంది. ఇటీవల మహారాష్ట్ర జలవనరులు, విపత్తు నిర్వహణ మంత్రి గిరీష్ మహాజన్ కుంభమేళా ఏర్పాట్లను సమీక్షించేందుకు త్రయంబకేశ్వర్‌ను సందర్శించారు. సాధువులు, మహంతుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాకు ధీటుగా నాసిక్ కుంభమేళాను నిర్వహించాలని మహారాష్ట్ర సర్కారు యోచిస్తోంది.



## రైల్వే టికెట్ కౌంటర్‌లో కొన్నా.. ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకోవచ్చు

రైల్వే టికెట్లను.. రైల్వే కౌంటర్లలో కొనుగోలు చేస్తే ఆన్‌లైన్‌లో %×=జుజ% వెబ్‌సైట్ ద్వారా లేదా 139కి కాల్ చేసి రద్దు చేసుకోవచ్చు. అయితే టికెట్స్ క్యాన్సిల్ చేసుకున్న తరువాత రీఫండ్ కోసం రిజర్వేషన్ కేంద్రానికి వెళ్లాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.ఈ కొత్త చొరవ వల్ల ప్రయాణికులు తమ టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి ప్రత్యేకించి స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇది లక్షలాది మంది రైలు ప్రయాణికుల సమయాన్ని ఆదా చేస్తుందని అన్నారు.ఈ-టిక్కెట్లకు బదులుగా కౌంటర్ల నుంచి వెయిటింగ్ టిక్కెట్లు కొనుగోలు చేసిన ప్రయాణికులు రైలు బయలుదేరే ముందు స్టేషన్‌కు వెళ్లి టిక్కెట్లను రద్దు చేసుకోవాలా?.. అని బీజేపీ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ పై విధంగా సమాధానం ఇచ్చారు.గతంలో ప్రయాణికులు టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి, డబ్బు వాపసు తీసుకోవడానికి రైల్వే కౌంటర్లకు తిరిగి వెళ్లాల్సి వచ్చేది. దీనికోసం ప్రయాణికులు సమయాన్ని వృధా చేయాల్సి వచ్చేది. కొత్త ఆన్‌లైన్ టిక్కెట్ రద్దు వ్యవస్థ భారతీయ రైల్వే వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ ప్రక్రియను చాలా సౌకర్యవంతంగా ఉంటుంది.



# స్వామివారికి శేష పట్టు వస్త్రాలు సమర్పణ

ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు
వేద పండితుల ఆశీర్వచనాలు





**కొడంగల్ ,మార్చి29 (జనం సాక్షి)**

అంగరంగ వైభవంగా కొడంగల్లో శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ విచ్చేశారు. కొడంగల్ కు రాష్ట్ర ముఖ్య మంత్రి చేరుకున్న సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ పేట్ కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్ పి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి 45 వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆలయానికి చేరుకున్న సందర్భంగా ఆలయ వేద పండితులు పూర్ణ కుంభం తో బాజా భజంత్రి లతో స్వాగతం పలికారు. 45 వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారికీ శేష వస్త్రాలు సమర్పించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి వేద ఆశీర్వచనము స్వీకరించారు. ఆలయ అర్చకులు తిరుమల తిరుపతి స్వామి



వారి శేష వస్త్రాలు ముఖ్య మంత్రి కి బహుకరించారు. బ్రహ్మోత్సవాల నాలుగవ రోజు యాగ శాలలో ఉత్సవ మూర్తులను దర్శించుకున్నారు. బ్రాహ్మణ లచే ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి,దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి. టెంపుల్ ఇఒ రాజేందర్ రెడ్డి,వేద పండితులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం



**ఏటూరునాగారం, మార్చి 29(జనంసాక్షి)**

**మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం**
**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం లో భాగంగా మహిళా సంఘాలకు ప్రోత్సా హకాలు అందిస్తూ అండగా నిలబడుతుందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరు నాగరం ఐటీడీఏ కార్యాలయ ఆవరణంలో ఇందిర మహిళల శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగ పడుతుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు .రాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఐటిడిఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ముందుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాలి

**ఖమ్మం (జనంసాక్షి)**



**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల**
**ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండలంలో పర్యటన.. శంకుస్థాపనలు**

ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ముందుగా పేదలకు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ లో టి.యు.ఎఫ్.ఐ.డి. సి. నిధులు కోటి రూపాయలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రఘునాథ పాలెం మండలం వి.వి. పాలెంలో వివి పాలెం ఎన్.ఎస్.పి. కెనాల్ నుండి ఇల్లందు – వైరా బైపాస్ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వివి పాలెం గ్రామం ఎస్.సి. కాలనీ నందు సి.ఆర్.ఆర్. నిధులు 60 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో అవకాశం మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అభివృద్ధి పనులలో ప్రజల సహకారం అవసరమని, ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమీషనర్ గా ఉన్నారని, ఆయనతో మనం మరిన్ని కార్యక్రమాలు చేయించుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా పథకానికి మరో 220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజి వ్యవస్థ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ నివేదిక పంపామని అన్నారు. ఖమ్మం నగరం చుట్టు చేపట్టిన జాతీయ రహదారులు పూర్తి చేసుకుంటే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని మంత్రి తెలిపారు. అర్హులకు భూ పట్టాలను ఆర్డిఓతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించు కోవాలని అన్నారు. ఎన్టీఆర్ హాయంలో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పనులను మండల అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మొదటి దశలో పేదలను ఎంపిక చేసి ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, దశల వారీగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు.శ్రీరామ్ హిల్స్ లో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల ప్రక్కన పుట్ పాత్ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేశామని, వారం రోజులలో ఈ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఇండోర్ టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ స్టేడీయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సర్కిల్ లో నగరానికి ఆకర్షణీయంగా క్లాక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారిశుధ్య నిర్వహణ, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు పాత్ర పోషించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రానైట్ సబ్సిడీ రూ. 19 కోట్ల విడుదలకు సంబంధించిప్రభుత్వ ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా గ్రానైట్ వ్యాపారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు హరినాథ బాబు, యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికార్లు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ నిర్వహణకు పెసా గ్రామసభలు ఏకగ్రీవం

## ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశం




**మంగపేట మార్చి 29(జనంసాక్షి) :**



రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రిజిస్టర్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీ ల ద్వారా నిర్వహించాలని ఉద్దేశంతో శనివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు మల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని మల్లూరు (మామిడిగూడెం), చుంచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇసుక రీచ్ ల నిర్వహణ కొరకు తీర్మానాన్ని ప్రవేశ పెడుతున్నట్లు ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో 268 మంది ఎస్టీ ఓటర్లు ఉండగా 130 సభ్యులు హాజరై ఏకగ్రీవంగా తీర్మానించగా ఇసుక రీచ్ నిర్వాహణ బాధ్యతలను శ్రీ సమ్మక్క సారలమ్మ ట్రైబల్ ఇసుక మొరం లేబర్ కాంట్రాక్టర్ సొసైటీ కి అలాగే చుంచుపల్లి ఇసుక రీచ్ నిర్వహణకు తీర్మానాన్ని ప్రవేశపట్టగా గ్రామంలో 601 మంది ఎస్టీ ఓటర్లు ఉండగా 203 మంది ఎస్టీ సభ్యులు హాజరై ఏకగ్రీవ తీర్మానం చేసి ఇసుక రీచ్ నిర్వాహణను చెంచులక్ష్మి లేబర్ ఇసుక కాంట్రాక్టర్ సొసైటీకి చేతులెత్తే విధానంతో మెజార్టీ పొందినందున ఇసుక రీచ్ నిర్వాహణ బాధ్యతలను అప్పగించినట్లు తీర్మానించడం జరిగిందని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, గ్రామం పంచాయతీ కార్యదర్శి రూప్ సింగ్ సొసైటీ సభ్యులు తొలెం శ్రీనివాస్ , విజయ్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన జర్నలిస్టులకు పరామర్శ

**ఖమ్మం, మార్చి 29 (జనంసాక్షి)**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టులను టీడబ్ల్యూజేఎఫ్ బృందం శనివారం పరామర్శించింది. ఎన్ టీవీ టౌన్ రిపోర్టర్ సాయి, దిశ దినపత్రిక ఖమ్మం టౌన్ రిపోర్టర్ ఉపేందర్ ను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి వైద్యులను కోరారు. వైద్యపరంగా ఇబ్బందులు ఉంటే వెంటనే ఫోన్ చేయాల్సిందిగా క్షతగాత్రులైన జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ కు సమాచారం అందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ కోరారు. పరామర్శించిన వారిలో ఆవుల శ్రీనివాస్, కొత్త యాకేశ్, జానీపాషా, సుభాన్, మూర్తి , కిరణ్ తదితరులు ఉన్నారు.

## పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఘనంగా ఉగాది , రంజాన్ వేడుకలు

**కరీంనగర్, మార్చి 29 (జనంసాక్షి) :**



స్థానిక మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని పారమిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రకంలో చిన్నారులు ఉగాది ప్రాధాన్యతను తెలియజేసే క్రమంలో షడ్రుచులతో కూడిన పచ్చడిని స్వయంగా తయారు చేసి అందరికి ఆ పంచి ఆ పచ్చ డి గొప్పతనాన్ని వివరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు స్నేహితులకు పట్టణ ప్రజలకు, తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు శ్రీ విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్ సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో చట్ట విరుద్ధంగా మొక్క జొన్న కంపెనీలను నిలుపుదల చేయాలి

**నూగూర్ వెంకటపురం, మార్చి 29(జనం సాక్షి):**



**అప్పుల బాధతో ఆత్మ హత్య చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక సాయం**
**గిరిజన మోర్చా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్**

భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో వెంకటాపురం మండలంలో చింతపల్లి గ్రామంలో ఇటీవల మొక్కజొన్న సిడి విత్తనాలు పంట వేసే ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని గిరిజన మోర్చా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ కళ్యాణ్ నాయక్ అందజేశారు. అనంతరం గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ గత 53 రోజులుగా ఆదివాసి సంఘాలు రైతులు మొక్కజొన్న సీను విత్తనాలు వేసి మోసపోయిన రైతులు ధర్నాలు రాస్తారోకోలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ చూస్తూ ఉండడం ఎంతవరకు సభబు అని అన్నారు. 400 మంది రైతులు 2000 ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట వేసి నకిలీ సీడ్ విత్తనాలను రైతులకు ఇచ్చి మోసం చేసిన కంపెనీలు సింజంట, హైటెక్, బేయర్, మూన్సెంట, కంపెనీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పీడీ యాక్ట్ కేసులు పెట్టే వరకు వదిలే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. ఆర్గనైజర్ల పేరుతో మధ్యవర్తులకు అధిక శాతం వాటాన్ని ముట్టడి చెబుతూ రైతుల కష్టాలు కాచేస్తున్న ఏ నాయకులను వదిలిపెట్టేది లేదని అన్నారు. 8 సంవత్సరాల ములుగు జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న విత్తనాలను సాగు చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని అన్నారు. రైతులు బాధలు ఎవరితో చెప్పుకోవాలో తమకు అర్థం కాక తమ కష్టాన్ని కారణమంటూ నిందలు వేసుకొని బాధలను దిగమింగారు. స్థానిక మంత్రివర్యులు సీతక్క సొంత జిల్లాలో రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే చూడని పరిస్థితుల్లో ఉందని అన్నారు. వెంకటాపురం మండలానికి ఐటీడీఏ చైర్మన్ గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఏటూరు నాగారం ప్రాజెక్టు అధికారి నేటి వరకు రాకపోవడం రైతులకు అనుమానంగా ఉందని అన్నారు. చట్టాలకు విరుద్ధంగా ఉన్న సీడ్ కంపెనీ వెంటనే బ్యాండ్ చేయాలని అన్నారు. మోసం చేసిన కంపెనీల నుండి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన రైతులకు 50 లక్షలు రూపాయలు ప్రభుత్వం తరపున నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, స్టేట్ కౌన్సిల్ నెంబర్ జవహర్లాల్, భద్రాద్రి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గోలకోటి త్రినాధరావు, స్టేట్ గిరిజన మోర్చా జనరల్ సెక్రటరీ కొత్త సురేందర్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు గడిపల్లి సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల రవీందర్ రెడ్డి, జినుకుల కృష్ణాకర్ రావు, జిల్లా కార్యదర్శి అట్లూరు రఘురాం, సీనియర్ నాయకులు కర్ర సాంబశివరెడ్డి, వెంకటాపురం మండల అధ్యక్షుడు రా మెల్ల రాజశేఖర్, పాల్గొన్నారు.

# తాపీగా బ్యాటింగ్‌కు నెం.9లో ధోనీ

## ధోనీనీ ఏకిపారేస్తున్న సోషల్ మీడియా

17 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై చిరకాల ప్రత్యర్థి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమిని చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. ముఖ్యంగా అసలు గెలిచేందుకు పోరాటం చేయకుండా, ఓటమి అంతరాన్ని తగ్గించడానికి ఆడటంపై మండిపడుతున్నారు. ఇక మాజీ కెప్టెన్, వెటరన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 197 పరుగుల టార్గెట్ ఛేదనలో 100 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన దశలో బ్యాటింగ్ కి రాకపోవడంపై మండిపడుతున్నారు. ఈ మ్యాచ్ లో 13వ ఓవర్లో శివమ్ దూబే ఔట్ కాగా, అప్పుడంతా ధోనీ బ్యాటింగ్ కి వస్తాడని అంతా ఎదురు చూశారు. అయితే అనూహ్యంగా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బ్యాటింగ్ కు వచ్చాడు. దీనిపై అందరూ విస్మయానికి గురయ్యారు. ఇక 16వ ఓవర్లో అశ్విన్ ఔటవడంతో అప్పుడు నెం.9లో తాపీగా ధోనీ బ్యాటింగ్ కు వచ్చాడు. దీనిపైనే ధోనీనీ ఏకిపారేస్తున్నారు. ధోనీ కెరీర్ లో ఇది అత్యంత లో పాయింట్ అని, ఇంతకన్నా అతను రిటైర్ అయితే మేలని సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్నారు. మరికొంతమంది ఫ్యాన్స్ సీఎస్కే ప్రణాళికలపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కీలకమైన మ్యాచ్ లో పవర్ ప్లేలో మూడు వికెట్లు పడిపోగానే, గెలుపు కోసం ప్రయత్నించకపోవడం, ధోనీని నెం.9లో ఆడించడం తదితర అంశాలపై ఏకి పారేస్తున్నారు. ఇక తనపై తనకు నమ్మకం లేకనే ధోనీ నెం.9లో బ్యాటింగ్ కు వస్తున్నాడా..? అని ప్రశ్నిస్తున్నారు.



మరికొంతమంది సందట్లో సడేమియా అన్నట్లు కేవలం హైప్, టికెట్లు అమ్ముకోవడం కోసమే ధోనీకి జట్టులో చోటు కల్పిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఏదేమైనా ఆర్సీబీని చిత్తుగా ఓడించడాన్ని చూద్దామని ఆశగా స్టేడియంలోకి వచ్చిన సీఎస్కే ఫ్యాన్స్ కు ఆర్సీబీనే రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. ఇక స్టేడియంలో కొంతమంది సీఎస్కే అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎరుపు రంగులో గల లాలీపాప్ లు ప్రదర్శిస్తూ, ఆర్సీబీ ప్లేయర్లను వెక్కిరించారు. ప్రతి సంవత్సరం ఈ సాలా కప్ నమ్ దే అంటూ ఆర్సీబీ ఫ్యాన్స్ తమ జట్టును ఉత్తేజపరుస్తూ ఉంటారు. దానికి కౌంటర్ గా మీకు కప్పు రాదు, లాలీపాపే గతి అంటూ వ్యంగంగా ఏడిపించేందుకు సీఎస్కే ఫ్యాన్స్ ఇలా చేశారు. అయితే చేపాక్ గడ్డపై 17 ఏళ్ల తర్వాత సీఎస్కేను ఓడించి ఆర్సీబీ ఘనంగా ఈ వెక్కిరింపులను తిప్పికొట్టింది. అలాగే సీజన్లో రెండో విజయం సాధించి పాయింట్ల పట్టికలో టాప్ లో నిలిచింది. శుక్రవారం టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 196 పరుగులు చేసింది. రజత్ పతిదార్ కెప్టెన్స్ ఇన్నింగ్స్ (32 బంతుల్లో 51)తో స్టన్నింగ్ ఫిఫ్టీ చేశాడు. నూర్ అహ్మద్ మూడు వికెట్లతో సత్తా చాటి, పర్పుల్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. అనంతరం చెన్నై ఛేదనలో చేతులెత్తేసింది. ఓవర్లన్నీ ఆడి.. 8 వికెట్లకు 146 పరుగులు చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర (31 బంతుల్లో 41, 5 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. జోష్ హేజిల్ వుడ్ 3 వికెట్లతో సత్తా చాటాడు.



# సుదర్శన్ సూపర్ ఇన్నింగ్

## రెచ్చిపోయిన ఓపెనర్ సాయి సుదర్శన్ అర్ధ శతకం

## ముంబై ముందు భారీ లక్ష్యం..!

ఐపీఎల్ 18వ సీజన్‌ను ఓటమితో ఆరంభించిన గుజరాత్ టైటన్స్ రెండో మ్యాచ్‌లోనూ భారీ స్కోర్ చేసింది. సొంత మైదానంలో రెచ్చిపోయిన ఓపెనర్ సాయి సుదర్శన్(63) అర్ధ శతకంతో విరుచుకుపడ్డాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ చిచ్చరపిడుగు.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి ధాటిగా ఆడాడు. తొలి వికెట్‌కు 78 పరుగులు జోడించి గట్టి పునాది వేశారిద్దరూ. దీపక్ చాహర్ 19వ ఆఖరి ఓవర్లో వరుస బంతుల్లో రూథర్‌ఫర్డ్(18)ను ఔట్ చేయడం.. ఆ తర్వాతి బంతికే రాహుల్ తెవాటియా రనౌట్ కావడంతో గుజరాత్ స్కోర్ 200 దాటలేదు. 20వ ఓవర్లో 10 పరుగులే రావడంతో గుజరాత్ 196 రన్స్‌కే పరిమితమైంది.

సొంత మైదానంలో గుజరాత్ టైటన్స్ ఓపెనర్లు సాయి సుదర్శన్()63, శుభ్‌మన్ గిల్(38) దంచేశారు. ముంబై ఇండియన్స్ బౌలర్లు ఎంత ప్రయత్నించినా పవర్ ప్లేలో వికెట్ ఇవ్వలేదు ఈ జోడీ. అయితే.. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో గిల్ డీప్ స్క్వేర్ లెగ్‌లో షాట్ ఆడి నమన్ ధిర్ చేతికి చిక్కాడు. 78 పరుగుల వద్ద తొలి వికెట్ పడింది. ఆ తర్వాత వచ్చిన జోస్ బట్లర్ (39) ఉన్నంత సేపు విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. సాయితో కలిసి.. జట్టు స్కోర్ 120 దాటించాటాడీ హిట్టర్. 5 ఫోర్లు, ఒక సిక్సర్ బాదిన అతడిని ముజీబ్ రెహ్మాన్ వెనక్కి పంపాడు. బట్లర్ ఔటయ్యాక షారుక్ ఖాన్(9), షెఫ్రాన్ రూథర్‌ఫర్డ్(18)లతో కలిసి స్కోర్ బోర్డును ఉరికించాడు సుదర్శన్.

డెత్ ఓవర్లలో ధాటిగా ఆడే క్రమంలో ఔటయ్యాడు. దీపక్ చాహర్ ఒకే ఓవర్లో రూథర్‌ఫోర్డ్ ను ఔట్ చేయడం.. ఆ తర్వాతి బంతికే పాండ్యా డైరెక్ట్ త్రోకు రాహుల్ తెవాటియా(0) రనౌట్ అయ్యాడు. కగిసో రబడ(16) మూడో బంతిని సిక్సర్‌గా మలిచాడు. రషీద్ ఖాన్(7) సైతం సిక్సర్ బాది జోరు పెంచాలనుకున్నాడు. అయితే.. తెలుగు కుర్రాడు సత్యనారాయణ రాజు సూపర్ డెలివరీతో రషీద్‌ను బోల్తా కొట్టించాడు. దాంతో, గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 196 పరుగులు చేసింది. ఓటమితో ఈ సీజన్‌ను మొదలుపెట్టిన ముంబై బోణీ కొట్టాలంటే ఓపెనర్లు, మిడిలార్డర్ దంచికొట్టాల్సిందే.

# నేపాల్ కోచ్‌గా వరల్డ్ కప్ హీరో



నేపాల్ క్రికెట్ బోర్డు పురుషుల జట్టుకు కొత్త హెడ్‌కోచ్‌ను నియమించింది. సుదీర్ఘ అనుభవజ్ఞుడైన స్టువార్ట్ లాను ప్రధాన కోచ్‌గా ఎంపిక చేసింది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడైన స్టువార్ట్ త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ ఆసీస్ మాజీ ఆటగాడు రెండేళ్ల పాటు సేవలందించనున్నాడు. ఇంతకుముందు కోచ్‌గా పని చేసిన మాంటీ దేశాయ్ పదవీకాలం ఫిబ్రవరిలో ముగిసింది. జూన్‌లో వరల్డ్ కప్ లీగ్ 2 మ్యాచ్‌లు ఉన్నాయి. దాంతో, కొత్త కోచ్ ఎంపిక అనివార్యమైంది. నేపాల్ బోర్డు. ఆస్ట్రేలియా తరఫున 54 వన్డేలు, ఒకే ఒక టెస్టు ఆడిన స్టువార్ట్.. 1966 వరల్డ్ కప్ రన్నరప్ జట్టులో సభ్యుడు. వీడ్కోలు తర్వాత కోచ్‌గా అవతారమెత్తిన అతడు.. నిరుడు అమెరికా జట్టు టీ20 వరల్డ్ కప్‌లో సంచలన విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అందుకే తమ జట్టును గాడీలో పెట్టేందుకు.. మళ్లీ విజయాల బాట పట్టించేందుకు ఈ ఆసీస్ మాజీనే సరైనోడు అని భావించింది నేపాల్ బోర్డు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా అతడిని హెడ్‌కోచ్‌గా ప్రకటించింది.

### జూన్‌లో ముక్కోణపు సిరీస్

అంతర్జాతీయ స్థాయిలో పలు జట్లకు కోచ్‌గా సేవలందించిన అనుభవం స్టువార్ట్‌కు ఉంది. అతడి హయాంలోనే బంగ్లాదేశ్ అండర్-19 జట్టు 2022లో ఆసియా కప్ ఫైనల్‌కు చేరుకుంది. అంతేకాదు ఆస్ట్రేలియా జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గానే కొన్నాళ్లు కొనసాగాడు స్టువార్ట్. నేపాల్ జట్టు విషయానికొస్తే.. 2023లో ఆసియా కప్ పోటీలకు తొలిసారి అర్హత సాధించింది. నిరుడు టీ20 వరల్డ్ కప్‌లోనూ ఆడింది. కానీ, మూడు మ్యాచుల్లో ఓటమితో నిరాశపరిచింది. వరల్డ్ కప్ లీగ్ 2లో భాగంగా ఈ ఏడాది జూన్‌లో స్కాంట్లాడ్, నెదర్లాండ్స్, నేపాల్ మధ్య ముక్కోణపు సిరీస్ జరుగనుంది. ఈ సిరీస్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నేపాల్.. స్టువార్ట్ సలహాలు, సూచనలతో అదిరే ప్రదర్శన చేయాలనుకుంటుంది.

# బందోబస్తు ఇవ్వలేం

## ఈడెన్ గార్డెన్స్‌లో మ్యాచ్‌ను రీషెడ్యూల్ చేయండి : పోలీసులు

## కోల్‌కతా, లక్నో మ్యాచ్ వాయిదా..



**కోల్‌కతా:** కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వాయిదా పడింది. ఆదివారం రోజు జరగాల్సిన మ్యాచ్‌ను మంగళవారానికి వాయిదా వేస్తూ బీసీసీఐ రీషెడ్యూల్ చేసింది. షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 6న ఆదివారం నాడు కోల్‌కతా లోని ఈడెన్ గార్డెన్స్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడాల్సి ఉంది. కానీ కోల్‌కతా పోలీసుల అభ్యర్థన మేరకు ఈ మ్యాచ్‌ను ఏప్రిల్ 6న కాకుండా ఏప్రిల్ 8న నిర్వహించాలని భారత క్రికెట్ నియంత్రణ బోర్డు నిర్ణయం తీసుకుంది. కొన్ని ఉత్సవాలు, కార్యక్రమాలు ఉన్నాయని ఆదివారం నాడు ఈడెన్ గార్డెన్స్‌లో జరగాల్సిన మ్యాచ్‌కు పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయడం కుదరదని, మ్యాచ్ రీషెడ్యూల్ చేయాలని కోల్‌కతా పోలీసులు రిక్వెస్ట్ చేశారు. దాంతో కేకేఆర్, లక్నో మ్యాచ్‌ను బీసీసీఐ అధికారికంగా రీ షెడ్యూల్ చేసింది. రెగ్యులర్ టైమ్ రాత్రి 07:30 కి కాకుండా ఏప్రిల్ 8వ తేదీన మధ్యాహ్నం 03:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దాంతో వచ్చే వారం నాడు సింగిల్ మ్యాచ్ ఉండనుంది. ఏప్రిల్ 8న (మంగళవారం) డబుల్-హెడర్ మ్యాచ్‌లు ఉన్నాయని బీసీసీఐ తన ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రస్తుత ఛాంపియన్లు కోల్‌కతా టీమ్ మంగళవారం మధ్యాహ్నం లక్నోతో మ్యాచ్ ఆడనుంది. ఈ మేరకు బీసీసీఐ మ్యాచ్ రీషెడ్యూల్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆదివారం, ఏప్రిల్ 6న సింగిల్ మ్యాచ్ డే అవుతుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌తో రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ జరగనుంది. ఏప్రిల్ 8న డబుల్-హెడర్ మ్యాచ్ డే.. మధ్యాహ్నం 3.30 గంటలకు కోల్‌కతా, లక్నో మ్యాచ్ కోల్‌కతాలో ఉంటుంది. రాత్రి పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ (మ్యాచ్ నంబర్ 22)లో తలపడనున్నాయి.

# బాబర్ ఆజం ప్రత్యేక ఘనత



పాకిస్థాన్ స్టార్ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజం న్యూజిలాండ్‌పై 83 బంతుల్లో 78 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడాడు. కానీ బాబర్ ఆజం పాకిస్థాన్ జట్టును విజయపథంలో నడిపించలేక పోయాడు. బాబర్ ఆజం అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినప్పటికీ పాకిస్థాన్ న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో 73 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయితే బాబర్ హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా ఓ ప్రత్యేక ఘనతను సాధించాడు. ఇది వన్డే క్రికెట్‌లో బాబర్ ఆజంకు 55వ అర్ధ సెంచరీ. ఈ ఘనతతో ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన ఐదో పాకిస్థానీ క్రికెటర్‌గా యూనిస్ ఖాన్‌తో కలిసి బాబర్ ఆజం నిలిచాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్-ఉల్-హక్ 93 హాఫ్ సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇంజమామ్ తర్వాత 77 హాఫ్ సెంచరీలు చేసిన మహ్మద్ యూసుఫ్, సయీద్ అన్వర్ 63, జావేద్ మియాందాద్ 58 అర్ధ సెంచరీలు చేశారు.

ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో బాబర్ ఆజం ప్రదర్శన బాగా లేకపోవడంతో వన్డే సిరీస్‌కు ముందు అతను చాలా ఒత్తిడిలో ఉన్నాడని గమనించాలి. ఈ క్రమంలో టీ20 జట్టు నుంచి బాబర్ ఆజం తొలగించబడ్డాడు. కానీ వన్డేలలో బాబర్ ఆజం రాణించినా పనిని పూర్తి చేయలేకపోయాడు. రిజ్వాన్ ప్రదర్శన కూడా పేలవంగా ఉంది. కివీస్‌తో తొలి వన్డే మ్యాచ్‌లో కీపర్-బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్ ప్రదర్శన నిరాశపరిచింది. రిజ్వాన్ 34 బంతుల్లో 30 పరుగులు చేశాడు. ఇటీవలే టీ20 కెప్టెన్‌గా నియమితుడైన సల్మాన్ ఆఘా 58 పరుగులు చేశాడు. కానీ సల్మాన్ ఆఘాకు మరో ఎండ్ నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. మార్క్ చాప్‌మన్ తన అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో తన మూడో వన్డే సెంచరీని సాధించాడు. మార్క్ చాప్‌మన్ డారిల్ మిచెల్‌తో కలిసి 199 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు.

ఈ క్రమంలో న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 344 పరుగులు చేసింది. మార్క్ చాప్‌మన్ 111 బంతుల్లో 132 పరుగులు చేయగా.. డారిల్ మిచెల్ 76 పరుగులు చేశాడు. అరంగేట్రం చేసిన మహ్మద్ అబ్బాస్ 26 బంతుల్లో 52 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అంతకు ముందు పాకిస్థాన్ అంతర్జాతీయ టీ-20 సిరీస్ లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది.

# వ్యవసాయంలో ఆటోమేషన్ కనెక్టెడ్ సొల్యూషన్స్

**ఖైరతాబాద్, మార్చి 29 (జనం సాక్షి) :** భారతదేశంలో ఎలక్ట్రికల్, ఆటోమేషన్ పరిశ్రమలో అగ్రగామి సంస్థ అయిన లారిట్జ్ నడ్సెన్ ఎలక్ట్రికల్ అండ్ ఆటోమేషన్ (గతంలో ఎల్అండ్‌టీ స్విచ్‌గేర్) వ్యవసాయంలో ఆటోమేషన్‌ను ప్రోత్సహించేందు కు కనెక్టెడ్ సొల్యూషన్స్‌ను ఆవిష్కరించిందని ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లా డుతూ వ్యవసాయంలో తోడ్పాటు అందించేందు కు ఈ అధునాతన సొల్యూషన్స్‌ను ఆవిష్కరించా మన్నారు.. రైతులు వనరులను సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు, ఉత్పాదకతను, దిగుబ డులను పెంచుకునేందుకు ఈ వినూత్న ఉత్పత్తులు, సొల్యూషన్స్ తోడ్పడతాయ న్నారు. వ్యవసాయ ఉత్పాదకతను 20 శాతం పెంచే, నీటి వినియోగా న్ని 30శాతం తగ్గించే ఐవోటీ ఆధారిత ప్రోడక్ట్‌ల పోర్ట్‌ఫోలియో ప్రదర్శన అన్నారు. వనరు లను సమర్ధవంతంగా ఉపయోగించుకునేలా 25వేల పైగా రైతులకు స్మార్ట్, సమర్ధవంత మైన సొల్యూషన్స్‌ను అందించే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇది వ్యవసాయాన్ని రిమోట్‌గా పర్యవేక్షించేందుకు, నిర్వహించుకునేందుకు అధునా తన స్మార్ట్‌కామ్ ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం ఆవిష్కరణ అన్నారు. ప్రతి చుక్కకు మరింత పంట నినాదం, ఇతరత్రా పర్యావరణహిత ఆవిష్కరణలపై దృష్టి పెడుతూ సుస్థిర సాగు విధానాలకు తోడ్పాటు అంది స్తుందన్నారు. ఈ ఆటోమేటెడ్ వ్యవస్థ యుజర్లకు అనుకూలమైన డ్యాష్‌బోర్డులు లేదా మొబైల్ యాప్‌ల ద్వారా వారు తమ పంటభూములను రిమోట్‌గా పర్యవేక్షించు కునేందుకు, నిరాటంకమైన సాగుకు ఇది ఉపయోగ పడుతుందన్నారు. అలాగే, నీరు వ్యర్థం కావడాన్ని తగ్గించి, దిగుబడులను పెంచేం దుకు ఈ టెక్నాలజీ సహాయకరంగా ఉంటుందన్నా రు. భారత్‌లో వ్యవసాయ రంగ భవిష్యత్తుకు తో డ్పాటు అందించేందుకు లారిట్జ్ నడ్సెన్ కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ భారతదేశా నికి టెక్నాలజీ ప్రయోజనాలను అందుబాటులోకి తేవడం ద్వారా 'వికసిత భారత్' లక్ష్య సాకారానికి అనుగుణంగా రైతులకు మెరుగైన భవిష్యత్తును అందించడంలో తోడ్పడవచ్చన్నారు. సాధారణంగా సాగు టైమింగ్ విషయంలో రైతులు సవాళ్లు ఎదుర్కొంటూ ఉంటారు. మా ఆటోమేషన్ సొల్యూషన్స్ ఈ సమస్యను సమర్ధవంతంగా పరిష్కరించగలవని వరన్నారు.

## ఒవైసీ సహా ఎవరు అడ్డుపడ్డా...

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

- అతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యం
- కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్
- న్యాయవాదుల కాన్ఫరెన్స్ హాలు కోసం రూ.50 లక్షలిస్తానని హామీ

**కరీంనగర్ బ్యూరో, మార్చి 29 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహానా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్‌లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడు తూ... ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న 109 కేసులు నాపై ఉన్నాయని పలుమార్లు జైలుకు పోయిన, ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే, వారి సంక్షేమం కోసం అన్ని విధా లా సహకరిస్తానని న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా అన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడని దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరని ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదని పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం అని ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. కరీంనగర్‌లోనే వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు. ఒవైసీ సహా కుహానా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదని దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# దొడ్డి దారిలో దళితుల భూమి కబ్జా

- రెనె హాస్పిటల్ అధినేత డాక్టర్ బంగారి స్వామి కన్ను
- న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు బాధితులు
- హాస్పిటల్ కడితే తనకు షేర్ ఉంటుందని తేల్చిచెప్పిన మంత్రి






**కరీంనగర్ మార్చి 30, (జనం సాక్షి) :** సామాన్యుల భూమిని కబ్జా చేస్తే అడిగేవారే ఉండరూ అనుకున్నారో ఏమో గాని కరీంనగర్ పట్టణంలోని సర్వే నెంబర్ 100లో ఉన్న దళితుల భూమిపై రెనె హాస్పిటల్ అధినేత డాక్టర్ బంగారి స్వామి కన్నుపడింది. ఇక అంతే అతని మామ పెద్దపెల్లి రాజనరసింహ కలిసి నకిలీ డిగ్రీతో బంగారి స్వామి భార్య రజిని ప్రియదర్శిని, అత్త శుశీల, బామ్మర్ది రవి లకు మామ రాజనరసింహ రిజిస్ట్రేషన్ చేసుకుని దొడ్డి దారిలో తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు వెళితే బంగారి స్వామి తనకు ఫ్రెండ్ అని అందులో హాస్పిటల్ కడితే తనకు షేర్ ఉంటుందని తమతోనే బహిరంగంగా చెప్పినట్టు బాధితులు ఆరోపించారు. ఈ సందర్భంగా నారాయణ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణంలోని సిరిపురం కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 100 లో 1.21 ఎకరాల భూమికి దళితుడైన గడప పర్వతాలు అనే వ్యక్తి 1954 కాస్రా నుండి ప్రస్తుతం వరకు పట్టా కలిగి ఉండగా, 1980 లో గడప పర్వతాలు మరణించారు. తన తదనంతరం ఏకైక వారసురాలైన లింగంపల్లి పోచమ్మ తన తండ్రి నుండి వచ్చిన 1.21 ఎకరాల భూమికి రెవెన్యూ శాఖలో పోచమ్మ కి ప్రొసీడింగ్ కూడా ఉంది. పోచమ్మ గత సంవత్సరం మరణించడంతో ఆ భూమి పోచమ్మ కొడుకుకు చెందాల్సి ఉండగా, పోచమ్మ మరణంతో కథ మలుపుతిరిగింది. కాలిగా ఉన్న ఎస్సిల భూమిపై కన్నేసిన రేనే ఆసుపత్రి యాజమాన్యం ప్రముఖ డాక్టర్ బంగారి స్వామి మామ పెద్దపెల్లి రాజనరసింహ ఆ భూమికి ఎలాంటి సంబంధం లేని బెజ్జంకి కొండయ్య ద్వారా 23 గుంటల భూమిని కొనుగోలు చేసి, దాని నుండి నకిలీ డిగ్రీ పొంది. రాజనర్సింహ భార్య శుశీల, కొడుకు రవి, బంగారి స్వామి భార్య రజినిప్రియదర్శిని పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ భూమి డాక్టర్ బంగారు స్వామికి సంబంధించినదని గతంలో బోర్డు కూడా పెట్టుకున్నారు. ఇది గమనించిన పోచమ్మ కుమారుడు లింగంపల్లి నారాయణ తన భూమిని కబ్జా దారుల నుండి కాపాడాలని రెండు సంవత్సరాల నుండి పోరాడుతూనే ఉన్నాడు. బంగారి స్వామి ఆర్థిక బలం తో తన అనుచరులతో బెదిరిస్తూ దాడులకు యత్నించారనీ తెలిపారు. మరోసారి పెద్దపెల్లి రాజనరసింహ పేరుతో దొడ్డి దారిన బంగారి స్వామి బోర్డు పెట్టడంతో ఓపిక నశించి తని భూమి వద్దకు వెళ్లి మీడియాని సంప్రదించారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ఉంటామని, అధికారులు ఇప్పటికైనా అధికారులు తమ భూ రికార్డులను పరిశీలించి బంగారి స్వామి అతని కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# ఏసీబీకి వలలో అవినీతిపరులు

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వ్యవసాయ మార్కెట్ సెక్షన్ గ్రేట్ సెక్రటరీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగి




**కరీంనగర్ బ్యూరో, (జనంసాక్షి):** కరీంనగర్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న వ్యవసాయ మార్కెట్ సెక్షన్ గ్రేట్ సెక్రటరీ పురుషోత్తం ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ శ్రీనివాస్ రెడ్డి 60000 లంచం తీసు కుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు.పండ్ల వ్యాపారాల లైసెన్స్ రెన్యూవల్ కోసము డబ్బులు అడిగార ంటూ ఏసీబీకి పండ్ల వ్యాపారస్తుడు ఫిర్యాదు చేసినారు. అతని నుండి 60 వేలు లైసెన్స్‌ల కోసం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్‌గా కరీంనగర్ ఏసీబీ అధికారి వివి రమణమూర్తి పట్టుకున్నారు. నిందితులను కోట్లు హాజరు పరిచి రిమాండ్‌కు పంపించారు.



# "ఉగాది పచ్చడి తిందాం -రాజ్యాంగ పఠనం చేద్దాం"

**ఖమ్మం, మార్చి 30, (జనంసాక్షి) :** స్థానిక మంచి కంటి హాల్ నందు ఉగాది పండుగను పురస్కరించుకొని తెలంగాణ ప్రజా సంస్కృతి కేంద్రం ఖమ్మం ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠిక చదువుతూ చదివిస్తూ అందరితో ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. మన దేశ భవిష్యత్తు అభివృద్ధి కొరకు మనం ఒక ప్రణాళికను 75 సంవత్సరాల క్రితం రాసుకున్నాము అందులో హక్కులు, ఆదేశిక సూత్రాలు ప్రతి సంవత్సరం ఏ విధంగా సాధించుకోవాలి రాసి ఉంది.విశ్వావసు నామ తెలుగు సంవత్సరం నాడు రెండు తెలుగు రాష్ట్రాలు రాజ్యాంగ పరిరక్షణకై అదే పంచాంగ శ్రవణంగా భావిస్తూ తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ పి ఝాన్సీ కుమారి పిలుపునిచ్చారు. ఈ విశ్వావసు నామ తెలుగు సంవత్సరం నాడు కేంద్రం వ్యవసాయానికి మరింతగా బడ్జెట్ ని కేటాయించి రెండు తెలుగు రాష్ట్రాలను సర్వతో ముఖంగా అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమమునకు పిల్లలమర్రి విజయలక్ష్మి గారు అధ్యక్షత వహించారు.ఇందులో వై శ్రీనివాసరావు, అద్దంకి విప్లవ కుమార్, మల్లిక, వాసిరెడ్డి వీరభద్రం, సీతా, గుంటుపల్లి శ్రీదేవి, శివన్నారాయణ,మోహన్,వడ్లమూడి వెంకట్రావు రామకృష్ణ,రామారావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక మన తెలంగాణ

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ
- రంజాన్ చాలా గొప్ప పండుగ
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



**వరంగల్,మార్చి 30, (జనంసాక్షి) :** మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ందని, ముస్లింల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అటవీ పర్యావరణం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ గారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పాల్గొన్నారు. ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో ఉండాలని చెప్పారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని అన్నారు.

# నాగర్‌కర్నూల్‌లో ర్యాగింగ్ కలకలం

- విద్యార్థులకు కౌన్సెలింగ్..విచారణ చేపట్టిన పోలీసులు
- వచ్చేనెల 2న విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం



**నాగర్‌కర్నూల్, మార్చి29 (జనంసాక్షి) :** ర్యాగింగ్‌పై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొన్నిచోట్ల ర్యాగింగ్‌లకు పాల్పడుతూనే ఉన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే ఈ నెల 25న రాజస్థాన్‌కు చెందిన మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. అతని సెల్‌ఫోన్ తీసుకుని వీడియోలు సెండ్ చేసుకున్నారని అనంతరం తనపై దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో బాధిత విద్యార్థి ఫిర్యాదు చేశారు. ఈ ర్యాగింగ్ ఘటనపై కాలేజీ వైస్ ప్రిన్స్‌పాల్ సుగుణ స్పందించారు. ర్యాగింగ్ జరిగింది వాస్తవమేనని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామన్నారు. వచ్చేనెల 2న వారితో సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. ర్యాగింగ్ చేసిన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించామని, మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రిన్స్‌పాల్ సుగుణ తెలిపారు. తెలంగాణలోని నాగర్‌కర్నూలు జిల్లా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మూడు రోజుల క్రితం రాత్రి సమయంలో ఫస్టియర్ ఇయర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. అతనిపై వికృత చేష్టలకు పాల్పడ్డారు. దీనిపై బాధిత విద్యార్థి కాలేజీ ప్రిన్స్‌పాల్, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మెడికల్ కాలేజీల్లో చాలా వరకు జరుగుతున్నాయి. అయితే బయటకు రావడంలేదు. ఈ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థి ధైర్యం చేసి ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన గోప్యంగా ఉంచేందుకు యత్నించినప్పటికీ.. వెలుగులోకి వచ్చింది. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారు. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తనకు మెడికల్ కాలేజీ హాస్టల్‌కు తీసుకెళ్లి ర్యాగింగ్ చేశారని.. గోడ కుర్చీ వేయించడంతోపాటు.. లేని గ్యాస్ సిలిండర్‌ను ఉన్నట్లు ఫీలవుతూ మోయాలని అవహేళన చేసినట్లు తెలిపాడు. అయితే.. సీనియర్ల టాస్క్‌ను మధ్యలో ఆపేసినందుకు లెదర్ బెల్ట్‌తో దాడి చేశారని వెల్లడించాడు. ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతో నోటి నుంచి రక్తం బయటకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాదు.. మొబైల్ ఫోన్ లాక్కొని పర్సనల్ ఫోటోలు, వీడియోలు షేర్ చేసుకొని తనను బ్లాక్ మెయిల్ చేశారని విద్యార్థి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం సంచలనం సృష్టించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మెడికల్ కాలేజ్‌కు వెళ్లి ఆరా తీశారు.

# పదో పేపర్ల తరలింపులో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

- జవాబు పత్రాలు డ్యామేజ్
- ఆందోళనలో విద్యార్థులు.. తల్లిదండ్రులు

**ఖమ్మం, మార్చి 29 (జనంసాక్షి) :** ముఖ్యమైన పరీక్షల్లో అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ఎక్కడో ఒకచోట కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సైన్స్ పేపర్ 1 ఆన్సర్ షీట్లను తరలించడంతో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస జాగ్రత్తలు పాటించకుండా టెన్త్ పరీక్షల ఆన్సర్ పేపర్లు తరలిస్తుండటంతో అవి నలిగి పోయి డ్యామేజ్ అయ్యాయి. దీంతో పదో తరగతి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా, భద్రంగా తీసుకెళ్లాల్సిన పదో తరగతి ఆన్సర్ పేపర్లను చిత్తు కాగితాల మాదరిగా మూటగట్టి తీసుకెళ్లడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఎంతో జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉండగా.. ఈ విధంగా పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని మండిపడుతున్నారు. తాము రాసిన ఆన్సర్ షీట్లు ఎక్కడ చిరిగిపోయాయో అని.. వాల్యూయేషన్ చేసే సమయంలో సిబ్బంది వీటిని ఏవిధంగా పరిగణలోకి తీసుకుంటారో అని, మార్కులు ఏ విధంగా వేస్తారో అని భయపడుతున్న పరిస్థితి. కారేపల్లిలో పదో తరగతి పరీక్షలు జరిగిన తర్వాత సైన్స్ పేపర్ 1కు సంబంధించి ఆన్సర్ పేపర్లను పోస్టల్ సిబ్బంది జాగ్రత్తగా ప్యాక్ చేసి తరలించాల్సి ఉంది. అయితే ఆన్సర్ పేపర్లను సరైన విధంగా ప్యాక్ చేయకుండా పేపర్లను తరలించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కానీ ఆన్సర్ పేపర్లను తరలించడంతో విద్యాశాఖ అధికారులు, పోస్టల్ సిబ్బంది మాత్రం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. డ్యామేజ్ అయిన ఆన్సర్ పేపర్ల పరిస్థితేంటని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

# బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

- నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు
- మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత




**కామారెడ్డి, మార్చి 29 (జనంసాక్షి) :** బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్క లేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు.

# గుడిమల్కాపూర్‌లో కాల్పులు

**హైదరాబాద్, మార్చి29 (జనంసాక్షి) :** నగరంలో మళ్లీ కాల్పుల ఘటన గుడిమల్కాపూర్‌లో చోటుచేసుకుంది. దీంతో ఆప్రాంతవాసులు భయాందోళనకు లోనయ్యారు. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వ్యాపారులు దుకాణాలు భారీగా ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదారుల మధ్య ఓ విషయంలో వాగ్వాదం జరిగింది. ఘర్షణ తారాస్థాయికి చేరడంతో ఒక షాప్ కీపర్ గాలిలో కాల్పులు జరిపాడు. ఈ ఘటన జరగడంతో ఎక్స్‌పో చూడటానికి వచ్చిన సందర్శకులు అక్కడి నుంచి భయటకు పరుగులు తీశారు. కాల్పులు జరగడంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు వచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గాలిలో కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధారించారు.

# హీరోయిన్‌పై మల్లారెడ్డి అసభ్యకర కామెంట్

**హైదరాబాద్, మార్చి28 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎప్పుడు ఏదోఒక సంచలన వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలోనే ఓ సినిమా ఆడియో ఫంక్షన్‌కు వెళ్లిన మల్లారెడ్డి హీరోయిన్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. హీరోయిన్ పేరు కసీ కపూర్ అంట.. ఆమె మాత్రం కసికసిగా ఉందంటూ నోరు పారేసుకున్నారు. మల్లారెడ్డి వ్యాఖ్యలతో ఈవెంట్‌కి వచ్చిన ప్రేక్షకులంతా పగలపడి మరీ నవ్వారు. ఆ సినిమా హీరో సైతం నవ్వేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. మల్లారెడ్డి వ్యాఖ్యలపై మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగానూ పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. చట్టసభల్లో ఉండే వ్యక్తులు మహిళల గురించి ఇలా మాట్లాడడం ఏంటని పలువురు మండిపడుతున్నారు. మల్లారెడ్డి నోరు జారడం కొత్తేమీ కాదంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమా ఆడియో ఫంక్షన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని నిర్వాహకులు స్టేజ్ పైకి ఆహ్వానించారు. స్టేజ్ పైకి వెళ్లిన ఆయన మైక్ తీసుకుని మాట్లాడడం ప్రారంభించారు. హీరోయిన్ ప్రస్తావన వచ్చినప్పుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. "హీరోయిన్ పేరు కసీ కపూర్ అంట.. కసికసిగా ఉంది. ఈ సినిమా హీరో మా స్టూడెంట్. మా స్టూడెంట్ హీరో కావడం సంతోషంగా ఉందన్నారు.







Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370